PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 233 | విజయవాడ, గురువారం 28 మార్చి 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 28 March 2024 | Rs

బిజెపిపై పోరులో అగ్రభాగాన వామపక్షాలు

- ఈసారి మెరుగైన ఫలితాలు సాధిస్తాం
- పిటిఐ ఇంటర్వ్యూలో సీతారాం ఏచూరి

7



ఉప్పల్‌లో పరుగుల సునామీ

- ఐపిఎల్ చరిత్రలో అత్యధిక స్కోర్ నమోదు
- ముంబయిపై 31పరుగుల తేడాతో గెలుపు

8



తూర్పుగోదావరి జిల్లా తాళ్లరేవు మండలం పి.మల్లవరం పంచాయతీ పరిధిలోని గ్రాంటు గ్రామంలో నీరు లేక నెర్రలు తీసిన వరి పొలం

3

ప్రజాస్వామ్య సంప్రదాయాలను
కాలరాస్తున్నారు

- రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు
- ఇది మానవాళికే విషాదకరం
- బహిరంగ లేఖలో మేధావులు, విద్యావేత్తల ఆందోళన

న్యూఢిల్లీ : దేశంలో ప్రజాస్వామిక సంప్రదాయాలను కాలరాస్తున్నారని పలువురు మేధావులు, విద్యావేత్తలు, రచయితలు ఆందోళన వ్యక్తం చేశారు. అనేకమంది రచయితలు, పాత్రికేయులు, సామాజిక కార్యకర్తలను ఎలాంటి విచారణ లేకుండా దీర్ఘకాలం నిర్బంధించడం, వారిపై ఛార్జిషీటు దాఖలు చేయకపోవడం వంటి ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. ఇది రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేయడమే అవుతుందని చెప్పారు. ఈ మేరకు వారు ఓ బహిరంగ లేఖ రాశారు.

ఈ బహిరంగ లేఖకు నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ విడిగా ఓ లేఖను జత చేశారు. న్యూస్‌క్లిక్ ఎడిటర్-ఇన్ చీఫ్ ప్రబీర్ పుర్కాయస్థ నిర్బంధంతో పాటు భీమా కోరేగావ్ కేసులో, ఢిల్లీ మత హింస కేసులో హక్కుల కార్యకర్తలను నిర్బంధించడాన్ని ఆయన ప్రస్తావించారు. 'చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టానికి చేసిన సవరణలను అడ్డు పెట్టుకొని ఎలాంటి విచారణ జరపకుండా వీరందరినీ చాలా కాలం నుండి నిర్బంధంలో ఉంచారు. ఈ సవరణలకు చట్టసభ మద్దతు ఉన్నదని చెబుతున్నారు. అయితే ఇలాంటి నిర్బంధాలను చట్టసభలు సమర్ధించడం లేదు' అని వారు ఆ బహిరంగ లేఖలో వివరించారు. దీనిపై అమర్త్యసేన్‌తో పాటు రచయిత అమితాబ్ ఘోష్, వెండీ బ్రౌన్, గాయత్రి చక్రవర్తి స్పివాక్, మార్తా సి నుసాబమ్ తదితరులు సంతకాలు చేశారు. 'ప్రజాస్వామ్యానికి ఓ గొప్ప ఉదాహరణగా భారత్‌ను అంతర్జాతీయ సమాజం ప్రశంసిస్తోంది. అలాంటి ప్రజాస్వామ్యాన్ని కాలరాయడం విషాదకరం.

భారత ప్రజలకే కాదు... మొత్తం మానవాళికి కూడా. దేశంలో చోటుచేసుకుంటున్న ఇలాంటి ఆందోళనకరమైన పరిణామాలపై అంతర్జాతీయ సమాజాన్ని అప్రమత్తం చేయడానికి ఈ లేఖ రాస్తున్నాము. ప్రభుత్వంలో వివిధ విభాగాలలో బాధ్యతాయుతమైన పదవులు నిర్వర్తిస్తున్న వారు...ముఖ్యంగా న్యాయ వ్యవస్థలో ఉన్న వారు ఇలాంటి వాటిని నిలువరించాల్సిన అవసరం ఉంది. పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలగకుండా చూడాల్సి ఉంది' అని వారు ఆ లేఖలో కోరారు. విడిగా రాసిన లేఖలో అమర్త్యసేన్ పలు అంశాలను ప్రస్తావించారు. బ్రిటీష్ పాలనలో ఎలాంటి విచారణ లేకుండా ప్రజలను దీర్ఘకాలం పాటు నిర్బంధించే వారని, నేటి పాలకులు ఇప్పటికా ఆదే రోజులను గుర్తు చేస్తున్నారని అన్నారు. స్వాతంత్ర్యానంతరం దేశంలో ఇలాంటివి ఆగిపోతాయని తాను భావించానని, కానీ అలా జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన స్వదేశంలో మానవ స్వేచ్ఛకు విఘాతం కలగడం కలచివేస్తోందని అమర్త్యసేన్ తెలిపారు.

నిరుద్యోగ భూతం


22 ఏళ్లల్లో రెట్టింపు ● చదువుకున్నవారిలో మరీ ఎక్కువ ● ఐఎల్‌ఒ, ఐహెచ్‌డి నివేదిక

మోడీ ప్రభుత్వ అసమర్ధ నిర్వాకం ఫలితమే : ప్రతిపక్షాల విమర్శ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఉపాధి అవకాశాలు బ్రహ్మాండంగా మెరుగుపరిచామని కేంద్రంలోను, రాష్ట్రంలోను పాలకులు అదే పనిగా చేస్తున్న ప్రచారం ఒట్టి బూటకమని మరోసారి స్పష్టమైంది. భారత్‌లో ఉపాధి పరిస్థితి భయంకరంగా ఉందని, నిరుద్యోగిత రేటు, కీలక లేబర్ సూచీలు 2000-2018 మధ్య ఉపాధిలో దీర్ఘకాలిక క్షీణతను సూచిస్తున్నాయని, నిరుద్యోగ సైన్యంలో 83 శాతం మంది యువతేనని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఒ), ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంట్ (ఐహెచ్‌డి) తాజాగా వెల్లడించాయి. ఈ రెండు సంస్థలు సంయుక్తంగా రూపొందించిన 'ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024'ను ప్రధాన ఆర్థిక సలహాదారు (సిఈఎ) వి. అనంత నాగేశ్వరన్ మంగళవారం నాడిక్కడ విడుదల చేశారు. "దేశంలో నిరుద్యోగ సమస్య యువతలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని విద్యావంతులలో ఎక్కువగా ఉంది" అని ఆయన తెలిపారు

నిరుద్యోగుల్లో విద్యావంతులైన యువకులు 2000లో 35.2 శాతం మంది ఉండగా, 2022లో ఇది 65.7 శాతానికి అంటే రెండింతలు పెరిగినట్లు ఆ నివేదిక పేర్కొంది. అలాగే చదువుకున్న నిరుద్యోగుల్లో పురుషుల (62.2 శాతం) కంటే స్త్రీలు (76.7 శాతం) ఎక్కువగా ఉన్నారని తెలిపింది. దేశంలోని పట్టణ ప్రాంత యువ విద్యావంతులలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా కేంద్రీకృతమైందని ఈ నివేదిక పేర్కొంది. 2019లో ఉపాధిలో కొంచెం పెరుగుదల కనిపించినా, కోవిడ్ మహమ్మారి సమయంలో మళ్లీ క్షీణించిందని నివేదిక తెలిపింది. 2000లో మొత్తం ఉపాధి యువత జనాభాలో సగం మంది స్వయం ఉపాధి పొందారు. 13 శాతం మంది రెగ్యులర్ ఉద్యోగాలు కలిగి ఉన్నారు. మిగిలిన 37 శాతం మంది కాజ్యువల్



ఉద్యోగాలు కలిగి ఉన్నారు. మరోవైపు మరో దశాబ్దంలో దేశంలో యువ శ్రామిక శక్తి 7-8 మిలియన్లు (70-80 లక్షలు) చేరుకుంటుందని ఈ అధ్యయనం తెలిపింది. ఈ నేపథ్యంలో ఐదు కీలక విధాన రంగాలపై దృష్టి సారించాలని సూచించింది. ఉద్యోగ సృష్టిని ప్రోత్సహించడం, ఉపాధి నాణ్యతను మెరుగు పరచడం, కార్మిక మార్కెట్‌లో అసమానతలను పరిష్కరించడం, క్రియాశీల కార్మిక మార్కెట్‌తోపాటు లేబర్ మార్కెట్ నైపుణ్యాలు, విధానాలు బలోపేతం చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించింది. ఈ సందర్భంగా నాగేశ్వరన్ మాట్లాడుతూ, 'ప్రతి సామాజిక, ఆర్థిక సమస్యకు' ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని భావించడం 'సరి కాదు' అని అన్నారు. "మనం ఈ ఆలోచన నుండి బయటపడాలని సుద్దులు చెప్పారు. ప్రధాన ఆర్థిక సలహాదారు వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ నివేదిక నరేంద్ర మోడీ ప్రభుత్వ అసమర్ధ నిర్వాకానికి తిరుగులేని తార్కాణమని పేర్కొన్నాయి. యువత భవిష్యత్తును మోడీ ప్రభుత్వం నాశనం చేసిందని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. నిరుద్యోగ టైం బాంబ్‌పై యువత కూర్చొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. 2012తో పోల్చితే మోడీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువత శాతం మూడు రెట్లు పెరిగిందన్నారు. 10 ఏళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ హామీ ఇచ్చారని, అయితే యువత నుంచి 12 కోట్ల ఉద్యోగాలు లాక్కున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో నిరుద్యగ సమస్య పరిష్కారం కోసం 'యువ న్యాయ్' పథకాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిందని తెలిపారు. సిపిఎం రాజ్యసభ ఎంపి జాన్ బ్రిట్టాస్ స్పందిస్తూ ఉపాధి విషయంలో దేశంలోని యువకులు అత్యంత దుర్భరమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారనడానికి ఐఎల్‌ఓ నివేదిక ఒక తిరుగులేని ఉదాహరణ అని అన్నారు.

యర్రజర్ల నిక్షేపాలు విశాఖ ఉక్కుకు ఇవ్వండి

సిఎస్‌కు వి శ్రీనివాసరావు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

యర్రజర్ల కొండ ఐరన్ నిక్షేపాలను విశాఖ ఉక్కుకు కేటాయించాలని, జిందాల్‌కు అప్పగించేందుకు ప్రయత్నించడం సరికాదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డికి లేఖ రాశారు. ఒంగోలు రూరల్ మండలం యర్రజర్ల, టంగుటూరు మండలం కొణిజేడు, మర్లపాడు, కందులూరు గ్రామాల పరిధిలో 1,307 ఎకరాల కొండ ప్రాంతంలో ఉన్న లోగ్రేడ్ మాగ్నటైట్ ఇనుప ఖనిజ నిక్షేపాలను జిందాల్‌కు అప్పగించడం సరైంది కాదని ఈ లేఖలో తెలిపారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి అవసరమని కోరినప్పటికీ కేటాయించకపోవడం రాష్ట్ర అభివృద్ధికి విఘాతం కలిగించే చర్యని పేర్కొన్నారు. వెంటనే జిందాల్‌కు కేటాయించడాన్ని ఆపి విశాఖ ఉక్కుకు కేటాయించాలని కోరారు. ఇక్కడ ఇనుప ఖనిజంలో 30 శాతం ఐరన్ ఓర్ ఉంటుందని, బెనిఫికేషన్ ద్వారా ఐరన్ కంటెంట్ పెంచి స్టీలు తయారీకి వినియోగిస్తారని వివరించారు. 15 సంవత్సరాల క్రితం అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం ప్రైవేటు కంపెనీల ద్వారా తవ్వకం ప్రాసెసింగ్, అమ్మకం చేపట్టాలని నిర్ణయించిందని తెలిపారు. గతంలో జింపెక్స్ కంపెనీకి ఇవ్వాలని నిర్ణయించారని, అది రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకమని పేర్కొన్నారు. ఇప్పుడు మరలా జిందాల్ కంపెనీకి కట్టబెట్టాలని నిర్ణయించడం దుర్మార్గమని తెలిపారు. 2023 ఫిబ్రవరి 22వ తేదీన బెనిఫికేషన్ కోసం టెండర్లు పిలిస్తే జిందాల్ దక్కించుకుందని వివరించారు. ఎంఎంఆర్‌డి చట్టం 1956కి భిన్నంగా రాబడిలో 11 శాతం, ఎండిసికి 89 శాతం జిందాల్ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసిందని పేర్కొన్నారు. 15 లక్షల టన్నుల ఇనుప ఖనిజాన్ని తవ్వే విధంగా టెండర్ ఇచ్చారని పేర్కొన్నారు. 2003 ధరల ప్రకారం మిగతా 7లో



ప్రొద్దుటూరు సభలో అభివాదం చేస్తున్న సిఎం జగన్

ఆనాటి హామీలు ఏమయ్యాయి?

- టిడిపి, జనసేన, బిజెపిలకు జగన్ ప్రశ్న
- కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా ఇచ్చిందా?
- ప్రొద్దుటూరు 'మేమంతా సిద్ధం' సభలో సిఎం జగన్

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

రాష్ట్ర ప్రజలకు 2014 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఏమయ్యాయని టిడిపి,జనసేన, బిజెపిలను వైసిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారం ఆయన కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం వేంపల్లి మండలం ఇడుపులపాయలోని తన తండ్రి వైఎస్ఆర్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనల అనంతరం రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. వేంపల్లి, వీరపునాయునిపల్లి, యర్రగుంట్ల మండలాల మీదుగా ప్రొద్దుటూరు చేరుకున్నారు. ప్రొద్దుటూరులో భారీ జనసమీకరణతో నిర్వహించిన 'మేమంతా సిద్ధం' సభలో ఆయన మాట్లాడారు. 2014 నాటి హామీలు ఏ మేరకు అమలయ్యాయో రాష్ట్ర ప్రజలకు తెలుసని జగన్ అన్నారు. 'ఆ ముగ్గురు మోసాలను, అబద్దాలను నమ్ముకున్నారు' అని ఆయన విమర్శించారు. ఆ పార్టీలే మళ్లీ కూటమిగా వస్తున్నాయని చెప్పారు. ఎన్ని సార్లు అడిగినా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చిందా అని ప్రశ్నించారు. చంద్రబాబుకు నమ్మించి నట్టేట మిగతా 7లో

'సీమ'కు గోదావరి జలాలు

- పవర్‌లూములు, చేనేత కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్
- రాబోయే ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు
- 50 ఏళ్లు నిండిన బిసిలకు పింఛన్
- 'ప్రజాగళం' సభల్లో చంద్రబాబు



చిత్తూరు జిల్లా పలమనేరు ప్రజాగళం సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో, మదనపల్లి

'రాయలసీమకు కృష్ణా జలాలు తీసుకురావాలని టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టి.రామారావు సంకల్పించారు. టిడిపి హయాంలో హంద్రీనీవా, గాలేరు-నగరి, తెలుగంగను తీసుకొచ్చాం. మళ్లీ అధికారంలోకొస్తే సీమకు గోదావరి జలాలు రప్పిస్తాం' అని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. పవర్‌లూములు, చేనేత కార్మికులకు 500 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ ఇస్తామని, నగరిలో టెక్స్‌టైల్ పార్కు పెట్టి చేనేతలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, ఉపాధి దొరికేంత వరకూ నెలకు రూ.3 వేల రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి కల్పిస్తామన్నారు. 50 ఏళ్లు నిండిన బిసిలకు పింఛను ఇస్తామని హామీ ఇచ్చారు. 'ప్రజాగళం' తొలిసభను చిత్తూరు జిల్లా పలమనేరులో బుధవారం ఆయన ప్రారంభించారు. నగరిలోనూ, అన్నమయ్య జిల్లా మదనపల్లిలోనూ ఈ సభలు జరిగాయి. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ అన్నదాత పథకం ద్వారా రైతుల ఖాతాల్లో ఏటా రూ.20 వేలు జమ మిగతా 7లో

పెరుగుతున్న ఎన్‌ఆర్‌ఐ అభ్యర్థులు

- **2019లో ముగ్గురు.. ఈ దఫా ఆరుగురు పోటీ**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎన్నికల బరిలో దిగుతున్న ఎన్‌ఆర్‌ఐ సంఖ్య క్రమంగా పెరుగుతోంది. 2019 ఎన్నికల్లో ముగ్గురు పోటీచేస్తే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఆరుగురు పోటీలో ఉన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల్లో ఒకరు పోటీ చేస్తున్నారు. డబ్బు ఖర్చు పెట్టుకోవడమే వారి ప్రధాన అర్హతగా రాజకీయ పార్టీలు సీట్లు ఇస్తున్నాయి. ప్రస్తుత ఎన్నికల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో పార్వతీపురం నుండి టిడిపి తరుపున పోటీచేస్తున్న గోనెల విజయరావు విదేశాల్లో స్థిరపడ్డారు. కోనసీమ జిల్లా రాజోలు నుండి జనసేన తరుపున పోటీచేస్తున్న దేవవరప్రసాదరావు కూడా విదేశాల్లో స్థిరపడిన వక్తే, ఇక చింతలపూడి నుండి పోటీలో ఉన్న సొంగా రోషన్ విదేశాల్లో ఉంటూ వ్యాపారాల్లో స్థిరపడ్డారు. కృష్ణా జిల్లా గుడివాడ నియోజకవర్గం నుండి పోటీలో ఉన్న వెనిగళ్ల రాము ఎన్‌ఆర్‌ఐ. గుడివాడకు వచ్చి పెద్దఎత్తున డబ్బు ఖర్చ పెట్టుకుని సేవా కార్యక్రమాల పేరుతో ప్రజల్లోకి వెళ్లారు. ప్రస్తుతం టిడిపి అతనికి సీటు కేటాయించింది. అలాగే గుంటూరు పార్లమెంటు నుండి పోటీచేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్ కూడా ఎన్‌ఆర్‌ఐ అక్కడ వైద్య రంగానికి చెందిన పుస్తకాలు రాస్తూ, వైద్య విద్యార్థుల అడ్మిషన్లకు సంబంధించిన కన్సల్టెన్సీని నడుపుతూ కోట్లు సంపాదించారు. అదే అర్హతగా ప్రస్తుతం గుంటూరు పార్లమెంటు బరిలో ఉన్నారు. గతంలోనూ ఎన్నికల సమయంలోసీటు కోసం ప్రయత్నించారు. నెల్లూరు జిల్లా ఉదయగిరి నుండి పోటీలో ఉన్న కాకర్ల సురేష్ కూడా ఎన్‌ఆర్‌ఐనే. . వీరు కాకుండా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయడం కోసం రాష్ట్రానికి వచ్చి డబ్బు ఖర్చుపెట్టుకుని ప్రచారాలు చేసిన వారు 23 మంది వరకూ ఉన్నారు.



కాకర్ల సురేష్



పెమ్మసాని చంద్రశేఖర్



సొంగా రోషన్



వెనిగళ్ల రాము

బీజాపూర్ జిల్లాలో నెత్తుటి ధార

పోలీసు కాల్పుల్లో డిప్యూటీ కమాండర్‌తో సహా ఆరుగురు మావోయిస్టులు మృతి

ప్రజాశక్తి- చింతూరు (అల్లూరి జిల్లా)

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని దండకారణ్య అటవీ ప్రాంతం మళ్లీ తుపాకీ తూటాల మోతతో దద్దరిల్లింది. బీజాపూర్ జిల్లా సుకుమా సరిహద్దు ప్రాంతం బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చిప్పూరుబట్టి, పూసుబ్బాక అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు డిప్యూటీ కమాండర్ సహా ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు కూడా ఉన్నారు. ఛత్తీస్‌గఢ్ పోలీసుల కథనం ప్రకారం... బాసగూడ గ్రామంలో మంగళవారం జరిగిన హోలీ పండగలో ముగ్గురు గ్రామస్తులను మావోయిస్టులు కాల్చి చంపడంతో సమీప అటవీ ప్రాంతంలో పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. బుధవారం ఉదయం వారికి మావోయిస్టులు ఎదురు పడ్డారు. ఈ సందర్భంగా పోలీసులకు, మావోయిస్టులకు మధ్య భీకరంగా కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో పదవ ప్లాటూన్ మావోయిస్టు డిప్యూటీ కమాండర్ నగేష్, ఆయన భార్య సోని, మావోయిస్టులు గంగి, ముక్కా, సుక్కా, వికాస్ మృతి చెందారు. కోబ్రా 229 బెటాలియన్‌కు చెందిన సిఆర్‌పిఎఫ్ జవాన్లు ఈ ఆపరేషన్ నిర్వహించారని, ఘటనా స్థలం నుంచి మావోయిస్టులకు చెందిన భారీగా పేలుడు సామగ్రిని, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని బీజాపూర్ జిల్లా ఎస్‌పి జితేందర్ కుమార్ యాదవ్ తెలిపారు.



మావోయిస్టుల మృతదేహాలు



గంగి



సోని



సుక్కా



ముక్కా



నగేష్



వికాస్

ఇంటింటి ప్రచారంపై త్వరలో నిర్ణయం

- సి-విజిల్ ద్వారా అందే ఫిర్యాదులు సకాలంలో పరిష్కారం
- సిఇఒ ఎంకె మీనా

2

రాత ప్రతుల్లోని విజ్ఞానాన్ని భావితరాలకు అందించాలి

- సిజెఐ జస్టిస్ చంద్రచూడ్

3

బిజెపి అసెంబ్లీ అభ్యర్థులు వీరే..

- సోము, మాధవ్, వరదాపురం సూరికి మొండిచెయ్యి

2

అర్చకుడిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరోస

కాకినాడలో అర్చకుడిపై దాడిచేసిన వైసిపి కార్పొరేటర్ సిరియాల చంద్రరావుపై చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అధికారమదంతో ఆలయ పూజారులపై దాడులు చేయడం, దుర్భాషలాడేవారి పట్ల ఉదారంగా వ్యవహరించడం తగదని హెచ్చరించారు. దాడికి పాల్పడిన వైసిపి మాజీ కార్పొరేటర్‌ను అరెస్టు చేయకుండా దేవాదాయశాఖ అధికారుల ద్వారా రాజీ నాటకాలు ఆడించి రహస్య క్షమాపణలు చెప్పించడం, తాను క్షమాపణ చెప్పలేదని చంద్రరావు చెప్పడం అనమానాస్పదంగా ఉందని అన్నారు. తమకు రక్షణ లేదని పూజారి కుటుంబం చెబుతుందన్నారు. నిందితుడిపై 47ఏ నామమాత్రపు సెక్షన్ బుక్ చేసిందన్నారు. పూజారి కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనను ఆసరా చేసుకుని కొన్ని స్వార్థపర రాజకీయ శక్తులు మత ఉద్రేకాలు సృష్టించే ప్రయత్నాలను అధికార యంత్రాంగం నిరోధించాలని శ్రీనివాసరావు కోరారు.

గ్రూప్-1పై విచారణ 18కి వాయిదా

- మధ్యంతర ఉత్తర్వుల అమలు పొడిగింపు

ప్రజాశక్తి-అమరావతి

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ సింగిల్ జడ్జి వెలువరించిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన అప్పీళ్లపై హైకోర్టు విచారణ ఏప్రిల్ 18కి వాయిదా పడింది. ఎపిపిఎస్‌సి, పలువురు అభ్యర్థులు వేర్వేరుగా దాఖలు చేసిన అప్పీళ్లను జస్టిస్ గుహనాథన్ నరేందర్, జస్టిస్ నూనెపల్లి హరినాథ్‌తో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం మరోసారి విచారణ జరిపింది. గ్రూప్-1 ద్వారా ఎంపికైన 167 మందిని ఉద్యోగాల్లోంచి తొలగించొద్దన్న గత మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. రాష్ట్రం తరపున స్పెషల్ గవర్నమెంట్ ప్లీడర్ చింతల సుమన్ వాదిస్తూ, అప్పీళ్ల తరపున అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తారని, గడువు కావాలని కోరారు. దీంతో విచారణ 18కి వాయిదా వేసిన హైకోర్టు.. అప్పటి వరకు గత మధ్యంతర ఉత్తర్వులను కూడా పొడిగిస్తున్నట్లు ప్రకటించింది.

ఫొటో జర్నలిస్టులపై దాడికి ఫెడరేషన్ ఖండన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఢిల్లీలో ఆమ్ ఆద్మీ ఆందోళన కవర్ చేసేందుకు వెళ్లిన ఫొటో జర్నలిస్టులపై పోలీసుల దాడిని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ వెంకట్రావు, జి ఆంజనేయులు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాజకీయ కార్యక్రమాలు కవర్ చేయడం ఫొటో జర్నలిస్టుల విధి అని, అక్కడ పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించి కొట్టడం అన్యాయమని అన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

భర్త కొట్టడంతోనే అంజలి మృతి

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం కలెక్టరేట్ ఎదుట విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్ద నివసిస్తున్న అంజలి(29) మృతికి ఆయన భర్త, మరో ముగ్గురు కారణమని డిఎస్‌పి రాఘవరెడ్డి తెలిపారు. కేసు వివరాలను బుధవారం ఆయన మీడియాకు వెల్లడించారు. అంజలి భర్త తాగుడుకు బానిసై కుటుంబాన్ని పోషించలేకపోవడాన్ని భవన నిర్మాణ కార్మికులు ఆసరాగా తీసుకుని ఆమెను మోసగించారు. ఈ విషయమై అంజలితో రాజు గొడవపడి తీవ్రంగా కొట్టడంతో ఆమె మరణించారు. రాజు, ఇద్దరు నిర్మాణ కార్మికులపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని డిఎస్‌పి తెలిపారు.


బిజెపి ఎంపి అభ్యర్థికి ముఖం చాటేసిన టిడిపి, జనసేన

ప్రజాశక్తి - ఆకివీడు, ఉండి (పశ్చిమగోదావరి జిల్లా)

బిజెపి నరసాపురం ఎంపి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మకు టికెట్ ఖరారైన తర్వాత నియోజకవర్గంలో అడుగుపెట్టే సమయంలో టిడిపి, జనసేన నేతలు ముఖం చాటేయడం సర్వత్రా చర్చనీయాంశమైంది. బిజెపి నరసాపురం ఎంపి అభ్యర్థి శ్రీనివాసవర్మ బుధవారం ఆకివీడు, ఉండి మీదుగా భీమవరం చేరుకున్నారు. ఆకివీడు నుంచి భీమవరం వరకూ సాగిన ర్యాలీలో, స్వాగత కార్యక్రమాల్లో టిడిపి, జనసేన నేతలు కానరాకపోగా బిజెపి మినహా ఆయా పార్టీల జెండాలు ఎక్కడా కానరాలేదు. ప్రధానంగా ఎంపి అభ్యర్థిగా రఘురామకృష్ణంరాజు పేరుకు బదులు శ్రీనివాసవర్మను ప్రకటించడంతో టిడిపి, జనసేన అభ్యర్థులు అభ్యంతరం చెబుతున్న సంగతి తెలిసిందే. అయితే తమ పార్టీ అభ్యర్థి ఎవరనేది టిడిపి, జనసేన నేతలు ఎలా ఎంపిక చేస్తారని బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇంటింటి ప్రచారంపై త్వరలో నిర్ణయం

- సి విజిల్ ద్వారా అందే ఫిర్యాదులు సకాలంలో పరిష్కారం
- సిఇఒ ఎంకె మీనా



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇంటింటి ప్రచారానికి ముందస్తు అనుమతి తీసుకోవాలనే నిబంధన అమలు విషయంలో పలు రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాన్ని పరిశీలించడంతోపాటు ఈ విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా వెల్లడించారు. ఇంటింటి ప్రచారానికి అనుమతులు జారీ చేసే అంశంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. సచివాలయం నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో సిఇఒ ఎంకె మీనా బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాజకీయ పార్టీలతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఇంటింటి ప్రచారానికి అనుమతుల నిబంధన అమలు సాధ్యం కాదని అన్ని రాజకీయ పార్టీలు ముక్త కంఠంతో తమ అభ్యంతరాలను సిఇఒకు తెలియజేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో శాశ్వత ప్రాతిపదికన ఉన్న రాజకీయ పార్టీల కార్యాలయాల్లో స్థానిక చట్టాలు, అనుమతుల మేరకు ప్రస్తుతం ఉన్న రాజకీయ ప్రకటనల హోర్డింగ్‌లను తొలగించకుండా కొనసాగించాలని జిల్లా ఎన్నికల అధికారులను సిఇఒ ఆదేశించారు. రాజకీయ పార్టీల సమావేశంలో పలువురు నేతలు శాశ్వత కార్యాలయాల్లో హోర్డింగ్‌లను తొలగించడంతోపాటు పలు సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఎప్పటి నుంచో శాశ్వత ప్రాతిపదికన ఉన్న పార్టీ కార్యాలయాల్లో అనుమతి పొంది ఉన్న హోర్డింగ్‌లను తొలగించకుండా కొనసాగించాలన్నారు. అయితే ఆ హోర్డింగ్‌ల నిర్మాణాలు బలహీనంగా ఉంటే భద్రత దృష్ట్యా చర్యలు తీసుకోవాలని సూచించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటుచేసిన పార్టీ కార్యాలయాల్లో 4-8 అడుగుల బ్యానర్, ఒక ఫ్లాగ్‌ను అనుమతించాలన్నారు.

రాజకీయ పార్టీలు నిర్వహించే కార్యక్రమాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని సిఇఒ పేర్కొన్నారు. 48 గంటల ముందు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లేని పక్షంలో ఆఫ్‌లైన్ ద్వారా అత్యవసర దరఖాస్తులను స్వీకరించి, ఆ వివరాలు అన్నింటినీ ఎన్కోర్ పోర్టల్లో నమోదు చేసి సకాలంలో అనుమతులు జారీ చేయాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు. సి-విజిల్ యాప్ ద్వారా అందే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం, ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టాన్ని పటిష్టంగా అమలు పరచడం వంటి అంశాలపై ఆయన సమీక్షించారు. రాజకీయ పార్టీల ప్రకటనలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలతో పాటు పురపాలక చట్టం, స్థానిక సంస్థల చట్టం, జిహెచ్‌ఎంసి చట్టాలను పరిగణనలోకి తీసుకుంటూ అనుమతులు మంజూరు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు. జాతీయ రహదారుల పక్కనున్న హోర్డింగ్‌లను అన్ని రాజకీయ పార్టీలకూ సమాన ప్రాతిపదికన కేటాయించాలన్నారు. నూతన హోర్డింగ్‌లకు అనుమతులను ఏ మాత్రం ఇవ్వొద్దని అన్నారు. ముందస్తు అనుమతితో ప్రైవేటు ప్రాంగణాల్లో సులువుగా తరలించగలిగే ఒక జెండాను, చిన్న బ్యానర్‌ను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతోపాటు అదనపు సిఇఒలు పి కోటేశ్వరరావు, ఎమ్ఎన్ హరీందర్‌ప్రసాద్, జాయింట్ సిఇఒ ఎ వెంకటేశ్వరరావు, డిప్యూటీ సిఇఒలు కె విశ్వేశ్వరరావు, ఎస్ మల్లిబాబు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న ఉపాధి హామీ కార్మికులు, నేతలు

ఉపాధి పనులు చూపండి

- ఏలూరు కలెక్టరేట్ వద్ద విలీన గ్రామాల పేదలు ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరు నగరంలో విలీనం చేసిన ఏడు గ్రామ పంచాయతీల పేదలు తమకు ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరుతూ బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో చొదిమెళ్ల, కొమడవోలు, శనివారపుపేట, పోణంగి గ్రామాల పేదలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ.. ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పనులే పేదలకు దిక్కన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2021లో ఏలూరుకు చుట్టుపక్కల ఉన్న ఏడు గ్రామ పంచాయతీలను ఏలూరు కార్పొరేషన్‌లో విలీనం చేయడంతో పేదలకు, వ్యవసాయ కార్మికులకు ఉపాధి పనుల్లేకుండా పోయాయని తెలిపారు. పోణంగి, కొమడవోలు, చొదిమెళ్ల, శనివారపుపేట, సత్రంపాడు, తంగెళ్లమూడి, వెంకటాపురం గ్రామ పంచాయతీల్లో సుమారు పది వేల మందికి జాబ్ కార్డులు ఉన్నాయన్నారు. ఈ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు వెంటనే పునఃప్రారంభించాలని, జాబ్ కార్డులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సిఐటియు నాయకులు పి.కిషోర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆగ్నేసమ్మ, లక్ష్మణ్, నాగేంద్ర, ఉపాధి కార్మికులు కూలీలు, మహిళలు పాల్గొన్నారు.

పొలంలో బైకులు నడిపి రైతుల నిరసన

- సాగు నీరందించాలని డిమాండ్



గ్రాంట్ పంట పొలాల్లో మోటార్ సైకిళ్లతో నిరసన తెలుపుతున్న రైతులు

ప్రజాశక్తి - తాళ్లరేవు(కాకినాడ జిల్లా)

సాగునీరు లేక పంటలు బీటలు వాడుతున్నాయని, వెంటనే సాగు నీరందించాలని కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పి.మల్ల వరంలోని గ్రాంట్ ప్రాంతంలోని పంట పొలాల్లో బైక్‌లు నడుపుతూ రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు గుత్తుల మహేష్, కడలి శ్రీనివాస్, గుత్తుల కృష్ణభగవాన్, మావుళ్లు, సూరిబాబు మాట్లాడుతూ.. గ్రాంట్ గ్రామం పరిధిలోని చిన తిప్పతూర పంట కాలువ ఆయకట్టులో సుమారు 80 ఎకరాలు, రాజులు కాలువ, పెదమడి కాపుల పంట కాలువల పరిధిలో సుమారు వంద ఎకరాల్లో వరి చేలకు సాగు నీరు అందట్లేదని తెలిపారు. సాగునీటి సమస్య పరిష్కారానికి కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికాశుక్లాను కలిసి గోడు వెలిబుచ్చినా అధికారులు ఎవరూ స్పందించలేదని వాపోతున్నారు. పంట వేసిన నాటి నుంచి మొదటి నెల రోజులు సాగునీరు అందిందని, ఆ తరువాత అందలేదని తెలిపారు. పలుమార్లు ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టిడించినా ఫలితంలేదని వాపోయారు. ఆందోళన చేసిన ప్రతీసారీ ఇరిగేషన్, వ్యవసాయ అధికారులు వచ్చి పంట పొలాలను పరిశీలిస్తున్నారేగానీ నీటిని మాత్రం అందించలేదని తెలిపారు. నీరందించకపోతే పంటలను కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

రజకులకు సామాజిక రక్షణ చట్టం చేయాలి

- సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

రాష్ట్ర వ్యాప్తంగా రజక వృత్తిదారులపై జరుగుతున్న సామాజిక దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసుల నివారణకు రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య విజ్ఞప్తి చేశారు. కర్నూలు జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన చిట్యాల ఐలమ్మ భవనంలో రజక వృత్తిదారుల సంఘం కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.గురుశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో భాస్కరయ్య మాట్లాడారు. వీరనారి చిట్యాల ఐలమ్మ నిర్వహించిన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని రాష్ట్రంలో రజక వత్తిదారులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి కార్మిక, కర్షక భవన్‌లో ప్రారంభించిన కార్యాలయం దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు రజకులను ఓటు బ్యాంక్ రాజకీయాలకు వినియోగించుకుంటూ, ఎన్నికల అనంతరం వారి సంక్షేమం, అభివృద్ధి గురించి ఎలాంటి చర్యలూ చేపట్టకపోవడం విచారకరమని అన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన రిజర్వేషన్ ఫలితాలు రజకుల అభివృద్ధి- సంక్షేమానికి ఏ మాత్రమూ ఉపయోగపడలేదని తెలిపారు. దీనికి పాలకులు అనుసరిస్తున్న విధానాలే కారణమని అన్నారు. రాష్ట్రంలో నేటికీ రజక వృత్తిదారులపై అగ్రవర్ణ పెత్తందారులు దాడులకు పాల్పడుతున్నారని, అక్రమ కేసులు బనాయిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాటి నివారణకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.గౌస్ దేశాయ్, ఐలు జిల్లా కార్యదర్శి లక్ష్మన్న, కర్నూలు జిల్లా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ నాయకులు జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రజక వృత్తిదారుల సంఘం కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న భాస్కరయ్య

రేణిగుంట డంప్‌లపై చర్యలేవీ?

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రేణిగుంట ఎఫ్‌సిఐ గోడౌన్ వద్ద వైసిపి నేతల ఆధ్వర్యాన నగదు, మద్యం ప్రచార సామగ్రికి సంబంధించిన డంప్‌లు బయటపడినా ఇప్పటి వరకు ఏం చర్యలు తీసుకున్నారు? అని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. ఇలాంటివి 4 డంప్‌లు రేణిగుంటలో ఉన్న విషయం తమ పార్టీ నేతలు సాక్ష్యాధారాలతో సహా నిరూపిస్తుందని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటి వరకు అధికారులు స్పందించకపోవడం వెనుక తాడేపల్లి పెద్దల ఒత్తిళ్ల ఉన్న విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఈ డంప్ వెనుక ఉన్న ఒంగోలు ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రగిరి అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుని ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

జగన్‌పై ప్రజాగ్రహ జ్వాలలు : లోకేష్

ఇంటికి కిలో బంగారమిచ్చినా ప్రజల్లో నెలకొన్న ప్రజాగ్రహ జ్వాలలను అడ్డుకోవడం సాధ్యం కాదని జగన్ గుర్తించాలని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రోజూ తన కాన్వాయ్‌ను తనిఖీ చేస్తున్న పోలీసులకు అన్ని నిబంధనలు అతిక్రమించి సిఎం ఇంట్లోకి వెళ్లి వచ్చిన కంటైనర్‌ను ఎందుకు తనిఖీ చేయలేదని మరో ప్రకటనలో ప్రశ్నించారు.

అందులో ఏముంది? బ్రెజిల్ సరుకా? లిక్కర్లో మెక్కిన వేలకోట్లా? లండన్ పారిపోయేందుకు ఏర్పాట్లా? సచివాలయంలో ఇన్నాళ్లు దాచిన దొంగ ఫైళ్లా? సమాధానం చెప్పాలని డిజిపిని డిమాండ్ చేశారు. ఆర్‌టిసి వ్యవస్థను అడ్డం పెట్టుకుని రాష్ట్రం మొత్తం డబ్బు తరలించేందుకు జగన్ ప్రణాళిక సిద్ధం చేశారని టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ విమర్శించారు. గోడౌన్ అంశంపై సి విజిల్ ద్వారా ఫిర్యాదు చేసినా ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు.

బొబ్బిలి వైసిపి ఎమ్మెల్యే పురుషహంకారి : సంధ్యారాణి


బొబ్బిలి వైసిపి ఎమ్మెల్యే శంబంగి చిన అప్పలనాయుడు పురుషహంకారి అని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు. జగన్ వచ్చిన తర్వాతే చీర, రవికలు వచ్చాయంటూ గిరిజన మహిళపై శంబంగి మాట్లాడటం ఆయన పురుషహంకారానికి నిదర్శనమని అన్నారు.

ఇద్దరు పదో తరగతి విద్యార్థులు మృతి

ప్రజాశక్తి-యంత్రాంగం



చిన్నారి



సాయి చరణ్

ఇద్దరు పదో తరగతి విద్యార్థులు బుధవారం మృతి చెందారు. వీరిలో ఒకరు పరీక్షకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా.. మరొకరు పరీక్ష అనంతరం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా క్రోసూరు మండలంలో నాగవరానికి చెందిన చిన్నారి (15) స్థానిక జడ్‌పి పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. సత్తెనపల్లి మండలం భృగుబండలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష అనంతరం బయటకు వచ్చిన చిన్నారి తనకు ఆయాసంగా ఉందని తల్లికి చెప్పడంతో ఆమె బంధువుల సాయంతో బైక్‌పై రెడ్డిగూడెంలోని ఆర్‌ఎంపి వైద్యుని వద్దకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో సత్తెనపల్లికి తీసుకెళ్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందారు. దీంతో చిన్నారి మృతదేహాన్ని నాగవరంలోని తమ ఇంటికి తీసుకెళ్లారు. మృతురాలి గుండెకు చిన్న రంధ్రం ఉందని, డబ్బుల్లేక ఇప్పటి వరకూ ఆపరేషన్ చేయించలేదని మృతురాలి తల్లిదండ్రులు తెలిపారు. పరీక్షల తర్వాత చేయిద్దామనుకుంటే ఇప్పుడిలా అయ్యిందని కన్నీరు మున్నీరుగా విలపించారు.

అన్నమయ్య జిల్లా పిటిఎం మండలంలోని పోతుపేట గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ వెంకటరమణ కుమారుడు సాయి చరణ్ (15) తన స్నేహితుడితో కలిసి పదో తరగతి పరీక్ష రాసేందుకు మండల పరిధిలోని పరీక్ష కేంద్రానికి ద్విచక్రవాహనంపై బయలుదేరారు. కుమ్మరివారిపల్లి వద్ద ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనాన్ని ఢీ కొన్నారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయపడిన సాయి ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మరణించారు.

మనస్తాపంతోనే వైసిపికి రాజీనామా

- అన్నా రామచంద్రయ్య యాదవ్

ప్రజాశక్తి - తిరుపతి(మంగళం)

రాష్ట్రవ్యాప్తంగా యాదవులు, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ సామాజిక తరగతికి చెందిన వారి ఆర్థిక మూలాలను చిదిమేస్తూ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వైసిపి ఎమ్మెల్యేలు అనుసరిస్తోన్న విధానాలతో మనస్తాపానికి గురై వైసిపి ప్రాథమిక, క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు అన్నా రామచంద్రయ్య యాదవ్ తెలిపారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ... జనాభా దామాషా ప్రకారం బిసిలకు సీట్లు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల్లోనూ, రాయలసీమలోని ఎనిమిది జిల్లాల్లోనూ యాదవులకు ఒక్క శాసనసభ అభ్యర్థిత్వాన్ని కూడా కేటాయించకపోవడం విస్మయానికి గురి చేసిందని చెప్పారు. రాష్ట్రంలో విశాఖ, తిరుపతి నగరపాలక సంస్థలకు మేయర్లుగా యాదవులకు ప్రాధాన్యం ఇచ్చారే గాని పెత్తనం అంత పెత్తందారీ ఎమ్మెల్యేలు, డిప్యూటీ మేయర్లు, రీజనల్ కో-ఆర్డినేటర్ల చేతిలోనే ఉంచుకొని అవమానభారాన్ని మేయర్లపై నెట్టివేశారని విమర్శించారు. 'మీ ప్రతిభతో మీకు ఈ స్థానం రాలేదు... మా కాళ్ల పట్టుకుంటే ఇచ్చామని' యాదవ సామాజిక తరగతికి చెందిన ఎమ్మెల్సీ రమేష్‌ను ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి అనడం బిసిల పట్ల వారికున్న చిత్తశుద్ధిని బయట పెట్టిందన్నారు. నా ఈ రాజీనామా వ్యక్తిగత విషయం మాత్రమేనని, నా కుటుంబ సభ్యుల రాజీనామాలు వారి వ్యక్తిగతమని తెలిపారు.



విశాఖ పోర్టు అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ఉద్యోగులు

నూతన వేతన ఒప్పందంపై ఐపిఎ కుటిల వైఖరి

- విశాఖ పోర్టు అడ్మినిస్ట్రేషన్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖ పోర్టు ఉద్యోగులు అఖిల భారత మేజర్ పోర్టుల కార్మిక ద్రోహదినం పాటించారు. ఈ మేరకు విశాఖ పోర్టు అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. మేజర్ పోర్ట్స్, డాక్ వర్కర్స్ ఫెడరేషన్ల నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ డిక్లరేషన్ ఆధారంగా ఈ కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు విఎస్.పద్మనాభరాజు మాట్లాడుతూ.. కొత్త వేతన ఒప్పందంపై ఇండియన్ పోర్ట్స్ అసోసియేషన్ (ఐపిఎ) ఉద్దేశపూర్వకంగా కుటిల వైఖరి అవలంభిస్తోందని విమర్శించారు. 2022 జనవరి ఒకటి నుంచి క్లాస్ 3, క్లాస్ 4 కార్మికులకు న్యాయమైన వేతన ఒప్పందం జరగాల్సి ఉండగా, 27 నెలలు గడిచి, ఎనిమిది సార్లు చర్చలు జరిగినప్పటికీ ఎటువంటి పురోగతీ సాధించలేదని తెలిపారు. వేతన సవరణ ఒప్పందాన్ని పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం, ఇండియన్ మేజర్ పోర్ట్స్ యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. 2022 జనవరి ఒకటి నుంచి అమలులోకి వచ్చే మేజర్ పోర్టులలోని క్లాస్ 3, 4 ఉద్యోగుల వేతన సవరణ సెటిల్‌మెంట్‌ను వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. పోర్టు, డాక్ వర్కర్ల వేతన సవరణ చట్టబద్ధమైన హక్కును తిరస్కరించే అశాస్త్రీయ విధానాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి గౌరవాధ్యక్షులు జెవి.సత్యనారాయణమూర్తి, సిఐటియు నాయకులు బి.లక్ష్మణరావు, కె.సత్యనారాయణ, హెచ్ఎంఎస్ నాయకులు డికె.శర్మ, ఎన్‌పిటిఇ నాయకులు చందు, జనతా పోర్టు యూనియన్ నాయకులు ఎన్.కనకారావు, ఎఐటియుసి నాయకులు ఆర్.రమణ బాబు, పోతన్న, సత్తిరాజులు, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు పిఎస్ ప్రకాశరావు పాల్గొన్నారు.

దేశభక్తి ఉద్యమంగా మారాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటం దేశభక్తి ఉద్యమంగా మారాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన దీక్షలు బుధవారం నాటికి 1140వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు డిసిహెచ్ వెంకటేశ్వరరావు, డి.ఆదినారాయణ మాట్లాడుతూ.. ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ప్రజల సహకారంతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ ఎన్నికల సమయంలో కేంద్రంపై ఒత్తిడి పెంచుతామని తెలిపారు.



భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

శారదమ్మకు కన్నీటి వీడ్కోలు

- ముగిసిన అంత్యక్రియలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సిపిఎం సీనియర్ నేత, నెల్లూరు జిల్లా మార్క్సిస్టు ఉద్యమ నిర్మాత జక్కా వెంకయ్య కుమార్తె కందల శారదమ్మ (63)కు కన్నీటి వీడ్కోలు పలికారు. నెల్లూరు ఎసి నగర్‌లోని ఆమె నివాసం నుంచి ఉదయం 10 గంటలకు అంతిమ యాత్ర సాగింది. పెన్నా తీరంలోని బోడిగాడితోట వద్ద అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు, గోగుల శ్రీనివాస్, వెంకమరాజు, గోపాల్, వెంకయ్య, సిపిఎం సీనియర్ నేత చంద్రరాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు. అనారోగ్యంతో నెల్లూరులోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం వేకువజామున ఆమె మరణించారు. జక్కా వెంకయ్య, పార్వతమ్మ దంపతుల నాల్గవ సంతానం శారదమ్మ. ఆమె ఒక్కగానొక్క కుమార్తె సౌమ్య లండన్‌లో నివసిస్తున్నారు.

పొత్తు ధర్మాన్ని పాటించాలి

- జనసేన అధినేత పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎక్కడా పొరపాట్లకు, లోటుపాట్లకు తావివ్వకుండా పొత్తు ధర్మాన్ని పాటించాలని పార్టీ శ్రేణులకు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సూచించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర విశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పొత్తులు నిర్ణయించామని, ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలని, పొత్తులో భాగంగా జనసేన చేసిన త్యాగాలు రాష్ట్ర సౌభాగ్యం, అభివృద్ధి, ప్రజల సంరక్షణ, శాంతి భద్రతల పునరుద్ధరణ కోసం అని తొలి నుంచి బలంగా చెబుతూనే ఉన్నామని పేర్కొన్నారు. పొత్తు ధర్మానికి భిన్నంగా వ్యక్తిగత ప్రయోజనాల కోసం స్వార్థ బుద్ధితో వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకునేందుకు కూడా వెనుకాడబోమని అన్నారు.

పవన్‌తో మాగుంట భేటీ

పవన్‌కల్యాణ్‌తో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆయన తనయుడు మాగుంట రాఘవరెడ్డి మంగళగిరి పార్టీ కార్యాలయంలో బుధవారం భేటీ అయ్యారు. వీరితో పాటు తిరుపతి లోక్‌సభ బిజెపి అభ్యర్థి వరప్రసాద్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ ఆయనను కలిసిన వారిలో ఉన్నారు. భేటీ కేవలం మర్యాదపూర్వకమేనని నేతలు తెలిపారు.

బిజెపి అసెంబ్లీ అభ్యర్థులు వీరే..

- సోము, వరదాపురం సూరికి మొండిచెయ్యి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎన్నికల్లో పోటీ చేయనున్న బిజెపి శాసనసభ అభ్యర్థుల జాబితాను బుధవారం ఆ పార్టీ కేంద్ర కార్యాలయం విడుదల చేసింది. ఎచ్చెర్ల నుంచి ఎ ఈశ్వరరావు, విశాఖపట్నం ఉత్తరం పి విష్ణుకుమార్‌రాజు, అరకు వ్యాలీ (ఎస్‌టి) పంగి రాజారావు, అనపర్తి నుంచి ఎం శివకృష్ణంరాజు, కైకలూరు నుంచి కామినేని శ్రీనివాసరావు, విజయవాడ పశ్చిమ నుంచి వైఎస్ సుజనా చౌదరి, బద్వేల్ (ఎస్‌సి) బొజ్జా రోశన్న, జమ్మలమడుగు నుంచి సి ఆదినారాయణరెడ్డి, ఆదోని నుంచి పివి పార్థసారథి, ధర్మవరం నుంచి సత్యకుమార్ ఉన్నారు. అనపర్తి నుంచి సోము వీర్రాజు ఉండొచ్చని, ధర్మవరం నుంచి వరదాపురం సూరి ఉండొచ్చని ప్రచారం జరిగినా ఆ పార్టీ ప్రకటించిన జాబితాల్లో వీరిద్దరికీ స్థానం దక్కలేదు.

రూ.3 లక్షల నగదు సీజ్

ప్రజాశక్తి-బి.కొత్తకోట (అన్నమయ్య జిల్లా)

అన్నమయ్య జిల్లా బి.కొత్తకోటలో మంగళవారం రాత్రి వాహనాల తనిఖీ నిర్వహించి రూ.3 లక్షల నగదును సీజ్ చేసినట్లు సిఐ సూర్యనారాయణ తెలిపారు. ఈ మేరకు వివరాలను బుధవారం ఆయన మీడియాకు వెల్లడించారు. బీరంగి సమీపంలోని తానామెట్ట చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపట్టామన్నారు. బెంగళూరు నుంచి సుదర్శన్‌రెడ్డి అనే వ్యక్తి ఎలాంటి రసీదులు లేకుండా కారులో తీసుకుని వస్తున్న రూ.3 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పట్టుబడిన నగదును ట్రెజరీలో జమ చేసినట్లు చెప్పారు.

ఎట్టకేలకు తిత్లీ సాయం

ప్రభుత్వ సర్క్యులర్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి : తిత్లీ తుపాను బాధితులకు సాయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు నిధులు విడుదల చేసింది. ఈ మేరకు మంగళవారం జారీ చేసిన సర్క్యులర్‌లో 530 కోట్ల రూపాయలను కేటాయిస్తున్నట్లు పేర్కొంది. 2018 అక్టోబర్‌లో ఉత్తరాంధ్రను తిత్లీ తుపాను వణికించింది. వేలాది మంది ఈ తుపాను కారణంగా తీవ్రంగా నష్టపోయారు. ఇళ్లు, వ్యవసాయం, పశువులు కోల్పోయి నష్టపోయారు. వారికి సాయం అందించేందుకు 2019లోనే శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల అధికారులు నష్టాన్ని అంచనా వేసి కొంతమందికి సాయం అందించారు. అయితే ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో తమ వద్ద ఉన్న కొద్దిపాటి నిధులను సర్దుబాటు చేశారు.. ఆ తరువాత ఈ బిల్లులను డిటైల్డ్ కంటింజెంట్ బిల్లులుగా మార్చాల్సి ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో ఏళ్ల తరబడి ఆ వ్యయం ఎసి బిల్లులుగానే ఉండిపోయాయి.

ఈ నేపథ్యంలో తాజాగా 530 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేయడం విశేషం. ఈ రెండు జిల్లాల్లో 2.66 లక్షల మందికి భిన్న మొత్తాల్లో ఈ నిధులు అందించనున్నారు. శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం, కవిటి, మందస, పలాస, నందిగాం, సోంపేట, వజ్రపుకొత్తూరు వంటి తీర ప్రాంత మండలాలతోపాటు, విజయనగరం జిల్లాలోని కొన్ని మండలాల్లో కూడా భారీగానే నష్టం సంభవించింది. అప్పట్లో ఆధార్ కార్డులో వివరాలు సక్రమంగా లేవన్న కారణంగా 18,646 మందికి సాయం తిరస్కరించారు.

'సీలేరు'పైనే ఆశలు

- ఆందోళనలో గోదావరి డెల్టా రైతులు
- శివారు పొలాలకు చేరని సాగు నీరు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి : గోదావరి డెల్టాలో రబీ సాగుకు ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. నీటి కొరతను అధిగమించేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించినప్పటికీ ఆచరణలో గత పరిస్థితులే ఎదురవుతున్నాయి. ఓ వైపు వర్షాభావ పరిస్థితులు, కానరాని కాల్వల ఆధునికీకరణ, పాలకుల చిత్తశుద్ధి లేమి వెరసి రైతులకు నష్టాలు, కష్టాలు తెచ్చిపెడుతున్నాయి. ఉభయ గోదావరి జిల్లాలకు సాగు నీరందించే ధవళేశ్వరంలోని సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీలో ప్రస్తుతం 2.64 టిఎంసిల నీరు మాత్రమే నిల్వ ఉంది. ఇది 2.05 టిఎంసిలకు చేరితే డెడ్ స్టోరేజి కింద లెక్కిస్తారు. దీంతో, అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రస్తుతం సీలేరు నుంచి రోజూ 3,566 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. వేసవి కారణంగా నీరు ఆవిరి కావడం, ఇతర కారణాల రీత్యా కాటన్ బ్యారేజీకి దాదాపు రెండు వేల క్యూసెక్కులు మాత్రమే చేరుతున్నాయి. వేసవి తీవ్రత పెరిగితే ఇది మరింత తగ్గే అవకాశం ఉంది. కాటన్ బ్యారేజీ పరిధితో ఉభయ గోదావరి జిల్లాల్లో పది లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ రబీలో ఏప్రిల్ 15 వరకూ కాల్వలకు నీరందేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ప్రస్తుతం తూర్పు, మధ్య, పశ్చిమ కాలువల ద్వారా రోజూ 8,970 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తూర్పు కాలువ ద్వారా 2,650 క్యూసెక్కులు, మధ్య కాలువ ద్వారా 1,720, పశ్చిమ కాలువ ద్వారా 4,600 క్యూసెక్కుల చొప్పున అందిస్తున్నారు. ఏటా రబీ తుది దశలో సీలేరు జలాలపై ఆధారపడాల్సి వస్తోంది. దీన్ని అధిగమించేందుకు ముందస్తు సాగుకు అధికార యంత్రాంగం సూచించింది. మార్చి 31 నాటికి కాల్వలకు నీరు నిలిపివేసేలా ప్రణాళికలు రూపొందించింది. క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించకపోవడంతో రబీ సాగు నెల రోజులు ఆలస్యంగా ప్రారంభమైంది. దీంతో, ఏప్రిల్ 15 వరకూ సాగునీటిని అందించాల్సిన పరిస్థితి నెలకొంది.



గోదావరిలో నీటి నిల్వలు తగ్గడంతో కనిపిస్తున్న ఇసుక దిబ్బలు

రబీలో నీటి కేటాయింపులు ఇలా...

రబీ సీజన్‌లో తాగు, సాగునీటి అవసరాలకు 96 టిఎంసిలు అవసరం. సాగు అవసరాలకు 86 టిఎంసిలు, తాగునీరు, పరిశ్రమల అవసరాలకు పది టిఎంసిలు చొప్పున కేటాయించారు. ఇప్పటి వరకూ సాగుకు కేటాయించిన 86 టిఎంసిలను సరఫరా చేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ముందస్తు ప్రణాళికల ప్రకారం పది టిఎంసిలు అవసరమవుతాయని అధికారులు భావించారు. ఏప్రిల్ 15వ తేదీ వరకూ గడువు పెంచడంతో 15 టిఎంసిల డిమాండ్ ఉందని తెలుస్తోంది. ఈ నీటిని సీలేరు జలాల నుంచే సేకరించాల్సి ఉంది.

ఎండుతున్న శివారు ఆయకట్టు భూములు

గోదావరిలో నీటి నిల్వలు తగ్గడంతో మధ్య డెల్టా, తూర్పు డెల్టాల పరిధిలోని శివారు భూములకు పూర్తి స్థాయిలో నీరు అందట్లేదు. ఫలితంగా పొలాలు నెర్రెలు వారుతున్నాయి. ప్రస్తుతం పొలాలు పొట్ట, ఈనిక దశలో ఉన్నాయి. ఈ సమయంలో సాగునీటి అవసరం ఎక్కువ. కాలువల పూడికలు తీయకపోవడం, సాగు నీరు పూర్తిగా సరఫరా కాకపోవడంతో మామిడికుదురు మండలంలో సుమారు 200 ఎకరాలకు నీటి ఎద్దడి తలెత్తింది. తాళ్లరేవు మండలం చొల్లంగిలో నీరందకపోవడంతో 200 ఎకరాల్లో పంట వేయలేదు.

సాగు, తాగునీటి అవసరాలకు ఇబ్బంది లేదు

గోదావరి డెల్టా పరిధిలో సాగు, తాగునీటి అవసరాలకు ఇబ్బంది లేదు. కాటన్ బ్యారేజీ వద్ద 2.64 టిఎంసిల నీరు నిల్వ ఉంది. తూర్పు, మధ్య, సెంట్రల్ డెల్టాలకు 8,970 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నాం. అవసరాల రీత్యా సీలేరు జలాలను విడుదల చేయాలని కోరాం. అక్కడి నుంచి రోజూ 3,566 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. ప్రస్తు తం సీలేరులో 25 టిఎంసిల వరకూ నీటి నిల్వలు ఉన్నాయి.

-కాశీ విశ్వేశ్వరరావు, ఎఇ, హెడ్ వర్క్స్, సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ

రాత ప్రతుల్లోని విజ్ఞానాన్ని భావితరాలకు అందించాలి

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్

ప్రజాశక్తి - తిరుమల : రాతప్రతుల్లోని విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. శ్రీ వెంకటేశ్వర వేద విశ్వ విద్యాలయంలో డిజిటలైజ్ చేస్తున్న తాళపత్రాలను బుధవారం ఆయన సందర్శించారు. వేద, వేదాంగ, ఆగమ, పురాణ, ఇతిహాస, న్యాయ, దర్శనాలకు సంబంధించిన తాళపత్రాల సంరక్షణ, డిజిటలైజేషన్ ప్రక్రియ, ప్రచురణను పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. పురాతన తాళపత్ర గ్రంథాలను టిటిడి అద్భుతంగా రక్షిస్తోందన్నారు. పురాతన న్యాయశాస్త్ర గ్రంథాల గురించి తెలుసుకున్నట్లు చెప్పారు. ఆ కాలంలో ఉన్న నాగరికతలో న్యాయం ఎలా ఉండేది? న్యాయ విద్యను ఎలా అభ్యసించేవారు, పురాతన న్యాయశాస్త్రం లక్ష్యం ఏమిటి అనే విషయాలను ఆచార్యులు వివరించినట్లు తెలిపారు. ఈ పురాతన తాళపత్ర గ్రంథాల రక్షణ దేశవ్యాప్తం చేయడమే కాకుండా, విశ్వవ్యాప్తంగా మానవులందరి శ్రేయస్సుకు దోహదపడతాయని అన్నారు. పురాతన సనాతన తాళపత్ర సంపదను టిటిడి సంరక్షించడం ఆనందంగా ఉందని తెలిపారు. రెండు రోజుల పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణమైన సిజెఐకు రేణిగుంట విమానాశ్రయంలో సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ రాకేష్ కుమార్, అతుల్ కులకర్ణి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణరావు, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, ఎస్‌పి కృష్ణకాంత్ పటేల్ తదితరులు వీడ్కోలు పలికారు.

శ్రీవారి సేవలో సిజెఐ

తిరుమల శ్రీవారిని బుధవారం ఉదయం చంద్రచూడ్ దంపతులు దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌కు ఇఒ ఎవి ధర్మారెడ్డి, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. శ్రీవారి చిత్రపటం, తీర్థప్రసాదాలను, డైరీ, క్యాలెండర్లను వారికి అధికారులు అందజేశారు.

శ్రీవారి సేవలో రామ్‌చరణ్ దంపతులు

తిరుమల శ్రీవారిని సినీనటుడు రామ్ చరణ్ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా సుప్రభాత సేవలో ఆయన భార్య ఉపాసన, కూతురు క్లింకారతో కలిసి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.



వేకువజామున శ్రీవారి ఆలయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ దంపతులు

భారత జాతీయ రహదారుల సంస్థ

(రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వశాఖ - భారత ప్రభుత్వం)
ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్, డి. నం. 1-5-564/సి, బాలాజీ కాలనీ, ఎదురుగా లక్ష్మీ నారాయణ కల్యాణ మండపం, తిరుపతి -517502.
ఫోన్ : 08772245060 ఇ-మెయిల్ : nhaitirupati@gmail.com

బహిరంగ ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 01.04.2024 (00.00 గంటలు) నుండి NH-69 (పాత NH నం.4) మీదుగా సంబంధిత మార్గాలలో క్రింది వినియోగదారు రుసుము ప్లాజాను ఉపయోగించే ప్రయాణికుల నుండి వసూలు చేయబడుతుందని దీని ద్వారా ప్రజలకు తెలియజేయబడుతోంది.) ఈ దిగువ పట్టికలో అధికారిక నోటీసు నంబర్‌ను అనుసరించడం. మార్చబడిన (సవరించిన) వినియోగదారు రుసుము.

క్ర.సం.	టోల్ ప్లాజా పేరు	సెక్షన్	ఎస్.ఒ.నెం. & తేది
1	మహాసముద్రం టోల్ ప్లాజా చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్	నలగాంపల్లి - అల్లికుప్పం కిమీ నుండి విభాగం. 159/300 నుండి కిమీ.219 / 687 NH-69లో (పాత NH - 4)	ఎస్.ఒ.నెం.4236 (E) తేది : 22.11.2019

పైన పేర్కొన్న వివరాలను అనుసరించి 01.04.2024 (00.00 గంటలు) నుండి 31.03.2025 (24.00 గంటలు) వరకు సేకరించడానికి అనుమతించబడిన ఫీజు వివరాలు

మహాసముద్రం టోల్ ప్లాజా

వాహన రకము	ఒకవైపు ప్రయాణానికి గల ఫీజు	రోజులో తిరుగు ప్రయాణానికి గల ఫీజు	నెలలో 50 ఒక వైపు (సింగిల్) ప్రయాణానికి నెలవారి పాస్‌కు గల ఫీజు	జిల్లా లో రిజిస్టరైన వ్యాపార వాహనాలకు గల ఫీజు
కారు, జీపు, వ్యాన్ లేదా తేలికైన మోటార్ వాహనం	100	150	3305	50
తేలికైన వ్యాపార వాహనం, తేలికైన సరుకుల వాహనం లేదా చిన్న బస్సు	160	240	5335	80
బస్సు లేదా ట్రక్కు (రెండు ఎక్సిల్లు)	335	505	11180	170
మూడు ఎక్సిల్లు వ్యాపార వాహనాలు	365	550	12195	185
(HCM) లేదా (EME) లేదా (MAV) (నాలుగు నుండి ఆరు ఎక్సిల్లు)	525	790	17530	265
భారీ సైజులలోని వాహనాలు (ఏడు లేక ఇంకా ఎక్కువ ఎక్సిల్లు)	640	960	21340	320

2024-25 సంవత్సరానికి స్థానిక (వాణిజ్యేతర, టోల్ ప్లాజా నుండి 20కి.మీ. లోపు నివసిస్తున్న) వాహనములకు నెలసరిపాస్ రేటు **రూ. 340/-** వంతున వర్తించును. అట్టి టోల్ ప్లాజా కొరకు నిర్దేశించిన నికర రోడ్ పొడవుకు దిగువ టోల్ ప్లాజా వద్ద బకాయి ఉన్న, చెల్లించదగిన రుసుం దిగువ విధంగా విధించబడి, వసూలు చేయబడును.

టోల్ ప్లాజా ప్రదేశం (కి.మీ.)	రహదారి & నిర్మాణం పొడవు (కిమీలో) దీనికి రుసుము చెల్లించాలి
మహాసముద్రం టోల్ ప్లాజా - కి.మీ వద్ద. 164.100 చిత్తూరు జిల్లా మహాసముద్రం గ్రామం	కి.మీ 159.300 నుండి కి.మీ 219.687 – 60.387 కి.మీ

జాతీయ రహదారి విభాగంలో (పలు ప్రయాణాలు) అనేక సార్లు ప్రయాణించుటకు ఈ క్రింది రేట్లలో పాసులు జారీ చేయబడతాయి.

చెల్లించాల్సిన మొత్తం	అనుమతించబడిన ఒకవైపు ప్రయాణాల గరిష్ఠ సంఖ్య	చెల్లుబాటు కాలం
ఒక మార్గం ప్రయాణానికి ఫీజు ఒకటిన్నర రెట్లు	రెండు	చెల్లింపు సమయం నుండి ఇరవై నాలుగు గంటలు
యాభై లేదా అంతకంటే ఎక్కువ ఒక వైపు ప్రయాణాలకు చెల్లించాల్సిన రుసుములో 2/3 వంతు	యాభై లేదా అంతకంటే ఎక్కువ	చెల్లింపు తేదీ నుండి ఒక నెల

నిబంధనల క్రింద వాటి కేటగిరికి నిర్దేశించిన అనుమతించబడిన లోడ్‌కు మించిన లోడ్‌గల మెకానికల్ వాహనాలకు వాహనాల తదుపరి అధిక కేటగిరికి వర్తింపు రేట్లవంతున రుసుంను చెల్లించాలి మరియు అట్టి మెకానికల్ వాహనాల నుండి అధిక లోడ్‌ను తొలగించనిచో ఆ రహదారి సెక్షన్‌ని ఉపయోగించుటకు వీలులేదు.

ప్రాజెక్ట్ డైరెక్టర్
ఎన్‌హెచ్‌ఎఐ, పిఐయు-తిరుపతి

రోడ్లను మాత్రమే కాదు, దేశాన్ని నిర్మిస్తుంది

భారత జాతీయ రహదారుల సంస్థ

(రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వశాఖ - భారత ప్రభుత్వం)
ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్, డి. నం. 1-5-564/సి, బాలాజీ కాలనీ, ఎదురుగా లక్ష్మీ నారాయణ కల్యాణ మండపం, తిరుపతి -517502.
ఫోన్ : 08772245060 ఇ-మెయిల్ : nhaitirupati@gmail.com

బహిరంగ ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని NH-140 మీదుగా సంబంధిత మార్గాలలో క్రింది వినియోగదారు రుసుము ప్లాజాను ఉపయోగించే ప్రయాణికుల నుండి వసూలు చేయబడుతుందని దీని ద్వారా ప్రజలకు తెలియజేయబడుతోంది. 01.04.2024 (00.00 గంటలు) నుండి ఈ దిగువ పట్టికలో అధికారిక నోటీసు నంబర్‌ను అనుసరించడం, మార్చబడిన (సవరించబడిన) వినియోగదారు రుసుము.

క్ర.సం.	టోల్ ప్లాజా పేరు	సెక్షన్	ఎస్.ఒ.నెం. & తేది
1	గాదంకి టోల్ ప్లాజా, తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్	చిత్తూరు (డిజైన్ కిమీ 0.000/ NH-4 యొక్క ప్రస్తుత కిమీ 158.000) మల్లవరం నుండి (డిజైన్ కి.మీ 61.128 / ఉన్న కిమీ 41.800 ఆఫ్ NH-140) (డిజైన్ పొడవు 61.128 కి.మీ)	ఎస్.ఒ.నెం. 2436 (E) తేది: 21.06.2021

పైన పేర్కొన్న వివరాలను అనుసరించి 01.04.2024 (00.00 గంటలు) నుండి 31.03.2025 (24.00 గంటలు) వరకు సేకరించడానికి అనుమతించబడిన ఫీజు వివరాలు

గాదంకి టోల్ ప్లాజా

వాహన రకము	ఒకవైపు ప్రయాణానికి గల ఫీజు	రోజులో తిరుగు ప్రయాణానికి గల ఫీజు	నెలలో 50 ఒక వైపు (సింగిల్) ప్రయాణానికి నెలవారి పాస్‌కు గల ఫీజు	జిల్లా లో రిజిస్టరైన వ్యాపార వాహనాలకు గల ఫీజు
కారు, జీపు, వ్యాన్ లేదా తేలికైన మోటార్ వాహనం	125	185	4085	60
తేలికైన వ్యాపార వాహనం, తేలికైన సరుకుల వాహనం లేదా చిన్న బస్సు	200	295	6600	100
బస్సు లేదా ట్రక్కు (రెండు ఎక్సిల్లు)	415	620	13830	205
మూడు ఎక్సిల్లు వ్యాపార వాహనాలు	455	680	15085	225
(HCM) లేదా (EME) లేదా (MAV) (నాలుగు నుండి ఆరు ఎక్సిల్లు)	650	975	21685	325
భారీ సైజులలోని వాహనాలు (ఏడు లేక ఇంకా ఎక్కువ ఎక్సిల్లు)	790	1190	26400	395

2024-25 సంవత్సరానికి స్థానిక (వాణిజ్యేతర, టోల్ ప్లాజా నుండి 20కి.మీ. లోపు నివసిస్తున్న) వాహనములకు నెలసరిపాస్ రేటు **రూ. 340/-** వంతున వర్తించును. అట్టి టోల్ ప్లాజా కొరకు నిర్దేశించిన నికర రోడ్ పొడవుకు దిగువ టోల్ ప్లాజా వద్ద బకాయి ఉన్న, చెల్లించదగిన రుసుం దిగువ విధంగా విధించబడి, వసూలు చేయబడును.

టోల్ ప్లాజా ప్రదేశం (కి.మీ.)	రహదారి & నిర్మాణం పొడవు (కిమీలో) దీనికి రుసుము చెల్లించాలి
గాదంకి టోల్ ప్లాజా, కి.మీ 37.350 వద్ద, తిరుపతి జిల్లా., ఆంధ్రప్రదేశ్	డిజైన్ NH 0.000 / ఇప్పటికే ఉన్న కిమీ 158.000 యొక్క NH-4 నుండి డిజైన్ కి.మీ 61.128 / ఇప్పటికే ఉంది NH-140 కి.మీ 41.800

జాతీయ రహదారి విభాగంలో (పలు ప్రయాణాలు) అనేక సార్లు ప్రయాణించుటకు ఈ క్రింది రేట్లలో పాసులు జారీ చేయబడతాయి.

చెల్లించాల్సిన మొత్తం	అనుమతించబడిన ఒకవైపు ప్రయాణాల గరిష్ఠ సంఖ్య	చెల్లుబాటు కాలం
ఒక మార్గం ప్రయాణానికి ఫీజు ఒకటిన్నర రెట్లు	రెండు	చెల్లింపు సమయం నుండి ఇరవై నాలుగు గంటలు
యాభై లేదా అంతకంటే ఎక్కువ ఒక వైపు ప్రయాణాలకు చెల్లించాల్సిన రుసుములో 2/3 వంతు	యాభై లేదా అంతకంటే ఎక్కువ	చెల్లింపు తేదీ నుండి ఒక నెల

నిబంధనల క్రింద వాటి కేటగిరికి నిర్దేశించిన అనుమతించబడిన లోడ్‌కు మించిన లోడ్‌గల మెకానికల్ వాహనాలకు వాహనాల తదుపరి అధిక కేటగిరికి వర్తింపు రేట్లవంతున రుసుంను చెల్లించాలి మరియు అట్టి మెకానికల్ వాహనాల నుండి అధిక లోడ్‌ను తొలగించనిచో ఆ రహదారి సెక్షన్‌ని ఉపయోగించుటకు వీలులేదు.

ప్రాజెక్ట్ డైరెక్టర్
ఎన్‌హెచ్‌ఎఐ, పిఐయు-తిరుపతి

రోడ్లను మాత్రమే కాదు, దేశాన్ని నిర్మిస్తుంది

భారత జాతీయ రహదారుల సంస్థ

(రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వశాఖ - భారత ప్రభుత్వం)
ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్, డి. నం. 1-5-564/సి, బాలాజీ కాలనీ, ఎదురుగా లక్ష్మీ నారాయణ కల్యాణ మండపం, తిరుపతి -517502.
ఫోన్ : 08772245060 ఇ-మెయిల్ : nhaitirupati@gmail.com

బహిరంగ ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని NH నెం.565 మీదుగా సంబంధిత మార్గాలలో క్రింది వినియోగదారు రుసుము ప్లాజాలను ఉపయోగించే ప్రయాణికుల నుండి 01.04.2024 (00.00 గంటలు) నుండి అమలులోకి వస్తుందని ప్రజలకు తెలియజేయబడుతోంది. ఈ దిగువ పట్టికలో అధికారిక నోటీసు నంబర్‌ను అనుసరించడం, మార్చబడిన (సవరించిన) వినియోగదారు రుసుము.

క్ర.సం.	టోల్ ప్లాజా పేరు	సెక్షన్	ఎస్.ఒ.నెం. & తేది
1	రాపూర్ టోల్ ప్లాజా నెల్లూరు జిల్లా., ఆంధ్రప్రదేశ్	పెంచలకోన - ఏర్పేడు కి.మీ.425.400 నుండి విభాగం- NH-565లో కి.మీ. 509.400	ఎస్.ఒ.నెం.1516(E) తేది: 29.03.2023
2	చింతలపాలెం, టోల్ ప్లాజా తిరుపతి జిల్లా., ఆంధ్రప్రదేశ్		ఎస్.ఒ.నెం.2896(E) తేది: 08.09.2016

పైన పేర్కొన్న వివరాలను అనుసరించి అనుమతించబడిన ఫీజు వివరాలను 01.04.2024 నుండి సేకరించాలి (00.00 గంటలు) నుండి 31.03.2025 వరకు (24.00 గంటలు)

రాపూర్ టోల్ ప్లాజా

వాహన రకము	ఒకవైపు ప్రయాణానికి గల ఫీజు	రోజులో తిరుగు ప్రయాణానికి గల ఫీజు	నెలలో 50 ఒక వైపు (సింగిల్) ప్రయాణానికి నెలవారి పాస్‌కు గల ఫీజు	జిల్లా లో రిజిస్టరైన వ్యాపార వాహనాలకు గల ఫీజు
కారు, జీపు, వ్యాన్ లేదా తేలికైన మోటార్ వాహనం	85	130	2880	45
తేలికైన వ్యాపార వాహనం, తేలికైన సరుకుల వాహనం లేదా చిన్న బస్సు	140	210	4655	70
బస్సు లేదా ట్రక్కు (రెండు ఎక్సిల్లు)	295	440	9750	145
మూడు ఎక్సిల్లు వ్యాపార వాహనాలు	320	480	10640	160
(HCM) లేదా (EME) లేదా (MAV) (నాలుగు నుండి ఆరు ఎక్సిల్లు)	460	690	15290	230
భారీ సైజులలోని వాహనాలు (ఏడు లేక ఇంకా ఎక్కువ ఎక్సిల్లు)	560	840	18615	280

చింతలపాలెం టోల్ ప్లాజా

వాహన రకము	ఒకవైపు ప్రయాణానికి గల ఫీజు	రోజులో తిరుగు ప్రయాణానికి గల ఫీజు	నెలలో 50 ఒక వైపు (సింగిల్) ప్రయాణానికి నెలవారి పాస్‌కు గల ఫీజు	జిల్లా లో రిజిస్టరైన వ్యాపార వాహనాలకు గల ఫీజు
కారు, జీపు, వ్యాన్ లేదా తేలికైన మోటార్ వాహనం	35	55	1230	20
తేలికైన వ్యాపార వాహనం, తేలికైన సరుకుల వాహనం లేదా చిన్న బస్సు	60	90	1990	30
బస్సు లేదా ట్రక్కు (రెండు ఎక్సిల్లు)	125	190	4170	65
మూడు ఎక్సిల్లు వ్యాపార వాహనాలు	135	205	4550	70
(HCM) లేదా (EME) లేదా (MAV) (నాలుగు నుండి ఆరు ఎక్సిల్లు)	195	295	6540	100
భారీ సైజులలోని వాహనాలు (ఏడు లేక ఇంకా ఎక్కువ ఎక్సిల్లు)	240	360	7960	120

2024-25 సంవత్సరానికి స్థానిక (వాణిజ్యేతర, టోల్ ప్లాజా నుండి 20కి.మీ. లోపు నివసిస్తున్న) వాహనములకు నెలసరిపాస్ రేటు **రూ. 340/-** వంతున వర్తించును. అట్టి టోల్ ప్లాజా కొరకు నిర్దేశించిన నికర రోడ్ పొడవుకు దిగువ టోల్ ప్లాజా వద్ద బకాయి ఉన్న, చెల్లించదగిన రుసుం దిగువ విధంగా విధించబడి, వసూలు చేయబడును.

టోల్ ప్లాజా ప్రదేశం (కి.మీ.)	రహదారి & నిర్మాణం పొడవు (కిమీలో) దీనికి రుసుము చెల్లించాలి
రాపూర్ టోల్ ప్లాజా - కి.మీ. 443+800 సమీపంలో నెల్లూరు జిల్లా రాపూర్ గ్రామం.	390.148 నుండి 466.650 – 76.502 కి.మీ.
చింతలపాలెం టోల్ ప్లాజా- కి.మీ. చింతలపాలెం గ్రామ సమీపంలో 500+150 తిరుపతి జిల్లాలో	466.650 నుండి 508. 650 – 42.00 కి.మీ.

జాతీయ రహదారి విభాగంలో (పలు ప్రయాణాలు) అనేక సార్లు ప్రయాణించుటకు ఈ క్రింది రేట్లలో పాసులు జారీ చేయబడతాయి.

చెల్లించాల్సిన మొత్తం	అనుమతించబడిన ఒకవైపు ప్రయాణాల గరిష్ఠ సంఖ్య	చెల్లుబాటు కాలం
ఒక మార్గం ప్రయాణానికి ఫీజు ఒకటిన్నర రెట్లు	రెండు	చెల్లింపు సమయం నుండి ఇరవై నాలుగు గంటలు
యాభై లేదా అంతకంటే ఎక్కువ ఒక వైపు ప్రయాణాలకు చెల్లించాల్సిన రుసుములో 2/3 వంతు	యాభై లేదా అంతకంటే ఎక్కువ	చెల్లింపు తేదీ నుండి ఒక నెల

నిబంధనల క్రింద వాటి కేటగిరికి నిర్దేశించిన అనుమతించబడిన లోడ్‌కు మించిన లోడ్‌గల మెకానికల్ వాహనాలకు వాహనాల తదుపరి అధిక కేటగిరికి వర్తింపు రేట్లవంతున రుసుంను చెల్లించాలి మరియు అట్టి మెకానికల్ వాహనాల నుండి అధిక లోడ్‌ను తొలగించనిచో ఆ రహదారి సెక్షన్‌ని ఉపయోగించుటకు వీలులేదు.

ప్రాజెక్ట్ డైరెక్టర్
ఎన్‌హెచ్‌ఎఐ, పిఐయు-తిరుపతి

రోడ్లను మాత్రమే కాదు, దేశాన్ని నిర్మిస్తుంది

భారత జాతీయ రహదారుల సంస్థ

(రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వశాఖ - భారత ప్రభుత్వం)
ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్, డి. నం. 1-5-564/సి, బాలాజీ కాలనీ, ఎదురుగా లక్ష్మీ నారాయణ కల్యాణ మండపం, తిరుపతి -517502.
ఫోన్ : 08772245060 ఇ-మెయిల్ : nhaitirupati@gmail.com

బహిరంగ ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని NH -40 (పాత NH నం.18) మీదుగా సంబంధిత మార్గాలలో కింది వినియోగదారు రుసుము ప్లాజాలను ఉపయోగించే ప్రయాణికులకు 01.04.2024 నుండి అమలులోకి వస్తుందని దీని ద్వారా ప్రజలకు తెలియజేయబడుతోంది. (00.00 గంటలు) ఈ దిగువ పట్టికలో అధికారిక నోటీసు నంబర్‌ను అనుసరించడం. మార్చబడిన (సవరించిన) వినియోగదారు రుసుము.

క్ర.సం.	టోల్ ప్లాజా పేరు	సెక్షన్	ఎస్.ఒ.నెం. & తేది
1	తేనేపల్లి టోల్ ప్లాజా, పూతలపట్టు మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్	పీలేరు -రాయచోటి విభాగం నుండి కి.మీ. 18/350 నుండి కిమీ 56/000 NH-40 (పాత NH-18)పై	ఎస్.ఒ.నెం.453 (E) తేది: 29.01.2021
2	దుర్గంవారిపల్లి టోల్ ప్లాజా, పీలేరు దగ్గర, అన్నమయ్య జిల్లా., ఆంధ్రప్రదేశ్	పీలేరు -రాయచోటి విభాగం నుండి కి.మీ. 57/000 నుండి కిమీ.108/ NH-40 (పాత NH-18)పై 850	ఎస్.ఒ.నెం.1334(E) తేది: 09.03.2018

పైన పేర్కొన్న వివరాలను అనుసరించి 01.04.2024 (00.00 గంటలు) నుండి 31.03.2025 (24.00 గంటలు) వరకు సేకరించడానికి అనుమతించబడిన ఫీజు వివరాలు

తేనేపల్లి టోల్ ప్లాజా

వాహన రకము	ఒకవైపు ప్రయాణానికి గల ఫీజు	రోజులో తిరుగు ప్రయాణానికి గల ఫీజు	నెలలో 50 ఒక వైపు (సింగిల్) ప్రయాణానికి నెలవారి పాస్‌కు గల ఫీజు	జిల్లా లో రిజిస్టరైన వ్యాపార వాహనాలకు గల ఫీజు
కారు, జీపు, వ్యాన్ లేదా తేలికైన మోటార్ వాహనం	35	50	1100	15
తేలికైన వ్యాపార వాహనం, తేలికైన సరుకుల వాహనం లేదా చిన్న బస్సు	55	80	1775	25
బస్సు లేదా ట్రక్కు (రెండు ఎక్సిల్లు)	110	170	3725	55
మూడు ఎక్సిల్లు వ్యాపార వాహనాలు	120	185	4060	60
(HCM) లేదా (EME) లేదా (MAV) (నాలుగు నుండి ఆరు ఎక్సిల్లు)	175	265	5840	90
భారీ సైజులలోని వాహనాలు (ఏడు లేక ఇంకా ఎక్కువ ఎక్సిల్లు)	215	320	7105	105

దుర్గంవారిపల్లి టోల్ ప్లాజా

వాహన రకము	ఒకవైపు ప్రయాణానికి గల ఫీజు	రోజులో తిరుగు ప్రయాణానికి గల ఫీజు	నెలలో 50 ఒక వైపు (సింగిల్) ప్రయాణానికి నెలవారి పాస్‌కు గల ఫీజు	జిల్లా లో రిజిస్టరైన వ్యాపార వాహనాలకు గల ఫీజు
కారు, జీపు, వ్యాన్ లేదా తేలికైన మోటార్ వాహనం	45	70	1550	25
తేలికైన వ్యాపార వాహనం, తేలికైన సరుకుల వాహనం లేదా చిన్న బస్సు	75	115	2505	40
బస్సు లేదా ట్రక్కు (రెండు ఎక్సిల్లు)	155	235	5245	80
మూడు ఎక్సిల్లు వ్యాపార వాహనాలు	170	260	5725	85
(HCM) లేదా (EME) లేదా (MAV) (నాలుగు నుండి ఆరు ఎక్సిల్లు)	245	370	8230	125
భారీ సైజులలోని వాహనాలు (ఏడు లేక ఇంకా ఎక్కువ ఎక్సిల్లు)	300	450	10015	150

2024-25 సంవత్సరానికి స్థానిక (వాణిజ్యేతర, టోల్ ప్లాజా నుండి 20కి.మీ. లోపు నివసిస్తున్న) వాహనములకు నెలసరిపాస్ రేటు **రూ. 340/-** వంతున వర్తించును. అట్టి టోల్ ప్లాజా కొరకు నిర్దేశించిన నికర రోడ్ పొడవుకు దిగువ టోల్ ప్లాజా వద్ద బకాయి ఉన్న, చెల్లించదగిన రుసుం దిగువ విధంగా విధించబడి, వసూలు చేయబడును.

టోల్ ప్లాజా ప్రదేశం (కి.మీ.)	రహదారి & నిర్మాణం పొడవు (కిమీలో) దీనికి రుసుము చెల్లించాలి
తేనేపల్లి టోల్ ప్లాజా - కి.మీ.19+500 వద్ద తేనేపల్లి గ్రామం, పూతలపట్టు మండలం, చిత్తూరు జిల్లా.	కి.మీ. 18.350 నుండి కి.మీ. 56.000 – 37.500 కి.మీ.
దుర్గంవారిపల్లి టోల్ ప్లాజా - కి.మీ. 69+015 దుర్గంవారిపల్లి గ్రామం, పీలేరు సమీపంలో, అన్నమయ్య జిల్లా.	కి.మీ. 57.000 నుండి కి.మీ.108.850 – 51.715 కి.మీ.

జాతీయ రహదారి విభాగంలో (పలు ప్రయాణాలు) అనేక సార్లు ప్రయాణించుటకు ఈ క్రింది రేట్లలో పాసులు జారీ చేయబడతాయి.

చెల్లించాల్సిన మొత్తం	అనుమతించబడిన ఒకవైపు ప్రయాణాల గరిష్ఠ సంఖ్య	చెల్లుబాటు కాలం
ఒక మార్గం ప్రయాణానికి ఫీజు ఒకటిన్నర రెట్లు	రెండు	చెల్లింపు సమయం నుండి ఇరవై నాలుగు గంటలు
యాభై లేదా అంతకంటే ఎక్కువ ఒక వైపు ప్రయాణాలకు చెల్లించాల్సిన రుసుములో 2/3 వంతు	యాభై లేదా అంతకంటే ఎక్కువ	చెల్లింపు తేదీ నుండి ఒక నెల

నిబంధనల క్రింద వాటి కేటగిరికి నిర్దేశించిన అనుమతించబడిన లోడ్‌కు మించిన లోడ్‌గల మెకానికల్ వాహనాలకు వాహనాల తదుపరి అధిక కేటగిరికి వర్తింపు రేట్లవంతున రుసుంను చెల్లించాలి మరియు అట్టి మెకానికల్ వాహనాల నుండి అధిక లోడ్‌ను తొలగించనిచో ఆ రహదారి సెక్షన్‌ని ఉపయోగించుటకు వీలులేదు.

ప్రాజెక్ట్ డైరెక్టర్
ఎన్‌హెచ్‌ఎఐ, పిఐయు-తిరుపతి

రోడ్లను మాత్రమే కాదు, దేశాన్ని నిర్మిస్తుంది

భారత జాతీయ రహదారుల సంస్థ

(రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
ప్లాట్ నెం. 74, వనమాలి బిల్డింగ్, N.A.C. కళ్యాణ వేదిక ప్రక్కన, కమర్షియల్ టాక్సెస్ కాలనీ, గురునానక్ కాలనీ, విజయవాడ - 520008.
ఫోన్.నం. 0866-2543496 ఇ-మెయిల్ : vij@nhai.org

బహిరంగ ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని ఈ క్రింది ఫీజు ప్లాజా (లు) వద్ద గెజిట్ నోటిఫికేషన్ ననుసరించి దిగువ సెక్షన్స్ వాడకం కొరకు యూజర్ ఫీజు రేట్లు **01 ఏప్రిల్ 2024 (00.00 గంటలు)** నుంచి **31 మార్చి 2025** వరకు అమలులోని వచ్చునట్లు మార్చటమైనదని (రివైజ్డ్) యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయటమైనది.

పొట్టిపాడు ఫీజు ప్లాజా :
గెజిట్ నోటిఫికేషన్ నెం.S.O. 3939 (E) ఇండియా అసాధారణ గెజిట్ ఇస్యూ నెం. 3475, పార్టు-II, సెక్షన్-3 సబ్-సెక్షన్-(ii), తేది.02 నవంబర్ 2020 నందు ప్రచురించబడిన దాని ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని **పొట్టిపాడు ఫీజు ప్లాజా** (చైనేజ్ : 1072.230, పొట్టిపాడు (గ్రామం దగ్గర, కృష్ణా జిల్లా) యొక్క సెక్షన్ కి.మీ.1061.594 నుంచి కి.మీ. 1100.694 (39.1 కి.మీ పొడవు) కొరకు యూజర్ ఫీజు రేట్లు క్రింద వివరించినట్లు మార్చటమైనది.

వాహనాల కేటగిరి	ఒకవైపు ప్రయాణమునకు రుసుం (రూ.)	ఒకే రోజులో తిరుగు ప్రయాణమునకు రుసుం (రూ.)	నెలలో 50 సార్లు ఒకవైపు ప్రయాణమునకు నెలసరి పాస్ రుసుం (రూ.)	ప్లాజా జిల్లాలో నమోదైన వాణిజ్య వాహనాలకు ఒకవైపు ప్రయాణమునకు రుసుం (రూ.)
కారు, జీపు వ్యాన్ లేదా తేలికపాటి మోటర్ వాహనం	65	95	2145	30
తేలికపాటి వాణిజ్య వాహనం, తేలికపాటి సరుకుల వాహనం లేదా చిన్న బస్సు	105	155	3465	50
బస్సు లేదా ట్రక్కు (రెండు యాక్సిల్స్)	220	325	7265	110
మూడు-యాక్సిల్ వ్యాపార వాహనాలు	240	355	7925	120
భారీ నిర్మాణ మెషినరీ (HCM) లేదా ఎర్త్ మూవింగ్ సామాగ్రి (EME) లేదా బహుళ యాక్సిల్ వాహనం (MAV) (నాలుగు నుండి ఆరు యాక్సిల్)	340	515	11390	170
భారీ సైజులోని వాహనాలు (ఏడు లేదా ఇంకా ఎక్కువ యాక్సిల్)	415	625	13865	210

కలపర్రు ఫీజు ప్లాజా:
గెజిట్ నోటిఫికేషన్ నెం.S.O. 3939 (E) ఇండియా అసాధారణ గెజిట్ ఇస్యూ నెం. 3475, పార్టు-II, సెక్షన్-3, సబ్-సెక్షన్-(ii), తేది 02 నవంబర్ 2020 నందు ప్రచురించబడిన దాని ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని **కలపర్రు ఫీజు ప్లాజా** (చైనేజ్ : 1052.763, కలపర్రు (గ్రామం దగ్గర, పశ్చిమ గోదావరి జిల్లా) యొక్క సెక్షన్ కి.మీ 1022.494 నుంచి కి.మీ 1055.680 వరకు (40.7 కి.మీ పొడవు) (హనుమాన్ జంక్షన్ బైపాస్ కలుపుకుని) కొరకు యూజర్ ఫీజు రేట్లు క్రింద వివరించినట్లు మార్చటమైనది (రివైజ్ చేయటమైనది).

వాహనాల కేటగిరి	ఒకవైపు ప్రయాణమునకు రుసుం (రూ.)	ఒకే రోజులో తిరుగు ప్రయాణమునకు రుసుం (రూ.)	నెలలో 50 సార్లు ఒకవైపు ప్రయాణమునకు నెలసరి పాస్ రుసుం (రూ.)	ప్లాజా జిల్లాలో నమోదైన వాణిజ్య వాహనాలకు ఒకవైపు ప్రయాణమునకు రుసుం (రూ.)
కారు, జీపు వ్యాన్ లేదా తేలికపాటి మోటర్ వాహనం	70	105	2350	35
తేలికపాటి వాణిజ్య వాహనం, తేలికపాటి సరుకుల వాహనం లేదా చిన్న బస్సు	115	170	3800	55
బస్సు లేదా ట్రక్కు (రెండు యాక్సిల్స్)	240	360	7960	120
మూడు-యాక్సిల్ వ్యాపార వాహనాలు	260	390	8685	130
భారీ నిర్మాణ మెషినరీ (HCM) లేదా ఎర్త్ మూవింగ్ సామాగ్రి (EME) లేదా బహుళ యాక్సిల్ వాహనం (MAV) (నాలుగు నుండి ఆరు యాక్సిల్)	375	560	12480	185
భారీ సైజులోని వాహనాలు (ఏడు లేదా ఇంకా ఎక్కువ యాక్సిల్)	455	685	15195	230

బాడవ ఫీజు ప్లాజా :
గెజిట్ నోటిఫికేషన్ నెం.S.O. 3510 (E) ఇండియా అసాధారణ గెజిట్ ఇస్యూ నెం. 3118, పార్టు-II, సెక్షన్-3, సబ్-సెక్షన్-(ii), తేది 09 అక్టోబర్ 2020 నందు ప్రచురించబడిన దాని ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని **బాడవ ఫీజు ప్లాజా** (చైనేజ్ : 35.800, బాడవ (గ్రామం దగ్గర, కృష్ణా జిల్లా) యొక్క సెక్షన్ కి.మీ 0.000 నుంచి కి.మీ 71.200 వరకు ఇబ్రహీం పట్నం నుంచి ఆం.ప్ర/తెలంగాణ బోర్డరు NH-221 (కొత్త NH-30) వరకు కొరకు యూజర్ ఫీజు రేట్లు క్రింద వివరించినట్లు మార్చటమైనది. (రివైజ్ చేయటమైనది).

వాహనాల కేటగిరి	ఒకవైపు ప్రయాణమునకు రుసుం (రూ.)	ఒకే రోజులో తిరుగు ప్రయాణమునకు రుసుం (రూ.)	నెలలో 50 సార్లు ఒకవైపు ప్రయాణమునకు నెలసరి పాస్ రుసుం (రూ.)	ప్లాజా జిల్లాలో నమోదైన వాణిజ్య వాహనాలకు ఒకవైపు ప్రయాణమునకు రుసుం (రూ.)
కారు, జీపు వ్యాన్ లేదా తేలికపాటి మోటర్ వాహనం	70	110	2410	35
తేలికపాటి వాణిజ్య వాహనం, తేలికపాటి సరుకుల వాహనం లేదా చిన్న బస్సు	115	175	3895	60
బస్సు లేదా ట్రక్కు (రెండు యాక్సిల్స్)	245	365	8160	120
మూడు-యాక్సిల్ వ్యాపార వాహనాలు	265	400	8900	135
భారీ నిర్మాణ మెషినరీ (HCM) లేదా ఎర్త్ మూవింగ్ సామాగ్రి (EME) లేదా బహుళ యాక్సిల్ వాహనం (MAV) (నాలుగు నుండి ఆరు యాక్సిల్)	385	575	12795	190
భారీ సైజులోని వాహనాలు (ఏడు లేదా ఇంకా ఎక్కువ యాక్సిల్)	465	700	15575	235

దావులూరు ఫీజు ప్లాజా :
గెజిట్ నోటిఫికేషన్ నెం.S.O. 1667 (E) ఇండియా అసాధారణ గెజిట్ ఇస్యూ నెం. 1482, పార్టు-II, సెక్షన్-3, సబ్-సెక్షన్-(ii), తేదీ 30 ఏప్రిల్ 2019 నందు ప్రచురించబడిన దాని ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని **దావులూరు ఫీజు ప్లాజా** (చైనేజ్: 18.000, దావులూరు (గ్రామం దగ్గర, కృష్ణా జిల్లా) విజయవాడ - మచిలీపట్నం సెక్షన్ NH -9 (పాత NH -65) యొక్క సెక్షన్ కి.మీ 0.000 నుంచి కి.మీ 64.611 కొరకు యూజర్ ఫీజు రేట్లు క్రింద వివరించినట్లు మార్చటమైనది. (రివైజ్ చేయటమైనది).

వాహనాల కేటగిరి	ఒకవైపు ప్రయాణమునకు రుసుం (రూ.)	ఒకే రోజులో తిరుగు ప్రయాణమునకు రుసుం (రూ.)	నెలలో 50 సార్లు ఒకవైపు ప్రయాణమునకు నెలసరి పాస్ రుసుం (రూ.)	ప్లాజా జిల్లాలో నమోదైన వాణిజ్య వాహనాలకు ఒకవైపు ప్రయాణమునకు రుసుం (రూ.)
కారు, జీపు వ్యాన్ లేదా తేలికపాటి మోటర్ వాహనం	130	195	4285	65
తేలికపాటి వాణిజ్య వాహనం, తేలికపాటి సరుకుల వాహనం లేదా చిన్న బస్సు	210	310	6920	105
బస్సు లేదా ట్రక్కు (రెండు యాక్సిల్స్)	435	650	14500	215
మూడు-యాక్సిల్ వ్యాపార వాహనాలు	475	710	15815	235
భారీ నిర్మాణ మెషినరీ (HCM) లేదా ఎర్త్ మూవింగ్ సామాగ్రి (EME) లేదా బహుళ యాక్సిల్ వాహనం (MAV) (నాలుగు నుండి ఆరు యాక్సిల్)	680	1025	22735	340
భారీ సైజులోని వాహనాలు (ఏడు లేదా ఇంకా ఎక్కువ యాక్సిల్)	830	1245	27680	415

ముంజులూరు ఫీజు ప్లాజా :
గెజిట్ నోటిఫికేషన్ నెం.S.O. 6 (E) ఇండియా అసాధారణ గెజిట్ ఇస్యూ నెం. 6, పార్టు-II, సెక్షన్-3, సబ్-సెక్షన్-(ii), తేది 03 జనవరి 2022 నందు ప్రచురించబడిన దాని ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని **ముంజులూరు ఫీజు ప్లాజా** (చైనేజ్ : 66.700, ముంజులూరు (గ్రామం దగ్గర, కృష్ణా జిల్లా) లోసరి -మాచవరం NH-216 (పాత NH -214A) యొక్క సెక్షన్ కి.మీ 32.900 నుంచి కి.మీ 82.300 వరకు కొరకు యూజర్ ఫీజు రేట్లు క్రింద వివరించినట్లు మార్చటమైనది. (రివైజ్ చేయటమైనది).

వాహనాల కేటగిరి	ఒకవైపు ప్రయాణమునకు రుసుం (రూ.)	ఒకే రోజులో తిరుగు ప్రయాణమునకు రుసుం (రూ.)	నెలలో 50 సార్లు ఒకవైపు ప్రయాణమునకు నెలసరి పాస్ రుసుం (రూ.)	ప్లాజా జిల్లాలో నమోదైన వాణిజ్య వాహనాలకు ఒకవైపు ప్రయాణమునకు రుసుం (రూ.)
కారు, జీపు వ్యాన్ లేదా తేలికపాటి మోటర్ వాహనం	50	70	1585	25
తేలికపాటి వాణిజ్య వాహనం, తేలికపాటి సరుకుల వాహనం లేదా చిన్న బస్సు	75	115	2560	40
బస్సు లేదా ట్రక్కు (రెండు యాక్సిల్స్)	160	240	5360	80
మూడు-యాక్సిల్ వ్యాపార వాహనాలు	175	265	5850	90
భారీ నిర్మాణ మెషినరీ (HCM) లేదా ఎర్త్ మూవింగ్ సామాగ్రి (EME) లేదా బహుళ యాక్సిల్ వాహనం (MAV) (నాలుగు నుండి ఆరు యాక్సిల్)	250	380	8405	125
భారీ సైజులోని వాహనాలు (ఏడు లేదా ఇంకా ఎక్కువ యాక్సిల్)	305	460	10235	155

మోపిదేవి ఫీజు ప్లాజా:
గెజిట్ నోటిఫికేషన్ నెం.S.O. 950 (E) ఇండియా అసాధారణ గెజిట్ ఇస్యూ నెం. 6, పార్టు-II, సెక్షన్-3, సబ్-సెక్షన్-(ii), తేది 01 మార్చి 2023 నందు ప్రచురించబడిన దాని ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని **మోపిదేవి ఫీజు ప్లాజా** (చైనేజ్ : 116.332, మోపిదేవి (గ్రామం దగ్గర, కృష్ణా జిల్లా) మచిలీపట్నం - అవనిగడ్డ NH-216 (పాత NH -214A) యొక్క సెక్షన్ కి.మీ 82.300 నుంచి కి.మీ 117.600 వరకు కొరకు యూజర్ ఫీజు రేట్లు క్రింద వివరించినట్లు మార్చటమైనది. (రివైజ్ చేయటమైనది).

వాహనాల కేటగిరి	ఒకవైపు ప్రయాణమునకు రుసుం (రూ.)	ఒకే రోజులో తిరుగు ప్రయాణమునకు రుసుం (రూ.)	నెలలో 50 సార్లు ఒకవైపు ప్రయాణమునకు నెలసరి పాస్ రుసుం (రూ.)	ప్లాజా జిల్లాలో నమోదైన వాణిజ్య వాహనాలకు ఒకవైపు ప్రయాణమునకు రుసుం (రూ.)
కారు, జీపు వ్యాన్ లేదా తేలికపాటి మోటర్ వాహనం	40	55	1275	20
తేలికపాటి వాణిజ్య వాహనం, తేలికపాటి సరుకుల వాహనం లేదా చిన్న బస్సు	60	95	2060	30
బస్సు లేదా ట్రక్కు (రెండు యాక్సిల్స్)	130	195	4315	65
మూడు-యాక్సిల్ వ్యాపార వాహనాలు	140	210	4705	70
భారీ నిర్మాణ మెషినరీ (HCM) లేదా ఎర్త్ మూవింగ్ సామాగ్రి (EME) లేదా బహుళ యాక్సిల్ వాహనం (MAV) (నాలుగు నుండి ఆరు యాక్సిల్)	205	305	6765	100
భారీ సైజులోని వాహనాలు (ఏడు లేదా ఇంకా ఎక్కువ యాక్సిల్)	245	370	8240	125

రెడ్డిపాలెం ఫీజు ప్లాజా:
గెజిట్ నోటిఫికేషన్ నెం.S.O. 5068 (E) ఇండియా అసాధారణ గెజిట్ ఇస్యూ నెం. 6, పార్టు-II, సెక్షన్-3, సబ్-సెక్షన్-(ii), తేది 21 అక్టోబర్ 2022 నందు ప్రచురించబడిన దాని ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని **రెడ్డిపాలెం ఫీజు ప్లాజా:** (చైనేజ్ : 157.950, రెడ్డిపాలెం (గ్రామం దగ్గర, బాపట్ల జిల్లా) రేపల్లె - ఈపురుపాలెం NH-216 (పాత NH -214A) యొక్క సెక్షన్ కి.మీ 122.725 నుంచి కి.మీ 184.855 వరకు కొరకు యూజర్ ఫీజు రేట్లు క్రింద వివరించినట్లు మార్చటమైనది. (రివైజ్ చేయటమైనది).

వాహనాల కేటగిరి	ఒకవైపు ప్రయాణమునకు రుసుం (రూ.)	ఒకే రోజులో తిరుగు ప్రయాణమునకు రుసుం (రూ.)	నెలలో 50 సార్లు ఒకవైపు ప్రయాణమునకు నెలసరి పాస్ రుసుం (రూ.)	ప్లాజా జిల్లాలో నమోదైన వాణిజ్య వాహనాలకు ఒకవైపు ప్రయాణమునకు రుసుం (రూ.)
కారు, జీపు వ్యాన్ లేదా తేలికపాటి మోటర్ వాహనం	80	115	2600	40
తేలికపాటి వాణిజ్య వాహనం, తేలికపాటి సరుకుల వాహనం లేదా చిన్న బస్సు	125	190	4200	65
బస్సు లేదా ట్రక్కు (రెండు యాక్సిల్స్)	265	395	8800	130
మూడు-యాక్సిల్ వ్యాపార వాహనాలు	290	430	9600	145
భారీ నిర్మాణ మెషినరీ (HCM) లేదా ఎర్త్ మూవింగ్ సామాగ్రి (EME) లేదా బహుళ యాక్సిల్ వాహనం (MAV) (నాలుగు నుండి ఆరు యాక్సిల్)	415	620	13795	205
భారీ సైజులోని వాహనాలు (ఏడు లేదా ఇంకా ఎక్కువ యాక్సిల్)	505	755	16795	250

2024-25 సంవత్సరమునకు ప్రతి ప్లాజాకు **రూ.340.00** చొప్పున స్థానిక వ్యక్తిగత (నాన్-కమర్షియల్) వాహనములకు నెలసరి పాస్ రేట్లు ప్రతి ప్లాజాకు వర్తిస్తాయి.
దిగువ నిర్దేశించిన మరియు వసూలు చేసే ఫీజు సదరు ఫీజు ప్లాజా కోసం తెలిపిన నికర రోడ్డు పొడవు నకు ఈ క్రింది ఫీజు ప్లాజాల వద్ద చెల్లించవలసినది మరియు చెల్లించవలెను.

టోల్ ప్లాజా ప్రదేశం (కి.మీ.)	పొడవు (కి.మీ) కొరకు చెల్లించవలసిన ఫీజు
కి.మీ. 1072.230 (కృష్ణా జిల్లాలోని పొట్టిపాడు గ్రామం దగ్గర)	39.100
కి.మీ. 1052.763 (పశ్చిమ గోదావరి జిల్లాలోని కలపర్రు గ్రామం దగ్గర)	40.700
కి.మీ. 35.800 (కృష్ణా జిల్లాలోని బాడవ గ్రామం దగ్గర)	69.190
కి.మీ. 18.000 (కృష్ణా జిల్లా దావులూరు గ్రామం దగ్గర)	64.061
కి.మీ. 66.700 (కృష్ణా జిల్లాలోని ముంజులూరు గ్రామం దగ్గర)	48.149
కి.మీ. 116.332 (కృష్ణా జిల్లాలోని మోపిదేవి గ్రామం దగ్గర)	34.760
కి.మీ. 157.950 (బాపట్ల జిల్లాలోని రెడ్డిపాలెం గ్రామం దగ్గర)	61.170

జాతీయ రహదారి విభాగంలో (పలు ప్రయాణాలు) అనేక సార్లు ప్రయాణించుటకు ఈ క్రింది రేట్లలో పాసులు జారీ చేయబడతాయి.

చెల్లించాల్సిన మొత్తం	అనుమతించబడిన ఒకవైపు ప్రయాణాల గరిష్ఠ సంఖ్య	చెల్లుబాటు కాలం
ఒక వైపు ప్రయాణమునకు ఫీజు ఒక్కటిన్నర రెట్లు	రెండు	చెల్లింపు చేసిన సమయం నుండి ఇరవై నాలుగు గంటలు
యాభై సింగిల్ ప్రయాణాలు కొరకు చెల్లించవలిసిన ఫీజు మొత్తంలో మూడింట రెండు	యాభై	చెల్లింపు చేసిన తేదీ నుండి ఒక నెల

మెకానికల్ వాహనములు వాటి క్యాటగిరి కొరకు నిర్దేశించిన అనుమతించిన లోడు నకు మించి లోడు చేసినచో, అధిక లోడుతో జాతీయ రహదారి పైకి ప్రవేశించినందుకు, ఫీజు వసూలు చేయు సంస్థకు ఫీజు చెల్లించవలసి ఉంటుంది, ఇది సదరు నిబంధనలు యొక్క 10వ రూలు 1ఎ సబ్-రూలు నందు తెలిపిన ఫీజుకు సమానంగా ఉంటుంది మరియు అటువంటి మెకానికల్ వాహనము నుండి అధిక లోడు తొలగించక పోతే హైవే విభాగమును వినియోగించుకునే హక్కు ఉండదు.

జాతీయ రహదారి సెక్షన్, పర్మినెంట్ వంతెన, బైపాస్ లేదా టన్నెల్ బదులుగా సర్వీసు రోడ్డు లేదా ప్రత్యామ్నాయ మార్గం అందుబాటులో ఉన్నప్పుడు ద్విచక్ర వాహనములు, త్రీ వీలర్స్, ట్రాక్టర్లు మరియు జంతువు లాగు వాహనములును జాతీయ రహదారి సెక్షన్, పర్మినెంట్ వంతెన, బైపాస్ లేదా టన్నెల్ ఏదైతే అది వినియోగించుటకు అనుమతించరు. అట్టి వాహనములు సర్వీసు రోడ్డు లేదా ప్రత్యామ్నాయ మార్గం ఉన్నప్పటికీ, జాతీయ రహదారి సెక్షన్, పర్మినెంట్ వంతెన, బైపాస్ లేదా టన్నెల్ ఉపయోగించుకోవాలి అనుకుంటే, 2008 జాతీయ రహదారుల ఫీజు నియమావళి యొక్క రూలు-3 సబ్-క్లాజు (4) ప్రకారం అతను లేదా ఆమె కారుకు వసూలు చేసే ఫీజులో యాభై శాతం చెల్లించాలి.

సం/- ప్రాజెక్ట్ డైరెక్టర్
NHAI, PIU- విజయవాడ

రోడ్లను మాత్రమే కాదు, దేశాన్ని నిర్మిస్తుంది

సంపాదకీయం

రక్త దాహం!

తక్షణమే కాల్పుల విరమణ చేయాలంటూ భద్రతా మండలి చేసిన తీర్మానాన్ని ఖాతరుచేయబోనంటూ ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు చేసిన ప్రకటన యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ దాడుల్లో పాలస్తీనా ఇప్పటికే నెలల తరబడి నెత్తురోడుతోంది. అక్టోబర్ ఏడున ఈ అమానుష కాండ ప్రారంభమైనప్పటి నుండి ఈ నెల మొదటి వారానికి 30 వేల మందికి పైగా పాలస్తీనీయులు మృతి చెందారు. వీరిలో అత్యధికులు మహిళలు, చిన్నారులే! పదివేల మంది మైనర్లు మరణించినట్లు గాజా మంత్రివర్గం అధికారికంగా ప్రకటించింది. సొరంగాల సాకుతో ఆసుపత్రులపైన కూడా బాంబులు, తూటాల వర్షం కురిపించి మంచాలమీద కదలలేని స్థితిలో ఉన్న వందలాది రోగులను కూడా అత్యంత క్రూరంగా హత్యచేయించిన దుర్మార్గం ఇజ్రాయిల్ సొంతం! ఏకపక్ష యుద్ధ కాండలో ఇప్పటివరకు 1.10 లక్షల మంది గాయపడ్డారు. ఇది గాజా జనాభాలో సుమారు 5 శాతం! గాయపడ్డవారిలో 68.1 శాతం మంది సాధారణ పౌరులని లాన్‌సెట్ అంచనా వేసింది. వీరుగాక మరో పది వేల మంది ఆచూకీ గల్లంతైంది. వీరు బతికి, కళ్ల ముందు కనపడతారన్న ఆశలు ఎవరికీ లేవు. మృతదేహాలు దొరకలేదు కాబట్టి విగత జీవుల లెక్కల్లో వీరిని చేర్చలేదు అంతే! అక్కడ కనిపించే హృదయ విదారక దృశ్యాల గురించి ఎంత చెప్పినా తక్కువే!

ఇంత ఘోరం జరుగుతోంది కాబట్టే కాల్పుల విరమణ చేయాలంటూ ఆలస్యంగానైనా భద్రతామండలి తీర్మానాన్ని చేసింది. ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసం ఒకవైపు జరుగుతుండగా, మరోవైపు ఇప్పటివరకు మీనమేషాలను లెక్కించిన భూగోళపు అత్యున్నత భద్రతా సంస్థ ఎట్టకేలకు శాంతి సందేశాన్ని వినిపించింది. గతంలో మూడు సార్లు వీటో చేసి ఈ తీర్మానాన్ని అడ్డుకున్న అమెరికా ఈ సారి ఓటింగ్‌కు గైర్హాజరుకావడం గమనార్హం. మండలిలో మిగిలిన 14 దేశాలూ తీర్మానానికి అనుకూలంగా ఓటువేశాయి. ఈ తీర్మానాన్ని భద్రతామండలి చర్చిస్తున్న సమయంలో కూడా గాజాలో నెత్తుటి ధారలను పారించి క్రూరత్వాన్ని చాటుకున్న ఇజ్రాయిల్, అమెరికా అనుసరించిన వైఖరిని తీవ్రంగా తప్పు పట్టింది. ఈ సారి కూడా వీటో ఎందుకు ఉపయోగించలేదని నిలదీసింది. దీనికి ప్రతిగా భూతల దాడులకు ప్రత్యామ్నాయాలను వెదికేందుకు తమ దౌత్య బృందం తలపెట్టిన వైట్‌హౌస్ సందర్శనను రద్దుచేస్తున్నట్లు ప్రకటించింది. అదే సమయంలో తమ దాడులు కొనసాగుతాయని, భద్రతామండలి తీర్మానాన్ని ఖాతరు చేసేది లేదని నెతన్యాహు తేల్చిచెప్పారు. చెప్పినట్లుగానే భద్రతా మండలి తీర్మానం చేసిన 24 గంటల తరువాత కూడా గాజా వీధుల్లో సైనికుల పదఘట్టనలు, కాల్పుల శబ్దాలు, బాంబుల మోతలు వినిపిస్తున్నట్లు వార్తలు వస్తుండటం బాధాకరం! అదే సమయంలో అమెరికా ఇప్పుడు తీసుకున్న వైఖరికి కూడా కట్టుబడి ఉండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ దేశ అధ్యక్ష పదవికి జరగనున్న ఎన్నికలే దీనికి కారణం కావచ్చు.

గాజాలో విస్తృతంగా పర్యటించిన ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధి ఫ్రాన్సిస్కా అల్బనీస్ ఇజ్రాయిల్ ఊచకోత (జినోసైడ్) కు పాల్పడుతోందని స్పష్టం చేశారు. ఈ మేరకు 'ది అనాటమీ ఆఫ్ ఎ జినోసైడ్' పేరుతో రూపొందించిన నివేదికను ఐక్యరాజ్యసమితి మానవహక్కుల సంఘానికి మంగళవారం అందచేశారు. 'గాజాలో ఒక సమూహంగా పాలస్తీనీయన్లపై మారణహోమం జరుగుతోంది. దీనిని నిర్ధారించడానికి అవసరమైన సాక్ష్యాధారాలు ఉన్నాయి. మానవత్వంపై జరుగుతున్న ఈ అమానుష హింసా కాండను నివేదించడం నా కర్తవ్యం. సభ్య దేశాలు తక్షణం స్పందించకుంటే మరింత ఘోరం జరుగుతుంది. ఇజ్రాయిల్‌పై తక్షణం ఆంక్షలు విధించాలి. ఆ దేశానికి ఆయుధాల అమ్మకాలను నిలిపివేయాలి. ఇటువంటి హింసాకాండ మళ్లీ జరగకుండా చూడాలి' అంటూ అని ఆమె నివేదికలో పేర్కొన్న అంశాలు క్షేత్రస్థాయిలో నెలకొన్న భయానక పరిస్థితికి అద్దం పడుతున్నాయి. ఈ నేపథ్యంలో, గాజా ప్రజానీకం ప్రశాంతంగా ఊపిరి పీల్చడానికి అవసరమైన కార్యాచరణను చేపట్టాలి. రంజాన్ మాసం ముగియడానికి మరో రెండు వారాలు మాత్రమే సయయం ఉండటంతో ఆ లోగానే కాల్పుల విరమణను పాటించేలా ఇజ్రాయిల్‌ను కట్టడి చేయాలి. లేనిపక్షంలో పేరు గొప్ప ఊరు దిబ్బగా భద్రతా మండలి మిగిలిపోయే ప్రమాదం ఉంది.

మహనీయుల మాట



ఎదుటివారు నీ మాటలను శంకించినా
నీ పనిని చూసి నమ్ముతారు.
పనికి వున్న విలువ అది.

\- గోర్కి

జననం : 28.3.1868

మరణం : 18.6.1936

సమీక్ష

రజాకార్లను రక్షించిన యూనియన్ సైన్యం



ఎస్. వినయ కుమార్

రజాకార్ చిత్ర నిర్మాతలు దానికి టాగ్‌లైన్‌గా 'హిస్టరీ రీ రిటెన్' అని పెట్టుకొన్నారు. ఆ చిత్రం చరిత్రను తిరగ రాయలేదు. నిజానికి తిరగేసి రాసింది. అవాస్తవాలను చరిత్రలో జోడించే దుస్సాహసం చేసింది. సినిమాలో చూపినట్లు రజాకార్లు యూనియన్ సైన్యంపై తిరగబడలేదు. నిజాం నవాబులాగే వారూ లొంగిపోయారు. మరాట్వాడ జిల్లాల్లో రక్తపాతం జరిగిన మాట వాస్తవమే కాని అది ప్రతిఘటన వల్ల జరగలేదు. అప్పటి ఉస్మానాబాదు జిల్లా కలెక్టర్ మహ్మద్ హైదర్ రాసిన పుస్తకంలో ఈ విషయం స్పష్టంగా రాశారు. యూనియన్ సైన్యాలు హైదరాబాద్ స్టేట్ లోకి వస్తున్నాయని తెలిసి ఆయన స్వయంగా హైదరాబాదుకు వచ్చి నిజాంను, అప్పటికి ఇంకా ప్రధానిగా ఉన్న లియాకత్ అలీని కలిసి తాను ఏమి చేయాలో ఆదేశించమని కోరాడు. అప్పటికే యూనియన్ ప్రభుత్వంతో ఒప్పందానికి వచ్చిన ఎలాంటి ఆదేశం ఇవ్వలేదు. ఆ స్థితిలో తన కింద ఉన్న బలగాలకు జిల్లా కలెక్టర్‌గా ఆయన ఆదేశం జారీ చేయలేదు.

హైదరాబాద్ నగరంలో యూనియన్ సైన్యాలను ప్రజలు హర్షోల్లాసాలతో స్వాగతించారు. ఒప్పందం ప్రకారం యూనియన్ ప్రభుత్వం హైదరాబాద్ రాజ్యాన్ని విలీనం చేసుకొని నిజాంను రాజ ప్రముఖ్‌గా నియమించింది. రాజప్రముఖ్‌గా నిజాం ఆదేశాల ప్రకారమే హైదరాబాద్ పరిపాలన 1952లో ఎన్నికలు జరిగే వరకు కొనసాగింది. 1971లో ఇందిరా గాంధీ రాజభరణాలు రద్దు చేసే వరకు నిజాంకు రాజభరణం అందింది. నిజాం అకృత్యాలపై ఎలాంటి విచారణ జరగలేదు. రజాకార్ల నాయకుడు కాశీం రజ్వీని అరెస్టు చేసి మలక్‌పేటలోని మహబూబ్ మాన్షన్ (భవంతి)లో వుంచారు. కాశీం రజ్వీకి అండదండలు అందించిన ప్రధాని లియాకత్ అలీని గృహ నిర్బంధంలో ఉంచారు. అతను అనారోగ్యం పేరుతో నాటకమాడి అంబులెన్సు ద్వారా తప్పించుకొని పాకిస్తాన్ ఉడాయించాడు. యూనియన్ సైన్యం లాలూచీ లేకుండా అది సాధ్యం కాదు. కాశీం రజ్వీని కూడా కొంతకాలం తర్వాత పాకిస్తాన్ పంపారు. తెలంగాణ ప్రజలపై భయంకరమైన హింసాకాండ సాగించి వేలమంది హత్యలకు, అత్యాచారాలకు కారకుడైన రజ్వీ వంటి దుర్మార్గుడికి లభించాల్సిన శిక్ష పడలేదు. రజ్వీ పోకడలను వ్యతిరేకించిన కలెక్టర్ హైదర్‌కు మాత్రం జైలు శిక్ష పడింది. కోర్టులో రజ్వీ తరపున వాదించే న్యాయవాదికి ప్రభుత్వమే ఫీజు చెల్లించింది. భూమి రక్షించుకోవడానికి పోరాడుతున్న రైతులు 2,500 మంది యూనియన్ సైన్యాలు చంపేశాయి. భూములను మళ్లీ భూస్వాముల పరం చేశాయి. వాస్తవ చరిత్రను చెప్పాలనే ఉద్దేశమే ఉంటే 'రజాకార్' చిత్రంలో ఇవన్నీ చూపెట్టేవారు కాని ముస్లింల పట్ల ద్వేషం రెచ్చగొట్టడమే తమ సంకుచిత రాజకీయ లక్ష్యం గనుక...వాస్తవ ఘటనలకు మసిబూసి అబద్ధాలను జనం ముందుంచడానికి ప్రయత్నించారు. నిజాంకు జాగీర్దారీ దొరలతో మంచి దోస్తానా ఉండింది. దొరల నుండి విలువైన కానుకలు అందేవి. అందమైన మహిళలను కూడా దొరలు నిజాంకు నజరానాగా బహూకరించేవారు. నిజాం పేర వసూలు చేసే భూమి శిస్తులో దొరలు కొంత పంపి మిగతా డబ్బును తమ భోగవిలాసాలకు, తమ స్వంత గూండాల సైన్యంతో పాటు నిజాం అధికార్లను మేపడానికి వాడేవారు. ప్రజలను జంతువుల కంటే హీనంగా చూసేవారు. ప్రశ్నించే వారిని చంపేసేవారు. సాధారణ ఎన్నికల ముందు హిందువులను ఏమార్చి ఓట్లు కొల్లగొట్టడానికి చేసిన ప్రయత్నమే 'రజాకార్'. మొదట కాంగ్రెస్‌లో ఉండి వైఎస్ఆర్ మరణం తర్వాత బిజెపి లోకి జంప్ అయిన గూడూరు నారాయణ రెడ్డి ఆ చిత్ర నిర్మాత. తెర వెనుక నుండి కథ నడిపింది మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగరరావు తదితరులు. కాశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీస్ పరంపరలో రజాకార్ మరొకటి.

> రజాకార్ల నాయకుడు కాశీం రజ్వీని అరెస్టు చేసి మలక్‌పేటలోని మహబూబ్ మాన్షన్ (భవంతి)లో వుంచారు. కాశీం రజ్వీకి అండదండలు అందించిన ప్రధాని లియాకత్ అలీని గృహ నిర్బంధంలో ఉంచారు. అతను అనారోగ్యం పేరుతో నాటకమాడి అంబులెన్సు ద్వారా తప్పించుకొని పాకిస్తాన్ ఉడాయించాడు. యూనియన్ సైన్యం లాలూచీ లేకుండా అది సాధ్యం కాదు. కాశీం రజ్వీని కూడా కొంతకాలం తర్వాత పాకిస్తాన్ పంపారు. తెలంగాణ ప్రజలపై భయంకరమైన హింసాకాండ సాగించి వేలమంది హత్యలకు, అత్యాచారాలకు కారకుడైన రజ్వీ వంటి దుర్మార్గుడికి లభించాల్సిన శిక్ష పడలేదు. రజ్వీ పోకడలను వ్యతిరేకించిన కలెక్టర్ హైదర్‌కు మాత్రం జైలు శిక్ష పడింది. కోర్టులో రజ్వీ తరపున వాదించే న్యాయవాదికి ప్రభుత్వమే ఫీజు చెల్లించింది. భూమి రక్షించుకోవడానికి పోరాడుతున్న రైతులు 2,500 మంది యూనియన్ సైన్యాలు చంపేశాయి. భూములను మళ్లీ భూస్వాముల పరం చేశాయి. వాస్తవ చరిత్రను చెప్పాలనే ఉద్దేశమే ఉంటే 'రజాకార్' చిత్రంలో ఇవన్నీ చూపెట్టేవారు కాని ముస్లింల పట్ల ద్వేషం రెచ్చగొట్టడమే తమ సంకుచిత రాజకీయ లక్ష్యం గనుక...వాస్తవ ఘటనలకు మసిబూసి అబద్ధాలను జనం ముందుంచడానికి ప్రయత్నించారు.

తెలంగాణలోని జాగీర్దార్లకు, వారికి అండగా నిల్చిన నిజాంకు వ్యతిరేకంగా హైదరాబాద్ స్టేట్‌లో వివిధ రూపాల్లో ప్రతిఘటనా పోరాటాలు సాయుధ పోరాటానికి ముందే మొదలయ్యాయి. గ్రంథాలయోద్యమం, ఆంధ్ర జనసభ, ఆంధ్ర మహాసభ ఆ ప్రతిఘటనల్లో భాగంగా ముందుకొచ్చాయి. తెలుగులో చదువుకొనే, కనీసం సభల్లో మాట్లాడే అవకాశం లేని స్థితిలో ఆంధ్రజనసభ ఆ తర్వాత ఆంధ్రమహాసభ ఆవిర్భవించాయి. తెలంగీ బేడంగీ (తెలుగు భాష పద్దతీ పాడూ లేనిది) అన్న నిజాం తైనాతీల ఎగతాళి మాటలు తెలుగు మాట్లాడే వారి ఆత్మ గౌరవాన్ని కించపరిచాయి. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లోని చదువులు కూడా కేవలం ఉర్దూలో ఉండటం వల్ల తెలుగు వారికే కాదు హైదరాబాద్ రాష్ట్రంలోని మరాట్వాడ ప్రాంతం లోని మరాఠీ ప్రజలకు, ఉత్తర కన్నడ జిల్లాల్లోని కన్నడిగులకు కూడా ఈ దుస్థితి మింగుడు పడలేదు. ఆంధ్రమహాసభ లోని కమ్యూనిస్టులు ఫ్యూడల్ వ్యతిరేక పోరాటాన్ని మహాసభ వేదిక పైకి ఎప్పుడైతే తెచ్చారో అప్పుడు మహాసభలోని భూస్వామ్య అనుకూల వర్గాలు బెంబేలెత్తి మహాసభ నుండి చీలిపోయారు. ఆ తర్వాత వారి పోరాటాలు అంతగా కన్పించవు.

ఆ తర్వాత ఆంధ్రమహాసభ మహోద్వేగంతో ముందుకు సాగింది. జమిందారీ వ్యతిరేక పోరాటం ఉధృతమైంది. జాగీర్దార్ల అరాచకాలకు వ్యతిరేకంగా స్వీయ రక్షణ కోసం రైతులు, కూలీ జనం ఆయుధాలను చేపట్టారు. క్రమంగా పోరాటం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలోకి వెళ్లింది. నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని విస్తారమైన ప్రాంతం మూడు వేల గ్రామాలు జాగీర్దారీ భూస్వామ్య పాలన నుండి విముక్తి అయ్యాయి. పదిలక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారు. 1946 నుండి 1951 వరకు జరిగిన ఆ పోరాటంలో నాలుగు వేల మంది తమ ప్రాణాలొడ్డారు. రజాకార్లు, నిజాం సైన్యం దొర గూండాల చేతుల్లో 1500 మంది చనిపోయారు. రైతులు, వివిధ వృత్తులవారు చేసిన పోరాటాన్ని అణచడానికి జాగీర్దార్ల గుండాల పాటు రజాకార్లు సామాన్య ప్రజలపై చెప్పలేని అఘాయిత్యాలకు, క్రూర చర్యలకు పాల్పడ్డారు. సినిమాలో చూపిన అకృత్యాలన్నీ రజాకార్లు హిందూ ఫ్యూడల్ దొరల సైన్యాలతో కలిసి చేసినవే. దొరలు రజాకార్లను ఉపయోగించుకొన్న సత్యాన్ని రజాకార్ సినిమా కావాలనే దాచిపెట్టింది. వీరనారి చాకలి ఐలమ్మ పట్ల తెలంగాణ ప్రజల్లో విశేష అభిమానం ఇప్పటికీ ఉంది. కనుక ఆ అభిమానాన్ని కూడా ఎన్నికల్లో తమకు అనుకూలంగా మల్చుకోవడానికి ఐలమ్మ సంఘటనతోనే సినిమా మొదలెట్టారు.

ఆర్ఎస్ఎస్ హిందూ మహాసభలు తెలంగాణలో చేసింది ఏమీ లేదు కనుక వారిని చూపెట్టడానికి అవకాశమే లేదు. సావర్కర్ అనుమతితో హిందూ మహాసభ నిజాంకు వ్యతిరేకంగా జరిపిన సత్యాగ్రహంలో గాంధీజీని చంపిన నాథూరాం గాడ్సే పాల్గొన్నాడు. అందుకు పదకొండు నెలల పాటు హైదరాబాద్ జైల్లో శిక్షను అనుభవించాడు. జాతిపితను చంపిన గాడ్సే హిందూ మతోన్మాది గనుక ఆ ఘటన ప్రస్తావన కూడా సినిమాలో చూపకుండా జాగ్రత్త పడ్డారు. ఆర్య సమాజ్ వ్యక్తిగత దాడులకు మాత్రమే పరిమితం అయింది. నిజాం నవాబుపై వారు చేసిన హత్యాయత్నం ఆ కోవలోనిదే.

నిజాం ప్రభుత్వం, యంత్రాంగం ఫ్యూడల్ దొరల దోపిడీకి అనుకూలంగా నిల్చేది. దొరల్లో అత్యధికులు హిందువులే. గ్రామాల్లోని వృత్తికులాలు, సేవాకులాలు దొరలకు, అధికారులకు ఉచితంగా తమ ఉత్పత్తులు, సేవలను వెట్టి కింద అందించేవి. దొరల ఇళ్లల్లో పెళ్లైతే పెళ్లి కూతురితో పాటు కొందరు మహిళలను కూడా బానిసలుగా పంపేవారు. దొరలు వారిని తమ కామ వాంఛలు తీర్చుకోవడానికే గాదు, తమ ఇంటికి అతిథులుగా వచ్చిన వారికి వారిని తార్చేవారు. ఇలాంటి విషయాలేవీ సినిమాలో లేవు. ఈ ఘటనలను చెప్పడమంటే దౌర్జన్యాలకు, దోపిడీకి మతం ప్రాతిపదిక కాదన్న విషయం తెలిసి పోతుంది. అది పరివార్‌కు మింగుడు పడని విషయం గదా?

సినిమాలో పదే పదే హైదరాబాద్‌ను తుర్కిస్తాన్‌గా మార్చడానికి నిజాం ప్రయత్నిస్తునట్లు చూపారు. మొదటి నిజాం ఇరాన్ నుంచి వచ్చిన వాడు. టర్కీతో పెళ్లి సంబంధాలున్నా టర్కీతో పాలనా సంబంధాలు లేవు. సినిమాలో వాడిన తుర్కిస్తాన్ అనే మాట మనకు చరిత్రలో కన్పించదు. ముస్లింలను తెలంగాణలో తుర్కోళ్లు అంటారు. ముస్లింలు అలా పిలిపించుకోవడానికి ఇష్టపడరు. వారికి ఆ మాట ఎద్దేవగా అన్పిస్తుంది. కనుకే తుర్కిస్తాన్ అనే మాటను సృష్టించి సినిమాలో వాడారు. నిజాం ఒక దశలో మత మార్పిడులు చేయించారు. అతనే వాటిని నిలిపేశాడు. కారణం మళ్లీ ఈ దొరలే. మత మార్పిడి వల్ల ఇస్లాంను స్వీకరించిన మాల మాదిగలు, ఇతర శూద్రులు వెట్టిచాకిరీ నిరాకరిస్తే మా గతేమిటి? మీ అధికారుల గతేమిటి? అని దొరల ప్రతినిధి వర్గం నిజాంను కలిసి ప్రశ్నించింది. వెంటనే నిజాం మత మార్పిడులను నిలిపేయించాడు. సినిమాలో ఈ విషయంలో దొరల ప్రస్తావన రాకుండా జాగ్రత్త పడ్డారు.

హైదరాబాద్ రాష్ట్రంలోని ప్రతి ముస్లిం తనను తాను ప్రభువుగా భావిస్తే నిజాం ప్రభుత్వానికి ఢోకా ఉండదని



కొందరు మేధావులు నిజాంకు సూచించారు. ఆ నేపథ్యంలో "అనల్ మాలిక్" (నేను ప్రభువును) అన్న నినాదం సృష్టించి నిరుపేద ముస్లింను కూడా తనవైపు ఉంచుకోవాలని నిజాం ప్రయత్నించాడు. అది కూడా సాధ్యం కాలేదు. 1917లో రష్యాలో సోషలిస్టు రాజ్యం ఏర్పడ్డాక ఆ స్ఫూర్తితో ఉత్తరాది నుండి వచ్చిన ముస్లిం పాత్రికేయులు హైదరాబాద్‌లో ఉర్దూ పత్రికలు పెట్టి నిజాంను ఏకిపారేశారు. "అనల్ మాలిక్" అన్న భావనను ఎండగడ్తూ మగ్దూం మొహియుద్దీన్ కవితలు రాశాడు. రోజుకు పావలా సంపాదించే ముస్లిం రిక్షా కార్మికుడు ప్రభువు అవుతాడా? అని ప్రశ్నించారు. ఇప్పటికీ ఎంఐఎం నాయకుడు అసదుద్దీన్ ముస్లింలను ఆ మాటలతోనే కవ్విస్తారు. ఇది మన భూమి, ఈ భూమికి మనమే ప్రభువులం, మన రాజ్యాన్ని లాగేసుకొన్నారు అని రెచ్చగొడ్తారు.

తెలంగాణలో దొరల ఆగడాలపై మా భూమి, దాసి, వీర తెలంగాణ, చిల్లర దేవుళ్లు వంటి సినిమాలు వచ్చాయి. శ్యాంబెనగల్ నిజాం కాలం నాటి తెలంగాణ ఇతివృత్తంతో అంకుర్, నిషాంత్, మండి వంటి సినిమాలు నిర్మించారు. ఇవన్నీ 40 ఏళ్ల క్రితం వచ్చిన సినిమాలు. వాస్తవ ఘటనల ఆధారంగా తీసినవి. ఈ తరం వారు వీటిని చూడలేదు. అవి చూస్తే నిజాం పాలన అండగా దొరలు పాల్పడిన అకృత్యాలు తెలుస్తాయి. ఇవన్నీ యూట్యూబ్‌లో అందుబాటులో ఉన్నాయి. చిత్రాల కంటే ఎక్కువ సంఖ్యలో నవలలు వచ్చాయి. గంగు, ప్రజల మనిషి, చిల్లర దేవుళ్లు, మోదుగు పూలు, జనపదం, తెలుగు గడ్డ, జైత్రయాత్ర వంటి అనేక నవలలు తెలంగాణ సాయుధ పోరాటం ఘటనలను, దానికి ముందు నాటి స్థితిని తెలియచేస్తాయి. ఒక నాటి తెలంగాణ స్థితిగతులను తెలుసుకోవాలనుకొనే వారు పైన పేర్కొన్న నవలలు చదవాలి. సినిమాలు చూడాలి. అప్పుడు అర్థమవుతుంది సంఘ్ పరివార్ 'రజాకార్' సినిమాను భారీ వ్యయంతో ఎందుకు నిర్మించిందో?

(రచయిత 'ప్రజాశక్తి' మాజీ సంపాదకులు)

విమర్శ

'అచ్ఛే దిన్' పదేళ్లలో ఆవిరైన సంతోషం

శారద


'వికసిత భారత్' అంటూ బిజెపి చేస్తున్న ప్రచార గాలి తీస్తూ రెండు నివేదికలు తాజాగా వెలువడ్డాయి. ఒకటి ప్రపంచ సంతోష సూచికలో మన దేశ స్థానం గత పది సంవత్సరాల్లో దిగజారింది తప్ప జనానికి అచ్ఛేదిన్ జాడలేదని స్పష్టం చేసింది. ఐక్యరాజ్య సమితి రూపొందిస్తున్నది గనుక సంతోష సూచికను మేం అంగీకరించం అని బిజెపి రలాయిస్తే కుదరదు. తలసరి జిడిపి, సామాజిక మద్దతు, ఆరోగ్యం, జీవన విధానాన్ని ఎంచుకొనే స్వేచ్ఛ, ఉదారత, ప్రభుత్వం, ప్రైవేటు రంగాలలో అవినీతిని జనం ఎలా చూస్తున్నారనే ప్రాతిపదికల మీద ప్రతి దేశం తెచ్చుకొనే మార్కులను బట్టి సూచికలను ప్రకటిస్తారు. ప్రతి ఏడాది సూచిక అంతకు ముందు రెండు సంవత్సరాల తీరుతెన్నుల ప్రాతిపదిన ఉంటుంది. కొన్ని సార్లు పరిగణనలోకి తీసుకొనే దేశాల సంఖ్యలో తేడాలు ఉండవచ్చు. అందువలన మార్కులను బట్టి దిగజారిందా మెరుగుపడిందా అన్నది కూడా చెప్పవచ్చు. మన ఇరుగు పొరుగు దేశాల వివరాలను చూద్దాం. 1.సూచిక, మార్కులు అంటే 2014-16 పంవత్సరాలకు సంబంధించి 2017వ సంవత్సర నివేదిక, 2 సూచిక, మార్కులు అంటే 2021-23కు సంబంధించి 2024 నివేదిక వివరాలని (పట్టిక) గమనించాలి.

నరేంద్ర మోడీ అధికారానికి వచ్చినపుడు ప్రపంచ జిడిపిలో పదవ స్థానంలో వున్నదానిని ఐదవ స్థానానికి చేర్చారని గొప్పలు చెప్పుకుంటారు. త్వరలో చైనాను అధిగమించి పోతామని అందుకే వికసిత భారత్ అని చెబుతున్నారు. గడచిన పదేళ్లలో చైనాకు పోటీగా దేశాన్ని నిలబెడతానని చెప్పిన మోడీ దానితో పోలిస్తే దేశాన్ని ఎక్కడ ఉంచారో పైన పేర్కొన్న సంతోష సూచికల్లోనే డొల్లతనం వెల్లడైంది. ఉన్నదాన్ని ఉన్నట్లుగా కూడా ఉంచటంలో విఫలమయ్యారు. పదేళ్ల క్రితం ప్రపంచ జిడిపిలో చైనా వాటా 13.1 శాతంగా ఉన్నదాన్ని 2023లో 17.7 శాతానికి పెంచు కోగా మన వాటా 2.6 నుంచి 3.73కు పెరిగింది. పాకిస్తాన్ జిడిపి 2014లో 271.4 బిలియన్ డాలర్ల నుంచి మధ్యలో ఒక ఏడాది 374.66 బి.డాలర్లకు పెరిగి 2023లో 340.64 బి.డాలర్ల వద్ద ఉంది. జిడిపి పెరిగినా సంతోష సూచిక పతనంలో మనకూ పాకిస్తాన్‌కూ తేడా ఏముంది? బిజెపి వారు చెబుతున్నట్లు మనకు అన్నీ ఉన్నా జనాలు ఎందుకు సంతోషంగా లేకపోతున్నారు?

నాటి బ్రిటీష్ వలస పాలనలో కంటే నేటి స్వతంత్ర పాలనలో ఆర్థిక అసమానతలు ఎక్కువగా పెరిగినట్లు తాజాగా ప్రపంచ అసమానతల ప్రయోగశాల (వరల్డ్ ఇనీక్వాలిటీ లాబ్) 2024 మన దేశం గురించి ప్రకటించిన విశ్లేషణలో పేర్కొన్నది. నాడు మన జనాన్ని విదేశీ దొరలు దోచుకుంటే నేడు స్వదేశీ దొరలు ఆపని చేస్తున్నారు. అనేక అంశాల మీద అందుబాటులో ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి ఆర్థికవేత్తలు నితిన్ కుమార్ భర్తీ, లూకాస్ ఛాన్సెల్, థామస్ పికెట్టీ, అన్‌మోల్ సోమాంచీ ఒక పత్రాన్ని రూపొందించారు. దానిలో పేర్కొన్న ప్రధాన అంశాలేమిటి?

> ద్రవ్యోల్బణానికి అనుగుణంగా దిగువ తరగతి జనాల రాబడి పెరగకపోతే వారి జీవితాలు అతలాకుతలం అవుతాయి. విద్య, వైద్య రంగాల నుంచి ప్రభుత్వాలు తప్పుకుంటూ ప్రయివేటు వారిని ప్రోత్సహిస్తున్నాయి. రుణగ్రస్తులు కావటానికి వీటి మీద పెట్టే ఖర్చు కూడా ఒక అంశంగా మారింది. జిడిపిలో విద్య మీద ఆరు శాతం ఖర్చు పెట్టాలన్నది లక్ష్యం. కానీ నరేంద్రమోడీ తొలి ఐదు సంవత్సరాలలో మూడు శాతానికి మించలేదు, ఏటేటా తగ్గుతున్నది. జిడిపిలో ఐదవ స్థానానికి దేశాన్ని చేర్చామని గొప్పలు చెప్పుకోవటం కాదు. మన కంటే ఎంతో తక్కువగా ఉన్న బ్రెజిల్ విద్యకు 6.1, వైద్యానికి 9.5 శాతం, రష్యా 4.7-5.3 చొప్పున దక్షిణాఫ్రికా 6.8-8.2 శాతాల చొప్పున కేటాయిస్తున్నాయి.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 1980 దశకం వరకు అసమానతలు తగ్గాయి. తరువాత ముఖ్యంగా 1990 దశకంలో సంస్కరణలు ప్రారంభించిన పదేళ్ల తరువాత విపరీతంగా పెరిగాయి. నరేంద్ర మోడీ ఏలుబడిలో అది మరింత ఎక్కువైంది. 1982 నాటికి దేశంలోని ఎగువ ఒక శాతం మంది రాబడి 6.1 శాతం, అది 2014-15 నుంచి 2022-23 వరకు పరిశీలించినపుడు 22.6 శాతం ఉంటే వారి దగ్గర పోగుబడిన సంపదలు 40.1 శాతంగా ఉన్నాయి. ఎగువ పది శాతం మంది వద్ద 2022 నాటికి దేశ సంపదల్లో 60 శాతం ఉన్నాయి. ఇలాంటి పరిస్థితి ప్రపంచంలో ఎక్కడా లేదు. అంతరాలు ఎక్కువగా ఉన్నట్లు భావిస్తున్న దక్షిణాఫ్రికా, బ్రెజిల్, అమెరికాలలో కూడా ఆదాయ రాబడి వాటా ఇంతగా లేదు. పన్నుల విధానం, ప్రపంచీకరణ దీనికి కారణం. ధనికులుగా ఉన్న 167 కుటుంబాల సంపదపై రెండు శాతం పన్ను విధిస్తే జాతీయ ఆదాయం 0.5 శాతం పెరుగుతుందని అంచనా వేశారంటే సంపద ఎలా గుట్టలుగా పడి ఉందో అర్థం చేసుకోవచ్చు. సక్రమంగా లేని సమాచారం మేరకే తాము అసమానతల గురించి చెబుతున్నామని, నాణ్యమైన, సమగ్ర సమాచారం ఉంటే అసమానతలు ఇంకా ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ధనికుల్లో ఉన్న ఎగువ తరగతిలో కూడా మిగతావారితో పోలిస్తే వారిలో 0.1 శాతం మంది పది శాతం రాబడిని పొందారు. ప్రస్తుతం రెండు భారత దేశాలు కనిపిస్తున్నాయని కొందరు చెప్పిన మాటలను నరేంద్ర మోడీ నిజం చేస్తున్నారు. అందుకే కార్పొరేట్ మీడియా, ధనికుల ప్రతినిధులు



మోడీని కోరుకుంటున్నారు.

నేటి పాలకులు అధిక జనాభా మన దేశానికి వరం అని ప్రపంచ పారిశ్రామిక కేంద్రంగా మారటానికి అవసరమైన చౌక శ్రామిక శక్తి అందుబాటులో ఉందని తమ జబ్బలను తామే చరుచుకుంటున్నారు. మరోవైపు గత పదేళ్లుగా కేంద్రంలో, వివిధ రాష్ట్రాలలో అధికారంలో ఉన్న కాషాయ దళాలు ముస్లిం జనాభా పెరిగి హిందువుల కంటే మెజారిటీగా మారనున్నదనే తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. అది నిజమా, సంతోషం ఆవిరి అవుతున్న స్థితిలో ఏ మతానికి చెందిన వారైనా ప్రతి కుటుంబమూ పరిమితం చేసుకొనేందుకు చూస్తున్నాయని ఐదవ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే వివరాలు వెల్లడిస్తున్నాయి. జనన-మరణాల రేటును ప్రాతిపదికగా తీసు కున్నపుడు జననాల రేటు 2.1గా ఉండాలని ఆ రంగ నిపు ణులు పేర్కొన్నారు. కానీ తాజా సర్వ ప్రకారం రెండు శాతమే ఉన్నందున రానున్న రోజుల్లో జనాభా తగ్గుతుంది తప్ప పెరగదని చెబుతున్నారు. జనాభాలో పదిహేనేళ్ల లోపు వారు 2015-16లో 28.6 శాతం ఉండగా 2019-21లో 26.5 శాతానికి తగ్గారు. అంటే కుటుంబాల్లో పిల్లల సంఖ్య తగ్గుతోంది. జమ్మూ-కాశ్మీరు జనాభాలో 68 శాతం ముస్లింలే ఉన్నారు. అక్కడ జననాల రేటు దేశ సగటు కంటే తక్కువగా 1.4 శాతమే ఉంది. దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న ముస్లిం జననాల సగటు కంటే కూడా ఇది తక్కువ. విద్య, ఉపాధి, వైద్య, ఆరోగ్య రంగాల్లో కేటాయింపులు ఎక్కువగా ఉండి జనాల పరిస్థితి మెరుగుపడితే కులం, మతంతో నిమిత్తం లేకుండా కుటుంబ నియంత్రణ ఎవరికి వారు పాటిస్తారన్నది అందరికీ తెలిసిన సత్యం.

దేశం పేరు	సూచిక	మార్కులు	సూచిక	మార్కులు
భారత్	118	4.407	126	4.054
చైనా	83	5.245	60	5.979
పాకిస్తాన్	92	5.132	108	4.657
నేపాల్	107	4.793	93	5.158
బంగ్లాదేశ్	110	4.643	129	3.886
శ్రీలంక	117	4.415	128	3.898

రెండు సంవత్సరాల క్రితం ఆక్స్‌ఫామ్ ఇండియా సంస్థ వెల్లడించిన విశ్లేషణ ప్రకారం కేవలం 98 మంది ధనికులైన భారతీయులు రూ.49.15 లక్షల కోట్ల సంపదలను అదుపు చేస్తుండగా పేదల్లోని 55.5 కోట్ల మంది దగ్గర అంత ఉందని పేర్కొన్నది. 2021లో ఒక వ్యక్తి జాతీయ ఆదాయ సగటు రూ.2,04,200గా లెక్కించగా దిగువ 50 శాతం మంది ఆదాయం రూ.53,610 ఉంది. ఎగువ పదిశాతం మంది జనాల సగటు రాబడి రూ.11,66,520గా ఉంది. కరోనా తరువాత పేదలలో 20 శాతం మంది రాబడి 2020-21లో 53 శాతం తగ్గగా ఇదే సమయంలో ఎగువ 20 శాతం మంది రాబడి 39 శాతం పెరిగింది. కరోనా కారణంగా ఆరు కోట్లుగా ఉన్న పేదలు 13.4 కోట్లకు పెరిగారు. వైద్య ఖర్చుల కారణంగా 2017లో 5.5 కోట్ల మంది పేదరికంలోకి దిగజారారు. ద్రవ్యోల్బణానికి అనుగుణంగా దిగువ తరగతి జనాల రాబడి పెరగకపోతే వారి జీవితాలు అతలాకుతలం అవుతాయి. విద్య, వైద్య రంగాల నుంచి ప్రభుత్వాలు తప్పుకుంటూ ప్రయివేటు వారిని ప్రోత్సహిస్తున్నాయి. రుణగ్రస్తులు కావటానికి వీటి మీద పెట్టే ఖర్చు కూడా ఒక అంశంగా మారింది. జిడిపిలో విద్య మీద ఆరు శాతం ఖర్చు పెట్టాలన్నది లక్ష్యం. కానీ నరేంద్రమోడీ తొలి ఐదు సంవత్సరాలలో మూడు శాతానికి మించలేదు, ఏటేటా తగ్గుతున్నది. జిడిపిలో ఐదవ స్థానానికి దేశాన్ని చేర్చామని గొప్పలు చెప్పుకోవటం కాదు. మన కంటే ఎంతో తక్కువగా ఉన్న బ్రెజిల్ విద్యకు 6.1, వైద్యానికి 9.5 శాతం, రష్యా 4.7-5.3 చొప్పున దక్షిణాఫ్రికా 6.8-8.2 శాతాల చొప్పున కేటాయిస్తున్నాయి. సంతోష సూచికలో సామాజిక రంగాల మీద పెట్టే ఖర్చును కూడా పరిగణనలోకి తీసుకుంటారని గమనించాలి. వాటి కేటాయింపులు సరిగా లేకపోతే, తగ్గుతుంటే సంతోషం ఆవిరి అవుతుంది. గడచిన పదేళ్లలో సూచికలో దిగజారటానికి కారణం ఇదే. ★

నానీలు

ఎన్నికల సిత్రాలు

ఎన్నికల వేళ
చిత్ర విచిత్రాలు
గెలుపు కోసం
గారడీ విద్యలు.

ఏ పెత్తు
ఎజెండాల జెండాలు
సందు గొందుల్లో
రంగు రంగుల తోరణాలు.

అక్కడక్కడా
ఇంద్రజాల పన్నాగాలు
కొన్ని చోట్ల
బుజ్జగింపు పర్వాలు.

చిరునవ్వుల
చిట్లింపుల ధోరణులు
వాగ్దానం
ఊహకందని మర్మాలు.

ఎన్నికల సిత్రాలు
వీధి ముచ్చట్లు
ఎటు చూసినా
ఓటు నోటు కేకలు.

పతాకాలతో
పథకాల రెపరెపలు
ప్రచారంతో
ఆశల కోటలు.

మాటలతో
నమ్మకాల ముసుగులు
నడకలతో
ఓదార్పు యాత్రలు.

నేనున్నాననే
భరోసాల మెరుపులు
ఎటు చూసినా
పైపై మెరుగులు.

ఎన్నికల కాలం
నడిసొచ్చే కుర్చీలు
అంతటా
పరిగెత్తే పార్టీలు.

\- నరెద్దుల రాజారెడ్డి

సెల్ : 9666016636

పామాయిల్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

- రూ.35 లక్షల ఆస్తి నష్టం

ప్రజాశక్తి - రాజానగరం (తూర్పు గోదావరి)

తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం చక్రద్వారబంధం గ్రామంలో సుమా రిఫైనరీస్‌లో బుధవారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. యాజమాన్యం వివరాల మేరకు.. రిఫైనరీలోని 40 టన్నుల సామర్థ్యం ఉన్న ముడి ఆయిల్ ట్యాంకుకు చేపట్టిన మరమ్మతుల్లో భాగంగా ట్యాంకుపైన వెల్డింగ్ చేస్తుండగా నిప్పురవ్వలు ట్యాంకులో పడ్డాయి. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది నాలుగు గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో 20 టన్నుల పామాయిల్ ముడి సరుకు అగ్నికి ఆహుతైంది. ముడి సరుకు విలువ సుమారు రూ. 22 లక్షలు ఉంటుందని అగ్నిమాపక అధికారులు తెలిపారు. రూ.13 లక్షల యంత్ర సామగ్రి కాలిపోయిందని, సిబ్బందికి ఎలాంటి ప్రమాదం జరగలేదని యాజమాన్యం తెలిపింది.


పామాయిల్ ఫ్యాక్టరీలో చెలరేగిన మంటలు

ఖాతాదారుల అనుమతి లేకుండానే సొమ్ము మాయం

- ప్రధాని బీమా పథకాల పేరిట బ్యాంకుల మాయాజాలం
- పలు చోట్ల అక్రమాలు...అవకతవకలు

న్యూఢిల్లీ : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రారంభించిన బీమా పథకాల పేరిట మీ బ్యాంక్ ఖాతాల నుండి మీ అనుమతి లేకుండానే సొమ్ము మాయం అవుతోందా? దేశంలోని అనేక మంది బ్యాంక్ ఖాతాదారుల నుండి ఇప్పుడు ఈ రకమైన ఫిర్యాదులు వస్తున్నాయి. మోడీ ప్రభుత్వ బీమా పథకాల పేరు చెప్పి తమ అనుమతి పొందకుండానే ఖాతాల నుండి సొమ్మును తీసేసుకుంటున్నారని వారు మండిపడుతున్నారు. దీంతో కొన్ని బ్యాంకులు వినియోగదారుల అనుమతి పొందిన తర్వాతే వారి ఖాతాల నుండి సొమ్మును డెబిట్ చేస్తున్నాయి.

నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన (పిఎంజెజెబివై), ప్రమాద బీమా పథకం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పిఎంఎస్‌బివై) పథకాలను ప్రవేశపెట్టింది. అయితే బ్యాంకులు తమ ఖాతాదారుల నుండి ముందస్తు అనుమతి తీసుకోకుండానే ఈ పథకాలకు వారి పేర్లను నమోదు చేశాయి. అప్పటి నుండి ప్రీమియం కోసం ఏటా కొంత మొత్తాన్ని వారి ఖాతాల నుండి తీసుకుంటున్నాయి. అటల్ పెన్షన్ యోజన (ఎపివై) పేరిట కేంద్రం తీసుకొచ్చిన మరో బీమా పథకంలోనూ ఇవే సమస్యలు ఎదురయ్యాయి. పేదలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రధాని మోడీ 2015 మేలో ఈ సంక్షేమ పథకాలను ప్రారంభించారు. పిఎంజెజెబివై పథకానికి ఏటా రూ.436, పిఎంఎస్‌బివైకి ఏటా రూ.20 ప్రీమియం వసూలు చేస్తున్నారు. ఈ మొత్తం వినియోగదారుల బ్యాంక్ ఖాతాల నుండి దానంతట అదే డెబిట్ అవుతోంది.

పిఎంజెజెబివై పథకంలో పాలసీదారులు ఏ కారణం చేతనైనా చనిపోతే అతని నామినీకి రెండు లక్షల రూపాయలు అందజేస్తారు. పిఎంఎస్‌బివై కింద పాలసీదారుడు ప్రమాదంలో చనిపోతే రెండు లక్షల రూపాయలు, తీవ్రంగా గాయపడితే లక్ష రూపాయలు ఇస్తారు. ఎపివై పథకం కింద 60 సంవత్సరాలు దాటిన పాలసీదారుకు నెలవారీగా ఐదు వేల రూపాయల పెన్షన్ అందిస్తారు.

అయితే పాలసీదారులు లేదా ఖాతాదారుల అంగీకారం లేకుండానే బ్యాంక్ సిబ్బంది ఆయా బీమా పథకాలను క్రియాశీలకం చేసేందుకు బోగస్ నామినీల పేర్లను చేరుస్తున్నారని, తప్పుడు సమాచారాన్ని నమోదు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ ఒత్తిడిని తట్టుకునేందుకే బ్యాంకులు ఇలాంటి తప్పుడు పద్ధతులు అనుసరిస్తున్నాయని తెలుస్తోంది. 'బీమా పథకాలలో తమ పేర్లు చేర్చినట్లు, ఖాతాల నుండి ప్రీమియం సొమ్ము డెబిట్ అవుతున్నట్లు చాలా మంది బ్యాంక్ ఖాతాదారులకు తెలియడం లేదు. దీనివల్ల పాలసీదారుడు చనిపోతే వారి కుటుంబసభ్యులు ఆర్థిక ప్రయోజనం పొందే అవకాశం లేకుండా పోతోంది' అని ఆర్టికల్-14.కామ్ తెలిపింది. ఈ తరహా అక్రమాలు సంస్థాగతమై పోయాయి. ప్రాంతీయ, జోనల్, కేంద్ర కార్యాలయాలలో ఇవి సర్వసాధారణమయ్యాయి. అంతేకాదు...అవకతవకలకు పాల్పడాలంటూ అవి బ్రాంచ్ కార్యాలయాలకు హితబోధ కూడా చేస్తున్నాయి.

ఖాతాదారులను ఒకేసారి పెద్ద సంఖ్యలో బీమా పథకాల్లో చేర్చడానికి బ్యాంకులు అడ్డదారులు తొక్కుతున్నాయి. ఇందుకోసం 'బల్క్ యాక్టివేషన్' అనే విధానాన్ని అమలు చేస్తున్నాయి. దీనికింద బ్యాంకులు ఒకేసారి వినియోగదారుల వివరాలను బీమా యాక్టివేషన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయవచ్చు. వాటిని ఆమోదించవచ్చు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి బ్యాంకులు ఇలాంటి అక్రమ పద్ధతులను అనుసరిస్తున్నాయి. దేశంలోని అతి పెద్ద బ్యాంక్ అయిన ఎస్‌బిఐ, రెండో అతి పెద్ద బ్యాంక్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా లక్ష్యాలను చేరుకోవడానికి బల్క్ యాక్టివేషన్ విధానాన్ని అమలు చేస్తున్నాయి.

పురందేశ్వరి ఇంట్లో కూటమి నేతల భేటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి-జనసేన-బిజెపి కూటమి నేతలు బుధవారం సమావేశమయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి నివాసంలో బుధవారం ఈ భేటీ జరిగింది. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు, జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, పురందేశ్వరితోపాటు పలువురు బిజెపి నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. బిజెపి పోటీ చేసే 10 స్థానాలను బుధవారం ప్రకటించిన విషయం తెలిసిందే. టిడిపి చీపురుపల్లి, పాడేరు, భీమిలి, దర్శి, రాజంపేట, ఆలూరు, అనంతపురం, గుంతకల్లు నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. జనసేన పాలకొల్లు, విశాఖ దక్షిణ, అవనిగడ్డ నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

తాడి గ్రామాన్ని తరలించకపోతే ఎన్నికలను బహిష్కరిస్తాం

ప్రజాశక్తి- పరవాడ (అనకాపల్లి జిల్లా)

ఫార్మా పరిశ్రమల కాలుష్యంతో విలవిల్లాడుతున్న అనకాపల్లి మండలం తాడి గ్రామాన్ని తరలించాలని, లేనిపక్షంలో రానున్న సార్వత్రిక ఎన్నికలను బహిష్కరిస్తామని ఆ గ్రామస్తులు ముక్తకంఠంతో తెలిపారు. బుధవారం తాడి గ్రామంలో మీడియాతో గ్రామస్తులు మాట్లాడుతూ 17 ఏళ్లగా తాము పోరాడుతున్నా కాంగ్రెస్, టిడిపి, వైసిపి ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ఫార్మా సిటీ నిర్మాణానికి ముందే గ్రామాన్ని తరలిస్తామని ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదని తెలిపారు. గ్రామాన్ని తరలించడానికి రాంకీ ఛైర్మన్ అయోధ్య రామిరెడ్డి రూ.56 కోట్లు రిలీజ్ చేస్తున్నట్లు చెక్కును కూడా గ్రామస్తులకు చూపించారని, అయినా నాటి నుంచి నేటివరకు గ్రామం తరలింపునకు నోచుకోలేదన్నారు. వెంటనే గ్రామాన్ని తరలించి తమకు న్యాయం చేయాలని కోరారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా టిడిపి

- నారా భువనేశ్వరి

ప్రజాశక్తి - పశ్చిమగోదావరి యంత్రాంగం

కార్యకర్తల కుటుంబాలకు టిడిపి అండగా ఉంటుందని ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి భరోసానిచ్చారు. 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా ఆమె బుధవారం ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని పోలవరం, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు నియోజకవర్గాల్లో పర్యటించారు. తొలుత పోలవరం నియోజకవర్గం టి.నర్సాపురం మండలంలోని మక్కినవారిగూడెంలో టిడిపి కార్యకర్త అబ్బదాసరి కృష్ణ కుటుంబ సభ్యులను, తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి గ్రామంలో తాడేపల్లి శేఖర్ కుటుంబాన్ని,పెంటపాడు మండలం పడమరవిప్పర్రులో టిడిపి కార్యకర్త కోడే అప్పారావు కుటుంబాన్ని పరామర్శించారు. ఉంగుటూరు నియోజకవర్గంలో మండల కేంద్రమైన నిడమర్రులో టిడిపి కార్యకర్త గొర్రెల సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించి భరోసా నిచ్చారు. ఆయా చోట్ల భువనేశ్వరి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని విమర్శించారు.

నిరుద్యోగమే ప్రధాన సమస్య

- ఓటర్లపై ప్రభావం చూపే అంశం ఇదే
- తర్వాతి స్థానంలో ద్రవ్యోల్బణం
- ఉద్యోగ కల్పనలో మోడీ విఫలం
- లోక్‌నీతి-సిఎస్‌డిసి సర్వేలో రాజధాని ఓటర్ల మనోగతం



న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ, ఇతర బిజెపి నేతలు ప్రధానంగా పేదలు, యువత, మహిళలు, రైతులను దృష్టిలో పెట్టుకొని హామీల వరద పారిస్తున్నారు. ఈ నాలుగు సెక్షన్లే ప్రధానమంటూ ఓటర్లను నమ్మించేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా యువ ఓట్లపై కన్నేసి, ప్రధాని 110వ 'మన్ కీ బాత్'లోనూ హితబోధ చేశారు.

బిజెపి అజెండా నిజంగానే యువత ముఖ్యంగా నిరుద్యోగుల ఆందోళనను పరిగణనలోకి తీసుకున్నదా? లోక్‌నీతి– సిఎస్‌డిసి ఈ నెల మొదటి వారంలో నిర్వహించిన సర్వే అందించిన వివరాలను పరిశీలిస్తే దేశ రాజధాని ఢిల్లీ ఓటర్ల నాడి తెలుస్తోంది. ఢిల్లీలోని 611 మంది విద్యార్థులను ప్రశ్నించి వారి నుండి సమాచారాన్ని రాబట్టారు.

ఉద్యోగం సంపాదించడం కష్టమే

ఇటీవలి కాలంలో ఉద్యోగావకాశాలు పరిమితమైపోయాయని యువత అభిప్రాయపడింది. గత రెండేళ్లలో ఉద్యోగం సంపాదించడం కష్టమైందని 55% మంది అభిప్రాయపడగా, బాగా కష్టమైపోయిందని 25% మంది చెప్పారు. ఉద్యోగం సులభంగానే దొరుకుతోందని 16% మంది, చాలా తేలికగా దొరుకుతోందని 3% మంది అన్నారు. దేశం ఆర్థికాభివృద్ధి సాధిస్తోందని పాలకులు గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ ఉద్యోగ కల్పన అనేది అతి పెద్ద సవాలుగా మారింది. చాలా మంది యువతీ యువకులు ఉద్యోగావకాశాలపై ఆందోళన వ్యక్తం చేశారు. తమ విద్యార్హతకు తగిన ఉద్యోగాలు లభించడం లేదన్న బాధ వారిలో వ్యక్తమవుతోంది.

ప్రభుత్వోద్యోగమే బెటర్

విద్యార్హతలకు తగిన ఉద్యోగం లభిస్తుందని 24% మంది మాత్రమే ఆశాభావంతో ఉన్నారు. ఆ అవకాశం కొంత వరకూ ఉన్నదని 49% మంది అంటే, పెద్దగా లేదని 16% మంది చెప్పారు. 10% మంది మాత్రం తమ చదువుకు, దొరికే ఉద్యోగానికి సంబంధమే ఉండదని కుండబద్దలు కొట్టారు. భద్రతతో కూడిన స్థిరమైన ఉద్యోగాలు కావాలని యువత కోరుకుంటోంది. ప్రతి ఐదుగురిలో ముగ్గురు ప్రభుత్వోద్యోగాన్ని ఆశిస్తున్నారు.

ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి చేరాలి

ఉద్యోగాలు కోరుకునే స్థితి నుండి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువతను తీసికెళ్లాలని, అప్పుడే ఆర్థికాభివృద్ధి సాధ్యపడుతుందని బిజెపి అంటోంది. నిరుద్యోగ యువతలో 47% మంది ఉద్యోగాల సృష్టికర్తలు కావాలని, 27% మంది ఉద్యోగాలు చేసేందుకే ఇష్టపడుతున్నారు. ఉద్యోగాలు ఇవ్వడానికి అవసరమైన వనరులు లేవని 12% మంది స్పష్టం చేశారు. ప్రతి ఐదుగురిలో ముగ్గురు ఉద్యోగాలు ఇవ్వడాన్నే ఇష్టపడతామని చెప్పారు. మహిళల్లో మాత్రం అలా చెబుతున్న వారి సంఖ్య తక్కువగానే ఉంది. ప్రతి ఐదుగురిలో ఇద్దరు మాత్రమే తాము ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి చేరాలని కోరుకుంటున్నారు. ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలని కామర్స్ విద్యార్థులు ఎక్కువగా (54%) ఆశిస్తున్నారు. సైన్స్ (48%), ఆర్ట్స్ (39%) విద్యార్థులు ఆ తర్వాతి స్థానాల్లో నిలిచారు.

మోడీ సర్కారు వైఫల్యం

ఉద్యోగాలు ఎవరు కల్పించాలని అడిగిన ప్రశ్నకు మెజారిటీ విద్యార్థులు, యువత ప్రభుత్వమేనని సమాధానం చెప్పారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమే ఉద్యోగాలు ఇవ్వాలని 30% మంది అంటే ప్రతి పది మందిలో ముగ్గురు చెప్పారు. అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలోని ఢిల్లీ ప్రభుత్వానిదే ఆ బాధ్యత అని 14% మంది తెలిపారు. ఉద్యోగాలు ఇవ్వాల్సింది ప్రభుత్వాలు కాదని, ప్రజలేనని 35% మంది అభిప్రాయపడ్డారు. ఉద్యోగ కల్పనలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని 16% మంది స్పష్టం చేశారు. మోడీ ప్రభుత్వం ప్రయత్నించినా, విఫలమైందని 55% మంది చెప్పారు. ఉద్యోగ కల్పనలో కేంద్రం విజయవంతమైందని కేవలం 25% మంది మాత్రమే తెలిపారు.

ఓటింగ్‌పై ప్రభావం చూపేవి ఇవే

నిరుద్యోగం, ద్రవ్యోల్బణం ప్రధాన సమస్యలుగా ఉన్నాయని రాజధానిలోని యువ ఓటర్లు తెలియజేశారు. తమ ఓటింగ్ నిర్ణయంపై ఈ అంశాలు ప్రభావం చూపుతాయని ప్రతి ఐదుగురిలో నలుగురు చెప్పారు. ఈ రెండింటిలోనూ నిరుద్యోగ సమస్యనే వారు ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. ఓటింగ్ నిర్ణయంపై నిరుద్యోగం ప్రభావం చూపుతుందని 41% మంది, ద్రవ్యోల్బణం ప్రభావం చూపుతుందని 23% మంది చెప్పారు. నరేంద్ర మోడీ నాయకత్వం ప్రభావం 12% మాత్రమేనని యువత తెలిపారు. తమ ఓటింగ్‌పై అవినీతి ప్రభావం చూపుతుందని 9% మంది, రామమందిరం ప్రభావం చూపుతుందని 5% మంది, మతపరమైన గుర్తింపు ప్రభావం చూపతుందని 2% మంది అన్నారు. ప్రభుత్వ పథకాల లబ్దిదారుల ప్రభావం కేవలం ఒక శాతం మాత్రమేనని చెప్పారు. సర్వే వివరాలను విశ్లేషిస్తే నిరుద్యోగం ప్రధాన సమస్యగా ఉన్నదని అర్థమవుతోంది.

జాతీయస్థాయి పోటీలకు ధర్మవరం క్రీడాకారులు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ ప్రాపబుల్స్ జట్లకు ధర్మవరం బాల బాలికలు ఎంపికైనట్లు ధర్మాంభ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శెట్టిపి జయ చంద్ర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయస్థాయిలో ఏప్రిల్ 9వ తేదీ నుండి 15వ తేదీ వరకు పాండిచ్చేరి రాష్ట్రంలో జరిగే 38వ యూత్ నేషనల్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ బాల బాలికల జట్ల ఎంపికకు మార్చి 28 నుండి ఏప్రిల్ ఏడవ తేదీ వరకు చిత్తూరులో కోచింగ్‌క్యాంప్ జరుగుతుందన్నారు.కోచింగ్ క్యాంపునకు ధర్మవరం పట్టణానికి చెందిన బాలికల విభాగంలో సల్మా, కిరణ్మయి, బాలుర విభాగంలో విజయ్ ఎంపిక అయ్యారని అన్నారు. ఎంపికైన బాలబాలికలను అసోసియేషన్ అధ్యక్షుడు మేడాపురం రామిరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, వాయల్పాడు హీదాయత్తుల్ల ,కోచ్ సంజయ్, అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

ఎలుగు సంచారం

ప్రజాశకి- పలాస

శ్రీకాకుళం జిల్లా ఉద్దాన ప్రాంతం జీడి తోటల్లో ఎలుగు సంచారం చేయడంతో ఉద్దాన ప్రాంత ప్రజలతో పాటు జీడి రైతులు భయాందోళన చెందుతున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా కంటిపై కునుకులేకుండా చేస్తున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. ఇటీవల వజ్రపుకొత్తూరు మండలం అనకాపల్లిలో ఇద్దరు రైతులు ఎలుగు దాడిలో మృతి చెంది... వారం రోజులు గడపకు ముందే మండలంలోని మామిడిపల్లి జీడి తోటలో ఎలుగు సంచరిస్తుంది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. ప్రస్తుతం జీడి తోటలో ఉన్న అమ్మవారి ఆలయం వద్ద ఎలుగు సేద తీరుతుంది.

వామ్మో..అంత ఖర్చా..!

- ఎన్నికల ఖర్చుపై అభ్యర్థుల్లో ఆందోళన
- రోజుకు ప్రచార ఖర్చు రూ.ఆరు లక్షలకుపైనేనంటూ గుబులు
- ప్రచారానికే దాదాపు రూ.నాలుగు కోట్లు అంటూ లెక్కలు
- గత ఎన్నికల కంటే రూ.10 కోట్లు అదనపు ఖర్చంటూ ఆవేదన

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఎన్నికల ఖర్చుపై అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. పోలింగ్‌కు సమయం ఎక్కువగా ఉండటంతో ఎన్నికల ప్రచారానికే భారీగా ఖర్చు పెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. దీంతో ఖర్చును ఎలా తగ్గించుకోవాలో తెలీక అభ్యర్థులంతా తలలు పట్టుకుంటున్నారు. ఈ నెల 16న ఎన్నికల షెడ్యూల్ వచ్చింది. నాలుగో విడతలో రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. దీంతో ఎన్నికల నోటిఫికేషన్ ఏప్రిల్ 18న విడుదల కానుంది. మే 13న పోలింగ్ జరగనుంది. గతంలో రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు తొలి విడతలోనే జరిగేవి. మార్చి పదో తేదీకి అటుఇటుగా షెడ్యూల్ విడుదలవ్వగా ఏప్రిల్ 16వ తేదీలోపు ఎన్నికల ప్రక్రియ ముగిసేది. గత ఎన్నికలతో పోల్చుకుంటే దాదాపు నెల రోజులు ఎన్నికల ప్రక్రియ వెనక్కి వెళ్లింది. చాలామంది అభ్యర్థులు ఎన్నికల షెడ్యూల్ రాకుండానే ప్రచారం ప్రారంభించారు. షెడ్యూల్ వచ్చిన తర్వాత రెండు నెలల వ్యవధి రావడంతో భారీగా ఖర్చయ్యే పరిస్థితి ఏర్పడటంతో అంతా విలవిల్లాడుతున్నారు. పశ్చిమగోదావరిలో 14 అసెంబ్లీ స్థానాలు, రెండు లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. అభ్యర్థులంతా ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తక్కువగా లెక్కించినా ప్రచార ఖర్చు రోజుకు రూ.ఐదు నుంచి రూ.ఆరు లక్షలు వరకూ అవుతున్నట్లు అభ్యర్థులు లెక్కలు చెబుతున్నారు. భోజనాలు, మద్యం, డీజిల్ ఇతర ఖర్చులు భారీగా అవుతున్నట్లు చెబుతున్నారు. షెడ్యూల్ విడుదలైన తర్వాత పోలింగ్ సమయానికి దాదాపు రెండు నెలలు వ్యవధి రావడంతో ప్రచార ఖర్చు నిమిత్తమే దాదాపు రూ.నాలుగు కోట్లు కానున్నట్లు అభ్యర్థులు మదనపడుతున్నారు. గత ఎన్నికల కంటే ప్రచార ఖర్చు నిమిత్తమే రూ.రెండు కోట్లుపైనే అదనంగా వెచ్చించాల్సి వస్తుందని నలిగిపోతున్నారు. ఈ ఖర్చు కాకుండా ఎన్నికల ముందు నగదు పంపిణీ, తాయిలాలకు అయ్యే ఖర్చుపై లెక్కలు వేసుకుంటూ అభ్యర్థులు అదిరిపడుతున్నారు. ఒక్కో నియోజకవర్గంలో లక్షన్నర నుంచి రెండు లక్షల వరకూ ఓటర్లున్నారు. ఓటుకు రూ.వెయ్యి పంపిణీ చేస్తే రూ.20 కోట్లు, రూ.రెండు వేలు పంపిణీ చేస్తే రూ.40 కోట్లు అవుతుందని, తక్కువగా లెక్కించినా ప్రధాన పార్టీలకు చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులు రూ.50 కోట్లకుపైగా ఖర్చు చేయాల్సి ఉంటుందని గుబులు చెందుతున్నారు. టికెట్ రాకపోతే ఒక బాధ, వస్తే ఇంకోబాధ అంటూ అభ్యర్థులు తీవ్ర ఆవేదనకు గురువుతున్నారు. ఖర్చును తగ్గించుకునేందుకు పలువురు అభ్యర్థులు ప్రచార షెడ్యూల్‌లో విరామం ప్రకటిస్తున్న పరిస్థితి ఉంది. ఇతర పనుల పేరుతో ప్రచారానికి బ్రేక్ ఇస్తూ ఖర్చు తగ్గించుకునే ప్రణాళికతో ముందుకెళ్తున్నారని స్పష్టమవుతోంది.



అసంతృప్తులను బుజ్జగించేందుకు నజరానాలు..!

టిడిపి, జనసేన పొత్తుతో ఎన్నికల బరిలో నిలిచాయి. దీంతో అత్యధిక నియోజకవర్గాల్లో టికెట్ ఆశించి భంగపడిన అభ్యర్థులతోపాటు ముఖ్యమైన నాయకులు సైతం తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దీంతో టికెట్ వచ్చిన అభ్యర్థులు ఆయా పార్టీల్లోని అభ్యర్థులను, కేడర్‌ను కలుపుకుని ముందుకెళ్లేందుకు నానా తంటాలు పడుతున్నారు. గతంలో టికెట్ ఆశించిన అభ్యర్థికి, ఇతర నాయకులకు సైతం భారీగా నజరానా ముట్టచెబితే తప్ప వెనక్కి తగ్గడం లేదని సమాచారం. దీంతో టిడిపి, జనసేనలోని అభ్యర్థులకు ఈ ఖర్చు మరింత అదనపు భారంగా మారినట్లు చర్చ నడుస్తోంది.

2 నుంచి 'ఫ్రమ్‌ది డెస్క్ ఆఫ్‌ది ప్రిన్సిపల్ సెక్రటరీ'

- పాఠశాల విద్య ముఖ్యకార్యదర్శి ప్రవీణ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యార్థుల్లో ప్రతిరోజూ చదువుకునే అలవాటు పెంపొందించడం, విద్యలో వారి సామర్థ్యం, ప్రగతి గురించి తల్లిదండ్రులకు తెలపడం, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్‌లు, ట్యాబ్‌లు, స్మార్ట్ టివిల వినియోగం, పనితీరు లక్ష్యంగా 'ఫ్రమ్‌ది డెస్క్ ఆఫ్‌ది ప్రిన్సిపల్ సెక్రటరీ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. ఏప్రిల్ రెండు నుంచి కొత్త తరహాలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం పూర్తి సంభాషాత్మకంగా ఉంటుందని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నుంచి పాఠశాల స్థాయి వరకు బోధన, బోధనేతర సిబ్బంది తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. పాఠశాలల్లో ఏర్పాటుచేసిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్‌లు, స్మార్ట్ టివిల ద్వారా వివిధ తరగతుల విద్యార్థులతో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించాలని వెల్లడించారు. కార్యక్రమం అనంతరం ప్రశ్నలు అడిగేందుకు వీలుగా ఫోన్ అందుబాటులో ఉంటుందన్నారు. వాట్సాప్ ద్వారా ప్రశ్నలు పంపేందుకు విద్యాశాఖ బోధన, బోధనేతర సిబ్బందికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఏప్రిల్ నుంచి 1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు తుది పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సిలబస్ పూర్తి, విద్యార్థుల నోట్స్‌లను సరిచేయడం వంటి అంశాలు పరిశీలిస్తామన్నారు. ఏప్రిల్ 23వ తేదీతో పరీక్షలు పూర్తవుతాయని, అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి రిపోర్ట్ కార్డులను అందించాలని తెలిపారు. విద్యాశాఖ ఛానెల్, ఐఎఫ్‌పిలు, స్మార్ట్ టివిల ద్వారా ప్రత్యక్షంగా వారితో చర్చిస్తామన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో అవగాహన పెంచేందుకు యునైటెడ్ స్టేట్స్‌లోని ప్రిన్సటన్‌లో వారం రోజులపాటు జరిగే కార్యక్రమం కోసం ప్రత్యేకంగా గుర్తించిన ప్రాథమిక, ఉన్నత పాఠశాలల నుంచి జిల్లాకు ఇద్దరు చొప్పున టోఫెల్ ఉపాధ్యాయులను ఎంపిక చేస్తామన్నారు.

నీటి కష్టాలు..

- ముకుందాపురంలో వారం రోజులుగా నిలిచిన సరఫరా
- ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టని అధికారులు
- కిలో మీటర్ల దూరం వెళ్లి నీరు తెచ్చుకుంటున్న ప్రజలు

ప్రజాశక్తి - రుద్రవరం (నంద్యాల జిల్లా)

వేసవిలో తాగునీటికి ఇబ్బంది రాకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రజల దాహార్తిని తీర్చేందుకు అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. అయితే పంచాయతీ అధికారులు ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి కష్టాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. రుద్రవరం మండలం ముకుందాపురం గ్రామంలో ప్రజలు గుక్కెడు నీళ్ల కోసం కిలో మీటర్లు దూరం వెళ్లి పంట పొలాల్లో ఉన్న బోరు బావుల నుండి బిందెలతో నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితులు నెలకొంది. నంద్యాల జిల్లా రుద్రవరం మండలం ముకుందాపురం గ్రామంలో దాదాపు 200 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఈ కుటుంబాలకు తాగునీటి సౌకర్యం కోసం రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకును ఏర్పాటు చేసి అధికారులు నీటి సరఫరా చేస్తున్నారు. అయితే గత వారం రోజుల నుంచి రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకుకు నీరు అందడం లేదు. రక్షిత మంచినీటి ట్యాంకు కోసం వేసిన బోరులో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో తాగునీరు ట్యాంకుకు సరఫరా కావడం లేదు. ఫలితంగా గ్రామంలో తాగునీటి కష్టాలు నెలకొన్నాయి. గ్రామంలో ఎక్కడా తాగునీటి సరఫరా లేకపోవడంతో గ్రామస్తులు పంట పొలాల్లో ఉన్న వ్యవసాయ బోరు బావుల దగ్గరకు ట్రాక్టర్లు, మోటార్ సైకిళ్ళు, తోపుడు బండ్లపై వెళ్లి బిందెలతో నీటిని తెచ్చుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. పంట పొలాల్లో కూడా విద్యుత్ సరఫరా ఉన్న సమయంలో మాత్రమే నీళ్లు తెచ్చుకోవడానికి వీలవుతుంది. విద్యుత్ సరఫరా లేకపోతే వ్యవసాయ బోర్ల వద్ద కూడా నీటి కోసం పడిగాపులు కాయాల్సిందే. నీళ్లు తెచ్చుకోవడానికి విద్యుత్ లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామానికి చెందిన లక్ష్మయ్య, రవి, ప్రసాద్, కార్తీక్, వంశీ, జానీ, మరియమ్మ, లక్ష్మీదేవి తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు తాగునీటి కోసం ప్రజలు కష్టాలు పడుతున్నా సమస్య పరిష్కారం కోసం అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు.

అంగన్‌వాడీ సెంటర్లలో ఒంటిపూట బడులు నిర్వహించాలి

- స్త్రీ, శిశు సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎండల తీవ్రత వల్ల అంగన్‌వాడీ సెంటర్లకు వస్తున్న ప్రీ స్కూలు పిల్లలు, గర్భిణులు, బాలింతలు, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పేర్కొంది. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీ సెంటర్లలో ఒంటిపూట బడులు నిర్వహించాలని స్త్రీ, శిశు సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి బేబీరాణి, కె సుబ్బరావమ్మ బుధవారం లేఖ రాశారు. మినీ వర్కర్లకు వేసవి సెలవులివ్వాలని, సమ్మె ఒప్పందంలో అంగీకరించిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ, మట్టి ఖర్చులకు సంబంధించిన జిఓలు ఇవ్వాలని లేఖలో ప్రభుత్వాన్ని కోరారు. సర్వీసులో ఉండి మరణించిన అంగన్‌వాడీలకు మట్టి ఖర్చులు, బీమా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగానికి సంబంధించి జిఓ ఇవ్వాలని, అదే విధంగా జిఓ నెంబరు 47ను మార్పు చేయాలని కోరారు. అంగన్‌వాడీలకు రిటైర్‌మెంటు బెనిఫిట్ కింద మొదటి వర్కర్‌కు రూ.50 వేల నుంచి రూ.లక్షకు, హెల్పర్‌కు రూ.20 వేల నుంచి రూ.40 వేలకు పెంచుతూ జిఓ నెంబరు 47 ఇచ్చారని, అయితే దీనిని మార్పు చేస్తూ మినిట్స్ కాపీలో అంగీకరించిన విధంగా వర్కర్‌కు రూ.1.20 లక్షలు, హెల్పర్‌కు రూ.60 వేలు ఇచ్చే విధంగా జిఓను మార్పు చేయాలని కోరారు. అంగన్‌వాడీ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం విడుదల చేసిన జిఓ నెంబరు 10ని మార్పు చేస్తూ ప్రతి జోన్ నుంచి ఒక వర్కర్, ఒక హెల్పర్, మినీ వర్కర్‌ను కమిటీలోకి తీసుకోవాలని యూనియన్ నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నాటకరంగం భావితరాల వారసత్వం

- నంది అవార్డుగ్రహీత మహమ్మద్ మియా

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్

నాటకరంగం భావితరాలకు వారసత్వ సంపద కావాలని, నాటకరంగానికి పునరుజ్జీవనం కలిగించాల్సింది ప్రభుత్వాలేనని నంది అవార్డుగ్రహీత మహమ్మద్‌మియా అన్నారు. కర్నూలు లలితకళాసమితిలో బుధవారం రాత్రి ప్రపంచనాటకరంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజాశక్తితో మాట్లాడారు. ఆధునిక సమాజం ఆవిర్భవించినప్పటికీ నాటకాలకు ఆదరణ తగ్గలేదని గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ నాటకాలు ఉత్సవాలకు, జాతరల్లలో వేస్తున్నారన్నారు. షార్ట్ ఫిల్మ్‌లు రాజ్యమేలుతున్న ప్రస్తుతకాలంలోనూ నాటకాలకు యువతీయువకులు ఆకర్షితులౌతున్నారన్నారు. వయసు పైబడిన నాటకరంగ కళాకారులందరికీ ప్రభుత్వం పెన్షన్‌తో సరిపెట్టకుండా ఆరోగ్యకార్డులు మంజూరు చేయాలని, ఇళ్లులేని కళాకారులకు స్థలమూ, సొంత ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. నాటకమంటే పౌరాణిక, సాంఘిక, ఇతిహాస కథల సమాహారమని అందులోని ఆధ్యాత్మికకోణాల్లోని సామాజికస్పృహ, నైతికత దాగివుంటుందన్నారు. ఇప్పటివరకు తనజీవితంలో మూడుదశాబ్దాల నాటకప్రయాణమని ప్రేక్షకుల ఆదరాభిమానాలే కారణమన్నారు.

నాడు శత్రువులు.. నేడు మిత్రులు

ప్రజాశక్తి-సాలూరు

రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరనేది ఒక నానుడి. అది అక్షరాలా నిజమని తేలింది. ఒకసారి ఎన్నికల్లో ప్రత్యర్థులుగా పోటీ చేసిన నాయకులు తర్వాత ఎన్నికల్లో ఒకే పార్టీలో కలిసి పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పుడదే జరుగబోతోంది. 2014 ఎన్నికల్లో అరకు ఎంపి అభ్యర్థులుగా వైసిపి నుంచి కొత్తపల్లి గీత, టిడిపి తరపున గుమ్మడి సంధ్యారాణి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో గీత విజయం సాధించారు. తర్వాత కొత్తపల్లి గీత ఎస్‌టి కాదని సంధ్యారాణి కేసు వేశారు. వైసిపి ఎంపిగా విజయం సాధించిన తర్వాత కొన్నాళ్లకు గీత అధికారంలోకి వచ్చిన టిడిపికి అనుకూలంగా పని చేయడం ప్రారంభించారు. ఆ పరిస్థితుల్లో గీతపై వేసిన కేసుని సంధ్యారాణి ఉపసంహరించుకున్నారు. పదేళ్ల తర్వాత మళ్లీ ఇద్దరూ కలిసి పని చేయాల్సిన సందర్భం వచ్చింది. అప్పుడు ప్రత్యర్థులుగా పోటీ పడిన గీత, సంధ్యారాణి ఇప్పుడు మిత్రులుగా కలిసి పని చేయాల్సిన అవసరం ఏర్పడింది. టిడిపి, జనసేన, బిజెపితో పొత్తులో భాగంగా నియోజకవర్గంలో బిజెపి ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీత గెలుపు కోసం టిడిపి సాలూరు ఎమ్మెల్యే అభ్యర్థి సంధ్యారాణి పని చేయాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ఇటీవల బిజెపి అరకు ఎంపి అభ్యర్థిగా కొత్తపల్లి గీతని ఖరారు చేసింది. మరోవైపు పదేళ్ల నాటి శత్రుత్వం ఇప్పుడు కూడా వారిద్దరి మధ్య ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. గీతపై కుల వివాదం వెంటాడుతున్నా బిజెపి ఆమె పేరునే ప్రకటించింది. గీతని ఎంపి అభ్యర్థి చేయొద్దని టిడిపి సాలూరు ఎమ్మెల్యే అభ్యర్థి సంధ్యారాణి సోషల్ మీడియాలో అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో గీత విజయం కోసం సంధ్యారాణి ఏ మేరకు కృషి చేస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది.

శివసేన తొలి జాబితా విడుదల

ముంబయి : లోక్‌సభ ఎన్నికల కోసం ఉద్ధవ్‌థాకరే గ్రూపునకు చెందిన శివసేన బుధవారం తొలి జాబితా విడుదల చేసింది. శివసేన (యుబిటి) 17 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. వీరిలో ఇద్దరు కేంద్ర మాజీ మంత్రులు అనంత్ గీతే, అరవింద్ సావంత్‌లకు స్థానం కల్పించింది. రాయ్‌గఢ్ స్థానం నుండి అనంత్, దక్షిణ ముంబయి నుండి సావంత్‌లు పోటీ చేయనున్నారు. పార్టీ సీనియర్ నేత, ఎంపి అనిల్ దేశాయ్ ముంబయి సౌత్ సెంట్రల్ స్థానం నుండి పోటీ చేస్తారని పార్టీ నేత సంజయ్ రౌత్ ప్రకటించారు.

మహారాష్ట్రలో మొత్తం 48 లోక్‌సభ స్థానాలున్నాయి. వీటిలో 44 స్థానాలకు మహా వికాస్ అఘాడీ (ఎంవిఎ)లోని పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు జరిగింది. ఒప్పందంలో భాగంగా శివసేన (యుబిటి) 19, కాంగ్రెస్ 16, శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపికి 9 సీట్లు కేటాయించారు. మిగిలిన నాలుగు స్థానాలకు చర్చలు జరుగుతున్నాయి. శివసేన (యుబిటి) 20 స్థానాల్లో పోటీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

60 ప్రదేశాల్లో కర్ణాటక లోకాయుక్త సోదాలు

బెంగళూరు : 13 మంది ప్రభుత్వ అధికారులకు సంబంధించిన 60 ప్రాంతాల్లో కర్ణాటక లోకాయుక్త అధికారులు బుధవారం సోదాలు నిర్వహిస్తున్నారు. మైసూరులోని 12 ప్రాంతాలు, బెంగళూరు, ఉడిపి, కోలార్ పట్టణాల్లో ఐదేసి ప్రాంతాలు, కర్వార్, బీదర్, విజయపుర, మంధ్య పట్టణాల్లో నాలుగేసి ప్రాంతాలు, బెలగావిలో మూడు ప్రాంతాలు, కొడగులో రెండు ప్రాంతాల్లో ఈ సోదాలు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి. సాయంత్రం వరకూ కూడా ఈ సోదాలు కొనసాగుతున్నాయి. బైతరయనపుర చీఫ్ ఇంజనీర్ రంగనాథ్, బెంగళూరు డిప్యూటీ కమిషనర్ రూప, మైసూర్ పంచాయతీ అభివృద్ధి అధికారి యతీష్, రామ్‌నగర్ రేంజ్ ఫారెస్ట ఆఫీసర్ మహేష్ చంద్రయ్య వంటి అధికారులకు చెందిన ఈ ప్రాంతాల్లో లోకాయుక్త సోదాలు జరుపుతోంది. బీదర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శివకుమార్ స్వామి, కోలార్ అసిస్టెంట్ డైరక్టర్ శన్ముఖప్ప, చిక్కాబల్లాపూర్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సదాశివ జయప్ప, అగసనపుర గ్రామ పంచాయితీ సెకండ్ డివిజన్ అకౌంట్స్ అసిస్టెంట్ కృష్ణగౌడ, బెల్గావి పంచాయితీ రాజ్ అభివృద్ధి అధికారి సదాశివ జయప్ప వంటి అధికారుల నివాసాల్లోనూ సోదాలు జరుగుతున్నాయి. సోదాలు జరుపుతున్న బృందంలో 13 మంది ఎస్‌పిలు, 13 మంది డిఎస్‌పిలు, 25 మంది పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, 80 మంది సహాయక సభ్యులు ఉన్నారు. రెండు నెలల క్రితం లోకాయుక్త పునరుద్ధరించిన తరువాత మొట్టమెదటిగా నిర్వహించిన అతిపెద్ద కార్యక్రమం ఇదే.



ప్రసంగిస్తున్న ఉసురుపాటి బ్రహ్మయ్య

మనువాద కౌగిట్లోకి మాదిగలను నెట్టొద్దు

- మతతత్వ పార్టీలకు మందకృష్ణ అమ్ముడుపోయారు
- ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మతతత్వ పార్టీ బిజెపికి, ఆ పార్టీతో పొత్తుపెట్టుకున్న టిడిపి, జనసేనకు మందకృష్ణ మద్దతు పలకడాన్ని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య తీవ్రంగా ఖండించారు. గుంటూరులో ఆయన బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దళితులు, క్రైస్తవులు, ఆదివాసీలు, ముస్లిములకు వ్యతిరేకంగా పనిచేస్తున్న బిజెపి విష కౌగిట్లోకి మాదిగ జాతి మొత్తాన్ని నెట్టాలని మంద కృష్ణ ప్రయత్నించడం తగదన్నారు. వర్గీకరణకు ఏమాత్రమూ సహకరించకుండా ఏకపక్షంగా మాదిగలను నష్టపరిచిన బిజెపికి ఓటు వేసే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. రెండు రోజుల్లో సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి సమస్యలు విన్నవిస్తామని, వర్గీకరణకు సహకరించమని కోరతామని వెల్లడించారు. ఎన్‌డిఎ కూటమికి వ్యతిరేకంగా ఓటు వేయాలని మాదిగలకు ఆయన కోరారు. ఎస్‌సి వర్గీకరణకు సహకరించని, దళితులను రాజ్యాధికారానికి దూరం చేసిన పార్టీలకు అమ్ముడుపోయి మాదిగ జాతిని వారికి తాకట్టుపెడితే సహించబోమని హెచ్చరించారు. 2014 నుంచి 2019 వరకు వర్గీకరణను పట్టించుకోకుండా మాదిగల కురుక్షేత్రం సభపై ఉక్కుపాదం మోపిన చంద్రబాబుకు ఏ విధంగా మద్దతు ఇస్తారని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎంఆర్‌పిఎస్ ఉద్యమానికి మద్దతు పలికిన చంద్రబాబు రాష్ట్ర విభజన అనంతరం అందుకు భిన్నంగా మాదిగలను విస్మరించిన విషయాన్ని మర్చిపోయారా? అని నిలదీశారు.

సొనాఫితో డాక్టర్ రెడ్డీస్ కీలక భాగస్వామ్యం

హైదరాబాద్ : సొనాఫి హెల్త్‌కేర్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ (ఎస్‌హెచ్‌ఐపిఎల్)తో డాక్టర్ రెడ్డీస్ కీలక భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా తన సొనాఫీ వ్యాక్సిన్ బ్రాండ్లను డాక్టర్ రెడ్డీస్ సరఫరా చేయనుంది. సొనాఫికి చెందిన పెడియాట్రిక్, పెద్దల వ్యాక్సిన్లు అయినా హెక్సాజిమ్, పెంటాక్సిమ్, టెట్రాక్సిమ్, మెనాక్ట్రా, ఫ్లూక్వాడ్రి, అడాసెల్, అవక్సిమ్80యు తదితర వ్యాక్సిన్లకు రెడ్డీస్ ప్రచారం కల్పించడంతో పాటుగా సరఫరా చేయనుంది. దీంతో దేశంలోనే అతిపెద్ద వ్యాక్సిన్ కంపెనీగా నిలువాలని భావిస్తోంది. ఈ బ్రాండ్ల మొత్తం అమ్మకాల విలువ రూ.426 కోట్లుగా ఉంది. సొనాఫి దిగుమతి చేసుకుని భారత్‌లో విక్రయిస్తోంది. ఈ అవకాశం తమకు గొప్ప అవకాశంతో పాటు సంతోషాన్ని ఇస్తుందని డాక్టర్ రెడ్డీస్ బ్రాండెడ్ మార్కెట్స్ సిఇఒ ఎంవి రమణ పేర్కొన్నారు.



ఎస్‌బిఐ డెబిట్ కార్డు ఛార్జీల పెంపు

ముంబయి : దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) డెబిట్ కార్డుల వార్షిక నిర్వహణ ఛార్జీలను పెంచింది. గరిష్ఠంగా రూ.75 వరకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కొత్త ఛార్జీలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయని ఎస్‌బిఐ తన వెబ్‌సైట్‌లో ఖాతాదారులకు స్పష్టం చేసింది. ప్రస్తుతం క్లాసిక్, గ్లోబల్, కాంటాక్ట్‌లెస్ డెబిట్ కార్డులపై బ్యాంకు జిఎస్‌టి మినహా రూ.125 వసూలు చేస్తోండగా.. దీన్ని రూ.200కు పెంచింది. యువ, గోల్డ్, కాంబో కార్డులపై ఇప్పుడు రూ.175 ఛార్జీ ఉండగా.. దాన్ని రూ.250కు చేర్చింది. అలాగే ప్లాటినం డెబిట్ కార్డు ఛార్జీని రూ.250 నుంచి రూ.325కు సవరించింది. ప్రైడ్, ప్రీమియం బిజినెస్ కార్డుపై ప్రస్తుతం రూ.350 చార్జ్ ఉండగా.. దాన్ని రూ.425కు చేర్చింది.

రెండు డ్రోన్లను స్వాధీనం చేసుకున్న బిఎస్‌ఎఫ్

ఛండిగఢ్ : భారత్-పాకిస్థాన్ సరిహద్దుకు సమీపంలో రెండు డ్రోన్లను సరిహద్దు భద్రతా దళం (బిఎస్‌ఎఫ్) స్వాధీనం చేసుకుందని అధికారులు బుధవారం వెల్లడించారు. పంజాబ్‌లోని అమృత్‌సర్ జిల్లాలోని పంజ్‌గ్రెయిన్ గ్రామ సమీపంలోని ఒక గోధుమ పొలంలో ఈ నెల 26న పాక్షికంగా దెబ్బతిన్న ఒక డ్రోన్‌ను, తరన్ తరణ్ జిల్లాలోని తేకలన్ గ్రామంలోని ఒక పోలంలో మరొక డ్రోన్‌ను బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. రైతు వద్ద నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

బిజెపిపై పోరులో అగ్రభాగాన వామపక్షాలు



- ఈసారి మెరుగైన ఫలితాలు సాధిస్తాం
- పిటిఐ ఇంటర్వ్యూలో సీతారాం ఏచూరి

న్యూఢిల్లీ : లోక్‌సభలో సంఖ్యాబలం తగ్గిందా పెరిగిందా అన్నదానితో నిమిత్తం లేకుండా బిజెపిపై పోరుకు ఎజెండాను సెట్‌చేయడంలో వామపక్షాలు ఎప్పుడూ అగ్ర భాగాన వున్నాయని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. 370వ అధికరణ, సిఎఎ, వ్యవసాయ చట్టాలు, ఎన్నికల బాండ్లు ఇలా ప్రతి అంశంపైనా బిజెపికి వ్యతిరేకంగా పోరు సల్పేందుకు సిద్ధంగా వున్నామని చెప్పారు. అలాగే రాబోయే ఎన్నికల్లో తమ సీట్ల సంఖ్య మెరుగుపరుచుకోగలమని ఆశిస్తున్నట్లు చెప్పారు. పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఏచూరి పలు అంశాలపై సవివరంగా తన అభిప్రాయాలు పంచుకున్నారు. దక్షిణాది దేశాల్లో బిజెపి పాగా వేయడం అసాధ్యమని అన్నారు. సీట్ల పరంగా ఈసారి ఎన్నికల్లో వామపక్షాలు కచ్చితంగా తమ బలాన్ని మెరుగుపరుచుకుంటుంది. ఎన్ని సీట్లను గెలుచుకుంటామనేది కాదు ముఖ్యం. ఎజెండాను రూపొందించడంలో ఎటువంటి పాత్ర పోషిస్తున్నామన్నదే ఇక్కడ కీలకం" అని ఏచూరి పేర్కొన్నారు. 'గత ఐదేళ్ల కాలాన్ని ఒక్కసారి పరిశీలించినట్లైతే, బిజెపి తీసుకొచ్చిన విచ్ఛిన్నకరమైన లేదా రాజ్యాంగ విరుద్ధమైన ప్రతి అంశంపైనా వామపక్షాలు ఎజెండాను రూపొందిస్తూ వచ్చాయి. అదే సమయంలో ప్రజా పోరాటాలు నిర్వహించాయి." అని ఏచూరి తెలిపారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై వామపక్షాలు చేసిన పలు పోరాటాలను ఉదహరించారు.

'370వ అధికరణ రద్దును వ్యతిరేకించింది మొట్టమొదటగా వామపక్షాలే. వాస్తవానికి, సుప్రీం కోర్టు అనుమతి, ఆదేశాలతో శ్రీనగర్‌ను మొట్టమొదట సందర్శించిన రాజకీయ నేత తానేనన్న విషయాన్ని ఏచూరి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

అలాగే, 370వ అధికరణను రద్దు తరువాత జమ్మూ కాశ్మీర్‌లో కర్ఫ్యూ విధించి, రాజకీయ నేతలను నిర్బంధించారు. ఆ సమయంలో తమ పార్టీ నాయకుడు యూసఫ్ తరిగామిని ఎక్కడ నిర్బంధించారో తెలుసుకోగోరుతూ కోర్టులో 'హెబియస్ కార్పస్ పిటిషను' తానే మొదట వేశానని ఏచూరి తెలిపారు.

అస్వస్థతగా వున్న తరిగామిని చూసేందుకు శ్రీనగర్ వెళ్లేందుకు అనుమతి సాధించడం దగ్గర నుంచి, ఆయనకు మెరుగైన వైద్యం అందించడం కోసం ఢిల్లీకి ఎయిమ్స్‌కు తీసుకొచ్చి, తిరిగి కాశ్మీర్‌కు పంపేవరకు అవసరమైన అనుమతుల కోసం తాను పెద్ద పోరాటమే చేయాల్సి వచ్చిందన్నారు.

ఇక రెండో అంశం పౌరసత్వ సవరణ చట్టం(సిఎఎ). దీనిపై దేశవ్యాప్తంగా చర్చ జరగడంలో, నిరసనలు తెలియచేయడంలో, సుప్రీం కోర్టులో సవాలు చేయడంలో అన్నింటా వామపక్షాలు అగ్ర భాగాన వున్నాయని ఏచూరి చెప్పారు.

పౌరసత్వ సవరణ చట్టాన్ని ఆమోదించడం, అలాగే జాతీయ పౌర పట్టిక (ఎన్‌ఆర్‌సి)ని తీసుకురావడం ఢిల్లీలో, దేశంలోని ఇతర ప్రాంతాల్లో వరుస నిరసనలకు దారి తీసింది. 2014 డిసెంబరు 31న లేదా అంతకుముందు భారత్ వచ్చిన, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌లకు చెందిన మైనారిటీ కమ్యూనిటీలైన హిందువులు, బౌద్ధులు, సిక్కులు, క్రైస్తవులు, జైనులకు పౌరసత్వ మంజూరు ప్రక్రియను ఈ చట్టం వేగిరపరుస్తుంది.

ఎన్నికల బాండ్ల విషయంలో గానీ, బిల్కిస్ బానో రిఫరెన్స్ కేసులో గానీ ఇలా ప్రతి ఒక్క అంశంపైనా అటు ఎజెండా రూపొందించడం, ఇటు ప్రజా పోరాటాలు నిర్వహించడం రెండూ ఏకకాలంలో వామపక్షాలు చేపడుతూ వచ్చాయని ఏచూరి చెప్పారు. బిల్కిస్ బానో కేసులో దోషులందరినీ విడుదల చేయడానికి వ్యతిరేకంగా సుప్రీం కోర్టును ఆశ్రయించిన వారిలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు సుభాషిణి అలీ వున్నారని అన్నారు.

2002 నాటి గుజరాత్ నరమేధం కేసులో బిల్కిస్ బానోపై సామూహికంగా అత్యాచారం జరిపి, ఆమె కుటుంబ సభ్యులు ఏడుగురిని హతమార్చిన కేసులో 11మంది దోషులకు శిక్షను తగ్గిస్తూ గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీం కోర్టు కొట్టివేసింది. అలాగే ఎన్నికల బాండ్లను రద్దు చేయాలని కోరుతూ సుప్రీంను ఆశ్రయించిన వారిలో అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) తో పాటు సిపిఎం కూడా పిటిషనర్‌గా వుంది. తాము చేసిన పోరాటం ఫలితంగా ఎన్నికల బాండ్లను సుప్రీం రద్దు చేసింది, విరాళాలకు సంబంధించిన డేటా బయటకొచ్చింది.

నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయడానికి దారి తీసిన 2020-21 రైతాంగ నిరసనలను కూడా ఏచూరి ఈ సందర్భంగా ఉదహరించారు.

" కార్పొరేట్ అనుకూల, రైతు వ్యతిరేక వైఖరి తీసుకున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ మెడలు వంచేలా చేసేందుకు చారిత్రక రైతాంగ పోరాటమొక్కటే. ఆ చట్టాలను వివరిక ప్రభుత్వం ఉపసంహరించుకోవాల్సి వచ్చింది." అని ఏచూరి చెప్పారు.

నిరసనలకు నేతృత్వం వహించిన సంయుక్త కిసాన్ మోర్చాలో వామపక్షాలకు చెందిన అనేక రైతు సంఘాలు సభ్యులుగా వున్నాయి. వామపక్ష రైతు సంఘం అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) కూడా ఎస్‌కెఎంలో ప్రధాన భాగంగా వుంది.

"కాబట్టి ఈ అన్ని విషయాల్లోనూ ఎజెండా రూపకల్పనలో వామపక్షాలు ముఖ్య భూమిక వహించాయి. ఈ ఎన్నికల అనంతరం వామపక్షాలు మరింత బలోపేతమవుతాయి." అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ సీట్ల సంఖ్యను మెరుగుపరచుకుంటుందని చెప్పారు. వివిధ రాష్ట్రాల నుండి లోక్‌సభలో ప్రవేశిస్తాం. గత సారి కన్నా ఎక్కువ రాష్ట్రాల నుండి గెలుస్తాం, గతంలో తమిళనాడు, కేరళల్లో గెలిచామని చెప్పారు. ఈసారి గతంలో కన్నా మెరుగైన ఫలితాలు వుంటాయన్నారు.

దక్షిణాది రాష్ట్రాల్లో బిజెపి పాగా వేసే అవకాశం వుందా అని ప్రశ్నించగా, అస్సలు లేదని ఏచూరి స్పష్టం చేశారు. "ప్రధాని ఎంతలా శ్రమించినా, జై భజరంగ బలి పేరుతో ఓట్లను అడిగిన కర్ణాటకలో మాదిరిగా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి తలకిందులు తపస్సు చేసినా దక్షిణాది రాష్ట్రాల్లో బిజెపి గెలిచే అవకాశాలు అస్సలేవని చెప్పారు.

"కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఏం జరిగిందో మీరు చూశారు, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఏం జరిగిందో చూశారు. ఇలాంటి ట్రిక్కులు ఎల్లకాలం పనిచేయవు." అని ఏచూరి చెప్పారు.

మత విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా ఉత్తరాది రాష్ట్రాల్లో భావోద్వేగాలను బిజెపి రెచ్చగొట్టవచ్చని, కానీ దక్షిణాది రాష్ట్రాల్లో బిజెపి పప్పులుడకవని ఏచూరి పేర్కొన్నారు.



దటీజ్ కేరళ..!

మసీదు సైన్‌బోర్డులో మందిరానికి చోటు

తిరువనంతపురం : ఎల్‌డిఎఫ్ పాలనలోని కేరళ మతసామరస్యానికి ప్రతీకగా మరోమారు నిలిచింది. బిజెపి పాలనలో ఉన్న అస్సాం, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో మత విద్వేషం పెచ్చుమీరుతుంటే... కేరళ మతసామరస్యంతో ముందుకు సాగుతోంది. రాజధాని తిరువనంతపురానికి సమీపంలోని వెంజరమూడ్‌లో ఇటీవల చాముండేశ్వరి ఆలయాన్ని పునర్నిర్మించారు. స్థల సమస్య కారణంగా సైన్ బోర్డును ఏర్పాటు చేయడానికి దేవస్థానం యాజమాన్యం ఇబ్బంది పడుతోంది. దీనిని గమనించిన ఆలయానికి సమీపంలో ఉన్న పారాయిల్ మసీదు తన సైన్‌బోర్డులో సగభాగాన్ని మందిరం కోసం ఇచ్చింది. దీంతో ఒకే సైన్‌బోర్డులో మందిరం, మసీదుకు చెందిన వ్యాఖ్యలు కనిపిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన ఫోటోను, వార్తను సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ.. కేరళ అంటే ఇదీ... అని పేర్కొన్నారు. కేరళలో ఇంకా ఖాతా తెరవలేకపోతున్న వారికి ఇది ఆశ్చర్యకరమే.. అని బిజెపిని ఉద్దేశించి బ్రిట్టాస్ కామెంట్ చేశారు.

టిఎంసి నేతకు ఇడి నోటీసులు

కోల్‌కతా : టిఎంసి నేత మహువా మొయిత్రాకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) బుధవారం సమన్లు జారీ చేసింది. వ్యాపారవేత్త దర్శన్ హీరానందానీకి కూడా నోటీసులిచ్చింది. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం (ఎఫ్ఇఎంఎ) కింద గురువారం విచారించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. నాన్ రెసిడెంట్ ఎక్స్‌టర్నల్ (ఎన్‌ఆర్‌ఇ) కింద ఒకదేశంలోని ఖాతా నుండి మరో దేశంలోని ఖాతాకు నగదు చెల్లింపులు (ఫారిన్ రెమిటన్స్) జరిగినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. విచారణకు హాజరుకావాల్సిందిగా మహువాకు ఇటీవల కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే.

దేశవ్యాప్తంగా ఇడి దాడులు

న్యూఢిల్లీ : ఎన్నికల కోడ్ అమలవుతోన్న వేళ ... భారీగా నగదు, మద్యం పట్టుబడుతోంది. దేశవ్యాప్తంగా పలు సంస్థలపై దాడులు నిర్వహించినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బుధవారం ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ముందస్తు సమాచారంతో క్యాప్రికార్నియన్ షిప్పింగ్- లాజిస్టిక్స్, దాని డైరెక్టర్లు విజయ్ కుమార్ శుక్లా, సంజయ్ గోస్వామిల ఇళ్లతోపాటు అనుబంధ సంస్థల్లో సోదాలు నిర్వహించామన్నారు. వారితోపాటు అనుబంధ సంస్థలుగా ఉన్న లక్ష్మీటన్ మారిటైమ్, హిందుస్థాన్ ఇంటర్నేషనల్, రాజనందిని మెటల్స్ లిమిటెడ్, స్టావర్ట్ అల్లాయ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కుమారి, భాగ్యనగర్ లిమిటెడ్, వినాయక్ స్టీల్స్ లిమిటెడ్, వశిష్ట కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు / భాగస్వాములు సందీప్ గార్గ్, వినోద్ కేడియా, ఇతరులకు చెందిన ఢిల్లీ, హైదరాబాద్, ముంబై, కురుక్షేత్ర, కోల్‌కతాలోని వివిధ ప్రదేశాలలో తనిఖీలు చేశామన్నారు. సోదాల సమయంలో, వివిధ నేరారోపణ పత్రాలు, డిజిటల్ పరికరాలు, లెక్కల్లో చూపని నగదు రూ. 2.54 కోట్లను వాషింగ్ మిషన్‌లో గుర్తించి సీజ్ చేశామని, 47 బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశామని ఇడి పేర్కొంది.

వృద్ధిని పెంచి చూపడం తప్పు

- ప్రధాని మోడీ లక్ష్యం నెరవేరదు..! : రఘురాం రాజన్



న్యూఢిల్లీ : భారత్‌ను 2047 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మార్చుతానన్న ప్రధాని నరేంద్ర మోడీ వాగ్దానం నెరవేరకపోవచ్చని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ తెలిపారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల్లో డ్రాప్‌అవుట్ శాతం అధికంగా ఉండి.. చాలా మందికి హైస్కూల్ విద్య లేకపోతే ఆ ఆశయం గురించి మాట్లాడటమే వ్యర్థమన్నారు. భారత్‌లో అక్షరాస్యత శాతం వియత్నాం వంటి ఇతర ఆసియా దేశాల కంటే తక్కువగా ఉందని గుర్తు చేశారు. రాజన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "ప్రభుత్వం వృద్ధి రేటును పెంచి చూపుతోంది. దేశం ఆ హైప్ (కృత్రిమ పెంపు)ను నమ్మడం అతిపెద్ద తప్పు. హైప్ నిజమని నిర్ధారించుకోవడానికి మనకు ఇంకా చాలా సంవత్సరాలు పట్టొచ్చు. దేశం ఆ సామర్థ్యాన్ని చేరుకోవడానికి గణనీయమైన నిర్మాణాత్మక సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వం ఎదుర్కోవాల్సిన అతిపెద్ద సవాలు శ్రామిక శక్తి, నైపుణ్యాలను మెరుగుపరచడం. ఈ సవాలును పరిష్కరించకుంటే యువత ప్రయోజనాలను కాపాడటంలో తీవ్ర కష్టాలు పడాల్సి వస్తుంది. దేశంలోని 140 కోట్ల జనాభాలో సగానికి పైగా 30 ఏళ్లలోపు యువతే ఉన్నారు." అని రాజన్ అన్నారు.

ప్రతీ ఏడాది స్థిరమైన 8 శాతం వృద్ధిని సాధించడానికి దేశం మరింత ఎక్కువ పనిచేయాల్సి ఉందన్నారు. దేశంలో ఉన్నత విద్య కోసం కంటే చిప్‌ల తయారీకి రాయితీలపై ఎక్కువ ఖర్చు చేసేందుకు మోడీ ప్రభుత్వం తీసుకున్న విధాన నిర్ణయాలను రఘురామ్ రాజన్ తప్పుపట్టారు. భారత్‌లో సెమీకండక్టర్ కంపెనీలకు రాయితీల కింద సుమారు రూ.76 వేల కోట్లు కేటాయించగా.. ఉన్నత విద్య కోసం రూ.47 వేల కోట్లనే కేటాయించడాన్ని ఆయన విమర్శించారు. "కరోనా తర్వాత భారతీయ పాఠశాల పిల్లల అభ్యాస సామర్థ్యం 2012 కంటే ముందు స్థాయికి పడిపోయింది. మూడో తరగతి విద్యార్థుల్లో 20.5 శాతం మంది పిల్లలు మాత్రమే రెండో తరగతి పాఠాన్ని చదవగలుగుతున్నారని అనేక రిపోర్టులు పేర్కొన్నాయని రాజన్ గుర్తు చేశారు. "మనకు పెరుగుతున్న శ్రామిక శక్తి ఉంది.. కానీ వారు మంచి ఉద్యోగాలలో ఉపాధి పొందితేనే అది డివిడెండ్. ముందుగా శ్రామిక శక్తిని మరింత ఉపాధి పొందేలా చేయాల్సిన అవసరం ఉంది. రెండవది నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పించాలి." అని రాజన్ అన్నారు. భారతదేశ పాలక వ్యవస్థ చాలా కేంద్రీకృతమైందని.. రాష్ట్రాలకు నియంత్రణను అప్పగించడం ద్వారా అభివృద్ధిని మెరుగుపరచడంలో సహాయపడుతుందని సూచించారు.

ఆనాటి హామీలు ఏమయ్యాయి?

(మొదటి పేజీ తరువాయి)

ముంచేందుకు 45 ఏళ్ల అనుభవం ఉందని దుయ్యబట్టారు. ఎన్నికలు అవగానే మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేయడంలోనూ, గోబెల్స్ ప్రచారంలోనూ, కుటుంబాలను చీల్చడంలోనూ అనుభవం గడించారని విమర్శించారు. 'నా చిన్నాన్న వివేకానందరెడ్డిని ఎవరు చంపారో, ఎవరు చంపించారో, ఆయనను దారుణంగా చంపినట్లు ఒప్పుకుని వ్యక్తికి మద్దతు ఇస్తున్నదెవరో వైఎస్‌ఆర్ జిల్లా ప్రజలందరికీ తెలుసు' అని జగన్ పేర్కొన్నారు. చంద్రబాబుకు కేంద్రంలోని ఒక జాతీయ పార్టీ, రాష్ట్రంలోని జనసేన పార్టీ చాలక మరో జాతీయ పార్టీని కూడా తెచ్చుకున్నారని విమర్శించారు. నా ఇద్దరు చెల్లెళ్లను నాపైకి పంపించడం వెనుక ఎవరు ఉన్నారో స్పష్టంగా అర్థమవుతోందన్నారు. వైసిపికి మేనిఫెస్టో బైబిల్, ఖురాన్, భగవద్గీత లాంటిదన్నారు. 2014లో బిజెపి, టిడిపి కూటమి వారి మేనిఫెస్టోను ఎన్నికల తర్వాత వెబ్‌సైట్‌లో కనిపించకుండా చేసిందని వివరించారు. విశాఖలో పట్టుబడిన డ్రగ్స్‌పై చంద్రబాబు, దత్తపుత్రుల బృందంతోపాటు ఎల్లోమీడియా తమ ప్రభుత్వంపై ఆరోపణలు చేసిందని, చివరికి చంద్రబాబు వదిన, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలి చుట్టాలకు చెందిన కంపెనీ కావడంతో మిన్నకుందని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ ఏది జరిగినా తమ ప్రభుత్వంపై చంద్రబాబు బృందం, ఎల్లోమీడియా బురద చల్లుతోందన్నారు. గత ఎన్నికల్లో తిట్టిన పార్టీలతో ఢిల్లీకి వెళ్లి కాళ్లు పట్టుకుని జత కట్టడం చంద్రబాబు దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు. 58 నెలల వ్యవధిలో రాష్ట్ర చరిత్రలో ఎవరూ చూడని, ఊహించని విధంగా పాలన సాగించామన్నారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేశామని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 2.30 లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు. ఎప్పటికైనా ఫ్యాన్ ఇంట్లోనే ఉండాలని, సైకిల్ బయటే ఉండాలని, టీ గ్లాస్ తాగిన తర్వాత చెత్తబుట్టలో ఉండాలని వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో 175 ఎమ్మెల్యేలు, 25 ఎంపిలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పొరపాటు జరిగితే రాష్ట్రంలో సంక్షేమానికి పాతరేస్తారన్నారు. ఎంపి వైఎస్.అవినాష్‌రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

విజయమ్మ ఆశీస్సులు

ఇడుపుల పాయలో వైఎస్ ఆర్ ఘాట్ వద్ద జగన్ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో విజయమ్మ కూడా పాల్గొన్నారు. జగన్ తలపెట్టిన యాత్రను విజయవంతం చేయాలని ఆమె ప్రార్థించారు. అనంతరం జగన్‌కు ఆశీస్సులు అందించారు.

విజయన్ కుమార్తెపై ఇడి కేసు

కొచ్చి: దర్యాప్తు సంస్థలను పెద్దయెత్తున దుర్వినియోగం చేస్తున్న మోడీ ప్రభుత్వం తాజాగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కుమార్తె వీణా విజయన్‌పై పడింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా విజయన్ గట్టిగా గళం విప్పుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కుమార్తె వీణాపై ఇడి మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. ఈ కేసుకు సంబంధించి త్వరలో సమన్లు జారీ చేస్తామని ఇడి తెలిపింది. కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ కార్యాలయం (ఎస్ఎఫ్ఐఓ) ఫిర్యాదుతో ఈ కేసు నమోదు చేసినట్లు ఇడి అధికారులు తెలిపారు.

దళిత మహిళను వివస్త్రను చేసి కొట్టారు

మధ్య ప్రదేశ్‌లో దారుణం

ఇండోర్ : దళిత మహిళను వివస్త్రను చేసి కొట్టిన అమానుష సంఘటన మధ్య ప్రదేశ్‌లోని ఇండోర్‌లో చోటుచేసుకుంది. హోలి రోజున జరిగిన ఈ దాడికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నలుగురు మహిళలు ఓ దళిత యువతిని ఇంటి నుంచి బయటకు లాగి వివస్త్రను చేసి కొట్టారు. యువతుల మధ్య వాగ్వాదం చివరికి ఈ దాడికి దారితీసిందని పోలీసు సూపరింటెండెంట్ సునీల్ మెహతా తెలిపారు. ఈ కేసులో నలుగురిని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. స్థానికులు చిత్రీకరించిన దృశ్యాలు వ్యాపించడంతో, చాలా మంది నిరసనకు ముందుకు వచ్చారు.

జమ్ముకాశ్మీర్‌లో ఎఎఫ్ఎస్‌పిఎ రద్దును పరిశీలిస్తున్నాం : అమిత్ షా

న్యూఢిల్లీ : జమ్ముకాశ్మీర్‌లో సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం (ఎఎఫ్‌సిఎ)ను రద్దు చేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తెలిపారు. జెకె మీడియా గ్రూప్‌నకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్ నుంచి సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని, శాంతిభద్రతలను జమ్ముకాశ్మీర్ పోలీసులకే వదిలివేయాలని కేంద్రం యోచిస్తున్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పుకు కట్టుబడి సెప్టెంబరులోగా జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. గత ఐదేళ్లలో నకిలీ ఎన్‌కౌంటర్లేమీ జరగలేదన్నారు. తీవ్రవాదులకు నిధుల అంశంపై 22కు పైగా కేసులు నమోదు చేశామని, రూ.150 కోట్ల విలువైన ఆస్తులను స్తంభింపజేశామని చెప్పారు.

ట్రంప్‌పై పాక్షిక గ్యాగ్ ఆదేశాలు జారీ చేసిన న్యూయార్క్ జడ్జి

న్యూయార్క్ : మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అశ్లీల తారకు రహస్యంగా డబ్బు చెల్లింపులు జరిపిన కేసులో విచారణకు నాయకత్వం వహించిన న్యూయార్క్ న్యాయమూర్తి మంగళవారం ట్రంప్‌పై పాక్షికంగా గ్యాగ్ ఆదేశాలు జారీ చేశారు. సాక్షులపై, ప్రాసిక్యూటర్లపై, కోర్టు సిబ్బంది, వారి కుటుంబాలు లేదా కాబోయే న్యాయమూర్తులపై బహిరంగంగా దాడి చేయరాదని న్యాయమూర్తి జువాన్ మర్చన్ ఆదేశించారు. విచారణకు ముందుగా న్యాయమూర్తి, ఆయన కుమార్తెపై ట్రూత్‌సోషల్‌లో ట్రంప్ వరుస పోస్టులు పెట్టిన కొద్ది గంటల్లోనే ఈ ఆదేశాలు వెలువడ్డాయి. మర్చన్ 'నిజమైన, సర్టిఫైడ్ ట్రంప్ విద్వేషి' అని ట్రంప్ అభివర్ణించారు. మరో మాటల్లో చెప్పాలంటే ఆయన నన్ను ద్వేషిస్తున్నారని ట్రంప్ స్పష్టం చేశారు. న్యాయమూర్తి మర్చన్ ఈ విచారణ నుండి తనకు తాను దూరంగా వుండాలి, ఆయన పారదర్శకంగా విచారణ జరపలేరని వ్యాఖ్యానించారు. ట్రంప్‌పై కేసును విచారిస్తూ ఇలా పాక్షికంగా గ్యాగ్ ఆదేశాలను జారీ చేసిన మూడో న్యాయమూర్తి మర్చన్. న్యూయార్క్‌లో వ్యాపార అవినీతి కేసును విచారిస్తున్న న్యాయమూర్తి ఆర్థర్ ఎగ్రాన్ కూడా గతంలో ఇలాగే పాక్షికంగా గ్యాగ్ ఆదేశాలు జారీ చేశారు.

ఢిల్లీ అసెంబ్లీలో ఆప్ ఎమ్మెల్యేల నిరసన

- 1వరకు ఢిల్లీ అసెంబ్లీ వాయిదా
- 28న కేజ్రీవాల్ నిజం చెబుతారు : సతీమణి సునీత
- విడుదల చేయాలన్న పిటిషన్ కొట్టేసిన ఢిల్లీ హైకోర్టు



కవరేజీకి వచ్చిన ఫోటో జర్నలిస్టులపై పోలీసుల దౌర్జన్యం

న్యూఢిల్లీ : ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడాన్ని ఆప్ ఎంఎల్‌ఎలు అసెంబ్లీలో తీవ్రంగా నిరసించారు. 'నేను కేజ్రీవాల్‌ను' అన్న లోగోను ముద్రించిన పసుపు రంగు టీ షర్ట్‌లు ధరించి ముఖ్యమంత్రి ముఖం కటౌట్‌లతో అసెంబ్లీకి వచ్చారు. సభా వేదిక వద్దకు దూసుకొచ్చిన ఆప్ ఎంఎల్‌ఎలు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ముఖ్యమంత్రికి మద్దతుగా నినాదాలు చేశారు. ఆప్ నిరసనల కవరేజ్‌కి వచ్చిన ఫోటో జర్నలిస్టులపై మంగళవారం పోలీసులు విరుచుకుపడటంపై ఆగ్రహం వ్యక్తమైంది. కేజ్రీవాల్ అరెస్టయిన తర్వాత మొదటసారిగా జరిగిన ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు తీవ్ర నిరసనలతో ప్రారంభమయ్యాయి. అనంతరం స్పీకర్ రామ్‌నివాస్ గోయల్ మాట్లాడుతూ సభ ప్రశాంతంగా కొనసాగేందుకు సహకరించాలని సభ్యులను కోరారు. ఆప్ సభ్యులు నిరసనలను కొనసాగించారు. కేజ్రీవాల్ రాజీనామా చేయాలంటూ బిజెపి నేతలు కూడా నిరసనలు చేపట్టారు. దీంతో ఏప్రిల్ 1 వరకు అసెంబ్లీ వాయిదా పడింది. కేజ్రీవాల్ అరెస్టును నిరసిస్తూ తిరువనంతపురంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యాలయం వెలుపల ఆప్ కార్యకర్తలు నిరసన తెలిపారు. ప్రధాని మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.

కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

ఇడి కస్టడీ నుండి తనను విడుదల చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పెట్టుకున్న పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు బుధవారం కొట్టివేసింది. కేజ్రీవాల్ కోరిన తాత్కాలిక ఉపశమనాన్ని ఇవ్వలేమని స్పష్టం చేసింది. దీనిపై ఏప్రిల్ 2లోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాల్సిందిగా ఇడిని ఆదేశించింది. తదుపరి విచారణను ఏప్రిల్ 3వ తేదీకి వాయిదా వేసింది. ఇడి తనను అరెస్టు చేయడం ద్వారా మానవ హక్కులను ఉల్లంఘించిందని, వెంటనే తనను విడుదల చేసి, రిమాండ్‌ను రద్దుచేయాలని కేజ్రీవాల్ కోరారు. రాజకీయ దురుద్దేశంతోనే ఇడి మూడు వారాల గడువు కోరుతున్నదని కేజ్రీవాల్ తరపు వాదనలు వినిపిస్తున్న సింఘ్వి అన్నారు. కావాలనే జాప్యందారీ ఎత్తుగడలను అమలు చేస్తున్నారని విమర్శించారు. తన అరెస్టును సవాలు చేస్తున్న పిటిషన్‌పై బుధవారమే విచారణ జరపాలని కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును కోరారు.

28న కోర్టులో నిజం చెబుతారు

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పలుసార్లు దాడులు జరిపినా ఎలాంటి నగదు బయటపడలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని కేజ్రీవాల్ సతీమణి సునీత చెప్పారు. ఎక్సైజ్ పాలసీ కేసులో ఈ నెల 28న కేజ్రీవాల్ కోర్టులో "పెద్ద విషయాన్ని" వెల్లడిస్తారని ఆమె తెలిపారు. వాస్తవాన్ని వెల్లడించడంతో పాటూ సాక్ష్యాధారాలను కూడా అందజేస్తారని చెప్పారు.

క్షీణించిన కేజ్రీవాల్ ఆరోగ్యం

కేజ్రీవాల్‌కు రక్తంలో చక్కెర స్థాయి తగ్గిపోయిందని, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి బాగా లేదని ఆప్ వర్గాలు తెలిపాయి. ఒక దశలో ఆయన షుగర్ కౌంట్ 46ఎంజిగా వుందని, అలా పడిపోవడం చాలా ప్రమాదకరమని డాక్టర్లు చెప్పినట్లు తెలిపారు. లాకప్‌లో కేజ్రీవాల్‌కు ఇంటి భోజనం, బెడ్, బాటిల్‌తో తాగునీరు వంటి సౌకర్యాలన్నీ అమరుతున్నాయి.

అమెరికా రాయబారికి సమన్లు

కేజ్రీవాల్ అరెస్టుపై అమెరికా స్పందించిన నేపథ్యంలో భారత్ న్యూఢిల్లీలోని అమెరికా ఎంబసీలో తాత్కాలిక డిప్యూటీ చీఫ్‌కు సమన్లు జారీ చేసింది. జైలు నుండి ప్రభుత్వాన్ని నడపరాదని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె.సక్సేనా వ్యాఖ్యానించారు.

దీపక్ సింగ్లా నివాసంలో ఇడి సోదాలు

ఆప్ నాయకుడు దీపక్ సింగ్లా నివాసంలో బుధవారం ఇడి సోదాలు నిర్వహించింది. గత ఎన్నికల్లో ఢిల్లీలోని విశ్వాస్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆప్ అభ్యర్థిగా దీపక్ సింగ్లా పోటీ చేశారు. గోవా ఆప్ ఇన్‌ఛార్జిగానూ, ఢిల్లీ మున్సిపల్ కో ఇన్‌ఛార్జిగానూ పని చేశారు. ఈ నెల 23న ఢిల్లీకి చెందిన ఆప్ ఎమ్మెల్యే గులాబ్ సింగ్ యాదవ్ ఆస్తులపైనా ఇడి సోదాలు నిర్వహించింది.

స్టాండప్ కమెడియన్ ఫరూఖీ అరెస్ట్, విడుదల

ముంబయి : స్టాండప్ కమెడియన్, రియాలిటీ టివి స్టార్ మునావర్ ఫరూఖీని ముంబయి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనతోపాటు మరో 14 మందిని అరెస్ట్ చేసి, విడుదల చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. ముంబయి ఫోర్ట్ ఏరియాలో అక్రమంగా నిర్వహిస్తున్న హుక్కా పార్లర్‌పై మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకూ దాడులు నిర్వహించామన్నారు. ఆ సమయంలో మునావర్‌ను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం 2003లోని సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. నోటీసులు జారీ చేసి వారిని విడుదల చేసినట్లు తెలిపారు.

స్టాండప్ షో సమయంలో తమ మనోభావాలను దెబ్బతీశారన్న కొందరి ఫిర్యాదుపై మునావర్ ఫరూఖీని 2021లో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. నెలరోజుల అనంతరం జైలు నుండి విడుదలయ్యారు. పలు స్టాండప్ షోలను కూడా నిర్వాహకులు రద్దు చేసేలా ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థలు ఒత్తిడి చేశాయి.

గాజాపై ఆగని దాడులు

- గత 24 గంటల్లో 76 మంది మృతి
- ఈ మానవ విపత్తును ఆపాలి: ఐరాస చీఫ్



ఇజ్రాయిల్ దాడితో ధ్వంసమైన రఫాలో ఒక నివాసిత గృహం

గాజా: రంజాన్ సందర్భంగా గాజాలో తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని ఐరాస భద్రతా మండలి తీర్మానం చేసిన తరువాత కూడా ఇజ్రాయిల్ వైమానిక దాడులను కొనసాగిస్తోంది. గడచిన 24 గంటల్లో ఇజ్రాయిల్ దాడులు కారణంగా గాజాలో 76 మంది మరణించారు. బుధవారం జబాలియా శరణార్థి శిబిరంతో పాటు గాజాలోని వివిధ ప్రాంతాలపై వైమానిక దాడి జరిగింది. రఫా నగరంలోనూ దాడులు కొనసాగాయి. అక్టోబరు 7 నుండి ఇప్పటివరకు ఈ దాడుల కారణంగా 32,414 మంది పాలస్తీనియన్లు మరణించారు. దీనికి తోడు వ్యాధులు, ఆకలిబాధతో అనేక మంది చనిపోతున్నారు.ఈ మానవ విపత్తుకు ఇజ్రాయిలే పూర్తి బాధ్యత వహించాలని ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెరస్ అన్నారు. తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని భద్రతా మండలి చేసిన తీర్మానాన్ని అమలు చేయడంలో విఫలమైతే మానవాళి మనల్ని క్షమించదని ఆయన హెచ్చరించారు.

ఇజ్రాయిల్ జైల్లో పాలస్తీనియన్లపై చిత్రహింసలు

ఇజ్రాయిల్ జైల్లో బంధించబడి ఉన్న పాలస్తీనీయుల్లు చిత్రహింసలకు గురవుతున్నారని పాలస్తీనా డిటైనీలు, మాజీ ఖైదీల వ్యవహారాల కమిషన్ బుధవారం విమర్శించింది. ఇజ్రాయిల్ ప్రిజన్ సర్వీస్ ఆడ, మగ తేడాకుండా హింసాకాండ కొనసాగిస్తోందని, వారి జీవితాలను ప్రత్యక్ష నరకంగా మార్చిందని కమిషన్ ఆవేదన వ్యక్తం చేసింది. ఖైదీలను ఇజ్రాయిల్ సైనికులు కొడుతున్న శబ్దాన్ని ఒక న్యాయవాది ప్రత్యక్షంగా విన్నారని తెలిపింది. బీర్షెబాకు సుమారు వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న నఫ్హా జైలులో ఖైదీలకు కనీసం వంటిమీద బట్టలు కూడా లేవని కమిషన్ ఆవేదన వ్యక్తం చేసింది.

యర్రజర్ల నిక్షేపాలు విశాఖ ఉక్కుకు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ మార్కెట్లో ఐరన్ ఓర్ టన్ను ధర రూ.4,083 ఉందని 11శాతం వాటా ప్రకారం ఎండిసికి టన్నుకు రూ.449 జిందాల్ కంపెనీకి 89 శాతం ప్రకారం రూ.3,638 వస్తుందని తెలిపారు. 50 లక్షల టన్నులు తవ్వితే ఎండిసికి రూ.224 కోట్లు, జిందాల్ కంపెనీకి రూ.1816 కోట్లు రాబడి వస్తుందని వివరించారు. భారీ లాభాలు దక్కుతాయని, ఈ చర్య రాష్ట్ర సంపదను అక్రమంగా జిందాల్‌కు అప్పగించడమే అవుతుందని తెలిపారు. వెంటనే జిందాలల్‌తో ఒప్పందం రద్దు చేసుకోవాలని, ప్రభుత్వ సంపదను ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం విశాఖ ఉక్కుకు కేటాయించాలని, దీనిపై సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు.

'సీమ'కు గోదావరి జలాలు


(మొదటి పేజీ తరువాయి)

చేస్తామని, డ్రిప్ ఇరిగేషన్‌కు సబ్సిడీలు ఇస్తామని, పెండింగ్‌లో ఉన్న తాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నేతం షుగర్ ఫ్యాక్టరీ ఇవ్వాల్సిన బకాయిలను వడ్డీతో సహా రైతులకు ఇప్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. 'దీపం' పథకం కింద ఏడాదికి మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచితం బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక తొమ్మిదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచిందన్నారు. తాము అధికారంలోకొస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను పెట్టి పేదల కడుపునింపే కార్యక్రమం చేపడతామన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని హామీ ఇచ్చారు.

మదనపల్లిని జిల్లాగా చేస్తా

టిడిపి అధికారంలోకిస్తే మదనపల్లిని జిల్లాగా చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ పట్టణంలో అన్ని వసతులు ఉన్నా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడు, ఎంపి మిథున్‌రెడ్డి వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం మదనపల్లిని జిల్లా కానీయకుండా అడ్డుకున్నారని విమర్శించారు. మదనపల్లిని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతానని, ముస్లిములకు దుల్హన్ స్కీమును పునరుద్ధరిస్తామని, మైనార్టీల ఆస్తులను కాపాడుతానని హామీ ఇచ్చారు. హంద్రీనీవా నీటితో మదనపల్లి పట్టణ ప్రజల దాహార్తి తీరుస్తామని, సాగునీటికి శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు.





మీ కోసం

బంగాళదుంపలను ఉడికించే నీటిలో ఒక స్పూన్ నూనె వేస్తే త్వరగా ఉడుకుతాయి.

జీవన సౌరభం

మనలో ఉన్న అన్ని లోపాల కన్నా వాటిని సరిదిద్దుకునే ప్రయత్నం చేయకపోవడమే అతి పెద్ద లోపం.

జీవ జలం



మానవ మనుగడకు
మూలాధారం
సృష్టి గతులకు ప్రాణాధారం
జీవ జలమే కదా మనకు ఆధారం
జీవకోటి మనుగడకే ఇది సాకారం

బీడు భూములకు ఆధారం
పాడి పంటలకు ఇది శ్రీకారం
సలిలమే కదా శరణ్యం
ప్రాణ కోటికిది సుఫలం

నీటి వృథా చేయం చేయం
అనవసరంగా పారబోయం
వృథా నీటిని అరికడదాం
జలాన్ని పొదుపుగా
వాడుకుందాం

నీటి విలువను తెలుసుకుందాం
భావితరాలకు నిలువ వుంచుదాం
నీటిని గుంటలో ప్రవేశపెడదాం
భూగర్భ జలాన్ని పెంపొందించుదాం

నీటి సంరక్షణే మన ధ్యేయంగా
స్వార్థ చింతన విడనాడుదాం
చుక్క చుక్కను పొదుపు చేద్దాం
వర్షం నీటిని ఒడిసి పడదాం

జలం విలువ తెలుసుకుందాం
అవసరానికే వాడుకుందాం
స్వచ్ఛ జలాన్ని నిలుపుకుందాం
భవితవ్యానికి ఆసరా అవుదాం

శక్తి వనరే నీరని చాటుదాం
చేయి చేయి కలుపుదాం
ప్రాణకోటిని సంరక్షిద్దాం
పురోగతిని సాధిద్దాం

సామాజిక బాధ్యతతో సాగుదాం
స్వాలంబనగా కదులుదాం
జీవ నదులను పొంగిద్దాం
పచ్చని జగతికి అడుగులేద్దాం

సాగు నీటి ఇక్కట్లను తీర్చేద్దాం
తాగునీటి కలుషితాన్ని అరికడదాం
కర్తవ్య దీక్షతో కదులుదాం
జలసిరులను కాపాడుకుందాం!

- నెల్లుట్ల సునీత,
79894 60657

నేను గీసిన బొమ్మ





- కె.ధనుష్,
7వ తరగతి,
ఎంపిహెచ్ఎస్,
పెద్ద గొట్టి ముక్కల,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మానసిక ఒత్తిళ్లకు దూరంగా ఉండాలి

ప్రస్తుత సమాజంలో మనిషి జీవితం గడియారంతో పరుగెత్తాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. మనశ్శాంతిగా గడిపే క్షణాలు వేళ్లమీద లెక్కపెట్టుకోవచ్చు. ప్రతి క్షణం ఉద్యోగం, వ్యాపారం, చదువులు, పోటీ పరీక్షలు ఇలా ప్రతి ఒక్కరి మెదడులో ఏదో ఒక టెన్షన్ నిరంతరం రక్తప్రసరణతో వేగంగా పరుగెడుతుంది. ప్రతి ఒక్కరిలో శారీరక శ్రమ కంటే మానసిక శ్రమ అధికమైంది. అలాంటి మానసిక ఆలోచనలు జయించడానికి మెదడు ఎన్నో రకాల ఒడిదుడుకులు ఎదుర్కొంటుంది. అలాంటప్పుడు మెదడును కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉంది.



టెన్షన్ జీవితం మెదడుకు పెను ప్రమాదంగా మారుతుంది. ప్రతి ఒక్కరూ తమ జీవన శైలిని మార్చుకుని కాస్త ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి. లేదంటే తీవ్రమైన బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం (పెరాలసిస్), మూర్ఛవ్యాధి (ఫిట్స్), తలనొప్పి (మైగ్రేన్), మూతి వంకరపోవటం, వెన్నుపూస సమస్యలు (మెడనొప్పి, నడుమునొప్పి), తిమ్మిర్లు, అరికాళ్ల మంటలు, వణుకుడు, కంపవాతం, నరాల బలహీనత, నీరసం, తలతిరగటం, తూలటం, కాళ్లు లాగుట, కాళ్లు గుంజటం, స్పృహకోల్పోవటం, మానసిక, నిద్ర వంటి సమస్యలు వస్తుంటాయి.

పక్షవాతానికి నాణ్యమైన వైద్యం

పక్షవాతం వచ్చిన వ్యక్తికి ఆరు నుంచి ఎనిమిది గంటల్లోపు ఇంజక్షన్ ద్వారా వెంటనే నయం చేయటానికి అవకాశం ఉంది. మెదడులోని నరాల్లో రక్తం గడ్డ కట్టి ఉంటుంది. ఐవి థ్రాంబోలైసిస్ ద్వారా ఆ గడ్డను కరిగించటం లేదా పూర్తిస్థాయిలో మెకానికల్ థ్రోంబెక్టమీ (మెదడుకు వైర్ పాస్ చేసి) క్లాట్‌ను తీసేయొచ్చు. తద్వారా మెదడుకు రక్త ప్రసరణ జరుగుతుంది. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో మెదడులో ఉండే గడ్డను తొలగించడానికి ఆపరేషన్ కూడా చేయాల్సి వస్తుంది. తద్వారా ప్రాణాన్ని కాపాడొచ్చు. కానీ నేటికీ అవగాహన లేకపోవడం వల్ల చాలా మంది నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తున్నారు. పల్లెల్లో పసరు పోయించుకుంటుంటారు. అలా చేస్తే సమస్యలు ఇంకా పెరుగుతాయే తప్ప తగ్గవు. ప్రతి ఒక్కరి ప్రాణం విలువ ఖరీదైనదే. అందువల్ల మెదడు సమస్యలు నిర్లక్ష్యం చేయొద్దు.

మెదడుకు స్టంట్ సరికొత్త విధానం

సాధారణంగా గుండె సమస్యలకు మాత్రమే స్టంట్ వేస్తుంటారు. కానీ మెదడు సమస్యలను తగ్గించాలంటే దానికి స్టంట్ వేయాల్సివుంది. అప్పుడే ఆ తరహా వ్యాధులు తగ్గుతాయి. న్యూరాలజీ శస్త్ర చికిత్సలో ఐసియు, న్యూరో సర్జరీ ఐసియు, బెయిన్ స్ట్రోక్ యూనిట్, వెంటిలేటర్ ఫెసిలిటీస్, ఫీట్స్ ఇఇజి, నరాల సమస్యలకు నర్వ్ స్టడీ వంటివి కీలకమైనవి. బ్రెయిన్ స్టంట్లు వేయటం సరికొత్త పద్ధతి. ఈ చికిత్సల ద్వారా రోగులు చక్కగా తమ జీవితాన్ని కొనసాగించుకోవచ్చు. మెదడు సమస్యలను ప్రారంభంలోనే గుర్తిస్తే తగ్గించటం కూడా సులభమే అవుతుంది. ముదిరిన తర్వాత తగ్గాలంటే కొంత సమయం పడుతుంది.

జీవనశైలే అనారోగ్యాలకు కారణం

40 ఏళ్ల కిందట ఉండే శారీరక శ్రమ, నాణ్యమైన ఆహారం, సరైన సమయానికి నిద్ర, అధిక ఒత్తిళ్లు లేని జీవితాన్ని గడిపిన పూర్వీకులు 80 ఏళ్ల పైన ఆరోగ్యంగా జీవించారు. ప్రస్తుతం జంక్ ఫుడ్ తీసుకోవడం, మద్యపానం, ధూమపానం అధికమవ్వడం ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. వీటిని అధిగమించి కల్తీ లేని ఆహారం తీసుకోవటం వల్ల ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. ఎక్కువ సేపు కూర్చోకుండా తగిన శారీరక శ్రమ ద్వారా ఆరోగ్యాన్ని పొందొచ్చు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- పాన్, జర్దా, గుట్కా, మద్యపానం, ధూమపాన్ని ఆపేయాలి
- కొవ్వు ఎక్కువగా ఉండే పదార్థాలను అతిగా తీసుకోవద్దు
- రక్తపోటు, షుగర్‌ను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలి. ఎక్కువగా ఉంటే నియంత్రణా పద్ధతులు పాటించాలి.
- కుటుంబంలో ఎవరికైనా పక్షవాతం ఉంటే ముందుగా చెక్ చేయించుకోవాలి
- మెదడు సమస్యలు ఉన్నట్లుగా తెలిసినా, చేతులు, కళ్లు తిమ్మిర్లు, మాటలు తడబడటం, నడవడంలో తేడాలు ఉండే వైద్యుడిని సంప్రదించాలి
- ఎక్కువ సేపు ఎక్కడా కూర్చోవద్దు. శారీరక శ్రమ చేయటానికి ప్రయత్నించాలి
- మెదడుకి వచ్చే సమస్యలు ఎప్పుడైనా వచ్చే అవకాశం ఉంది. కాబట్టి నిరంతరం జాగ్రత్తగా ఉండాలి.



-డాక్టర్ బి.జి.రోహిత్
ప్రముఖ న్యూరాలజిస్ట్, ఆర్ఆర్ ఆసుపత్రి, కర్నూలు,
సెల్ : 8309166593



కొబ్బరినీటిలో పోషకాలెక్కువ...


వేసవికాలంలో ఎండల నుంచి ఉపశమనం కోసం కొబ్బరినీళ్లు ఎంతగానో దోహదపడతాయి. ఈ నీళ్లు తాగితే శరీరానికి ఎంతో చలువ చేస్తుంది. కొబ్బరి నీళ్లలో యాంటీ బ్యాక్టీరియా, యాంటీ షుగర్ లక్షణాలు ఉన్నాయి. ఇవి చర్మం ఇన్ఫెక్షన్ కాకుండా కాపాడతాయి. క్యాన్సర్ కాకుండా కాపాడటమే కాకుండా, దప్పిక తీరడానికి బాగా సహాయపడతాయి. వీటిలో ఎక్కువ పోషకాలు ఉంటాయి. శీతలపానీయాల జోలికి వెళ్లకుండా కొబ్బరినీరు తాగటం వల్ల మంచిగా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అందుకే కొబ్బరినీళ్లు తాగాలని పెద్దలు సూచిస్తుంటారు. తలనొప్పి వంటి సమస్యలు రాకుండా ఉండాలంటే ఈ నీళ్లు తాగటం చాలామంచిది. కొబ్బరి నీటిలో తేనె కలుపుకుని తాగటం వల్ల అనేక వ్యాధులకు దూరంగా ఉండొచ్చు. రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడతాయి. తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కొబ్బరి నీటిలో విటమిన్-సి ఉంటుంది. ఈ రెంటినీ కలిపి తాగటం వల్ల రోగ నిరోధకశక్తి పెరగటమే కాకుండా జీర్ణ వ్యవస్థ కూడా సక్రమంగా జరుగుతుంది. మలబద్ధకాన్ని కూడా నివారిస్తుంది. కొబ్బరినీళ్లు, తేనె పానీయం తాగటం వల్ల ప్రేగుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. గ్యాస్ సమస్యలు, అల్సర్, కడుపులో మంట వాటిని తగ్గిస్తుంది. కిడ్నీలో రాళ్లు కరగటానికి ఈ పానీయం దోహదపడుతుంది. బ్లడ్ షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి.



నీటిఎద్దడి నివారణకు 'చిరు' సలహా

బెంగుళూరులో తీవ్ర నీటి ఎద్దడిపై తెలుగు హీరో చిరంజీవి చేసిన ట్వీట్ తాజాగా వైరల్‌గా మారింది. నీటి సంక్షోభం నుంచి బయట పడేందుకు ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. బెంగళూరులోని తన ఫామ్‌హౌస్‌లో అవలంబించిన పద్ధతులను ఆయన వివరించారు. ఇంకుడుగుంతల ఫొటోలను పంచుకున్నారు. కన్నడ భాషలో తన ట్వీట్‌ను రాశారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇది వైరల్‌గా మారింది.

'గేమ్ ఛేంజర్' 'జాబిలమ్మ..' వచ్చేసింది



రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న భారీ చిత్రం 'గేమ్ ఛేంజర్' చిత్రం నుండి తాజాగా పాట విడుదలైంది. శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై జీ స్టూడియోస్ అసోసియేషన్‌లో ఈ సినిమాను దిల్ రాజు, శిరీష్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. 150 పైన థియేటర్స్‌లో ఈ పాటను ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఎస్.ఎస్.తమన్ సంగీత సారథ్యంలో విడుదలైన ఈ పాటకు అనంత శ్రీరామ్ సాహిత్యం అందించారు. దలేర్ మెహందీ, సునిధీ చౌహాన్ ఆలపించారు.



లండన్‌లో ఇల్లు కొన్న ప్రభాస్

హీరో ప్రభాస్ లండన్‌లో ఓ విలాసవంతమైన ఇంటిని కొనుగోలు చేసినట్లుగా సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ఆయన 'కల్కి 2898 ఏడీ' సినిమా షూటింగ్‌లో ఉన్నారు. సినిమా షూట్స్, వెకేషన్స్ కోసం లండన్ వెళ్లినప్పుడల్లా అదే ఇంట్లో ఉండేవారని, రూ.కోటి వరకూ అద్దె అద్దె చెల్లించేవారని సమాచారం. ఆ ఇల్లు బాగా నచ్చటంతో భారీ మొత్తం చెల్లించి సొంతం చేసుకున్నట్లుగా ప్రచారం జరుగుతోంది.

సర్దుకుపోవడం తెలుసు



పరశురామ్ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ హీరోగా తెరకెక్కుతోన్న 'ఫ్యామిలీ స్టార్' చిత్రం ఏప్రిల్ 5న థియేటర్లలో విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడడంతో ఇప్పటికే ప్రమోషన్ పనులు కూడా చిత్రబృందం మొదలుపెట్టింది. ఈ ప్రమోషన్‌లలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న విజయ్ దేవరకొండ తన జీవితం గురించి పలు ఆసక్తికరమైన విషయాలను ముచ్చటించారు. 'నా చిన్నతనం నుంచే జీవితంలో సర్దుకుపోవడం నేర్చుకున్నాను. స్కూల్‌కి వెళ్తున్న రోజుల్లో మా నాన్నను సైకిల్ కొనివ్వమని అడిగాను. ఆయన బర్త్‌డేకి కొంటాను... సెలవుల్లో కొంటాను అని సాగదీసి చాలా రోజులకు ఎప్పుడో కొనిచ్చారు. ఆ తర్వాత వీడియో గేమ్, కంప్యూటర్, టీవీ ఇలా చాలా విషయాల్లో అడ్జస్ట్ అయ్యాను. చిన్న వయసులో మాత్రమే కాదు ఇప్పటికి కూడా అనేక విషయాలలో సర్దుకుపోతు జీవితాన్ని సాగిస్తున్నాను' అని విజయ్ తెలిపాడు.



సిద్ధార్థ్, అదితి రావుల పెళ్లి

నటి అదితిరావు హైదరీని నటుడు సిద్దార్థ్ పెళ్లి చేసుకున్నట్లుగా సమాచారం. వనపర్తి జిల్లాలోని శ్రీ రంగాపూర్ రంగనాథ స్వామి దేవాలయంలో బుధవారం ఉదయం వీరి పెళ్లి జరిగినట్లుగా సమాచారం. ఇరు కుటుంబాల పెద్దలు, బంధువులు మాత్రమే ఈ వేడుకల్లో పాల్గొన్నట్లుగా సమాచారం. అజయ్ భూపతి తెరకెక్కించిన 'మహాసముద్రం' సినిమాలో వీరిద్దరూ కలిసి పనిచేశారు. ఈ సినిమా షూట్‌లోనే వీరి మధ్య స్నేహం కుదిరింది. ఆ సినిమా తర్వాత వీరిద్దరూ కలిసి పలు పంక్షన్లకు కలిసి వెళ్లటం, పార్టీలకు హాజరుకావటంపై సామాజిక మాధ్యమాల్లో కథనాలు వచ్చాయి. తాజాగా పెళ్లిపై వార్తలు రావటంతో సిద్దార్థ్ అభిమానులు శుభాకాంక్షలు చెబుతూ పోస్టులు పెడుతున్నారు. వనపర్తి సంస్థానాధీశుల వారసుల్లో అదితిరావు ఒకరు. కాగా, వీరిద్దరికీ ఇది రెండో వివాహమే. గతంలో సిద్దార్థ్‌కు మేఘనతో పెళ్లి జరిగింది. 2007లో వీరిద్దరూ విడిపోయారు. గతంలో సత్యదీప్ మిశ్రాతో అదితిరావుకు వివాహం కాగా, 2012లో విడాకులు తీసుకున్నారు.

శ్రీకాంత్ ఓదెలతో మరోసారి నాని..



నానితో 'దసరా' వంటి చిత్రాన్ని తెరకెక్కించిన శ్రీకాంత్ ఓదెల మరోసారి నానితో సినిమా చేయనున్నట్లు స్పష్టమైంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో నాని ఈ విషయాన్ని స్వయంగా తెలిపారు. దసరా-2 కి సీక్వెల్ కాదని, ఇది వేరే లెవెల్లో ఉంటుంది అని అన్నారు. ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ కూడా త్వరలో స్టార్ట్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఉప్పల్‌లో పరుగుల సునామీ

•విజృంభించిన అభిషేక్, హెడ్, క్లాసెన్ • ఐపిఎల్ చరిత్రలో అత్యధిక స్కోర్ నమోదు • ముంబయిపై 31పరుగుల తేడాతో గెలుపు

సన్‌రైజర్స్ అంటే ఫ్లవర్ కాదు, ఫైర్. గత సీజన్లో పేలవ ప్రదర్శనతో నిరాశపరిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఐపిఎల్ 2024లో విధ్వంసం సృష్టిస్తోంది. ఈడెన్‌గార్డెన్స్‌లో భారీ ఛేదనలో మెప్పించిన కమిన్స్‌సేన.. సొంతగడ్డ ఉప్పల్‌లో ముంబయి ఇండియన్స్‌ను ఊచకోత కోసింది. ట్రావిశ్ హెడ్ (62), అభిషేక్ శర్మ (63), హెన్రిక్ క్లాసెన్ (80), ఎడెన్ మార్‌క్రామ్ (42) దంచికొట్టడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపిఎల్ చరిత్రలోనే అత్యధిక స్కోరు నమోదు చేసింది. ముంబయి ఇండియన్స్ బౌలర్లను చీల్చిచెండాడిన సన్‌రైజర్స్ బ్యాటర్లు 20 ఓవర్లలో 3 వికెట్లకు 277 పరుగుల ఐపీఎల్ ఆల్‌టైమ్ రికార్డు సాధించారు.



హెన్రిచ్ క్లాసెన్ (80నాటౌట్)

హైదరాబాద్ : ఉప్పల్‌లో సన్‌రైజర్స్ ఫైరింగ్ మోత మోగించింది. బ్యాటింగ్ లైనప్‌లో ముగ్గురు బ్యాటర్లు విధ్వంసక ఇన్నింగ్స్‌లతో కదం తొక్కటంతో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలోనే అత్యధిక స్కోరు సన్‌రైజర్స్ హైదరాబాద్ నమోదు చేసింది. హెన్రిచ్ క్లాసెన్ (80 నాటౌట్, 34 బంతుల్లో 4 ఫోర్లు, 7 సిక్స్‌లు), అభిషేక్ శర్మ (63, 23 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్స్‌లు), ట్రావిశ్ హెడ్ (62, 24 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లు) ధనాధన్ అర్థ సెంచరీలు నమోదు చేశారు. ఎడెన్ మార్‌క్రామ్ (42 నాటౌట్, 28 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) సమయోచిత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. టాప్ ఆర్డర్ బ్యాటర్లు సమిష్టిగా ముంబయి ఇండియన్స్ బౌలర్లపై విరుచుకుపడటంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 3 వికెట్లకు 277 పరుగుల రికార్డు స్కోరు సాధించింది. ముంబయి ఇండియన్స్ బౌలర్లలో హార్దిక్ పాండ్య, శామ్స్ ములాని, గెరాల్డ్ కోయేట్జీలు తలా ఓ వికెట్ పడగొట్టారు. ఈ తరువాత లక్ష్యఛేదనలో ముంబయి ఇండియన్స్ 20 ఓవర్లు ముగిసే సరికి ఐదు వికెట్ల నష్టానికి 246 పరుగులు మాత్రమే చేయగలిగింది.రికార్డు ఛేదనలో ముంబయి ఇండియన్స్ పోరాడినా.. కొండంత లక్ష్యానికి దూరంగానే ఉండిపోయారు. లోకల్ బాయ్ తిలక్ వర్మ (64, 34 బంతుల్లో 2 ఫోర్లు, 6 సిక్స్‌లు), టిమ్ డేవిడ్ (42 నాటౌట్, 22 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లు), రోహిత్ శర్మ (26), ఇషాన్ కిషన్ (34), నమన్ దిర్ (30) రాణించారు. దీంతో హైదరాబాద్ 31 పరుగులతో ఘనవిజయం సాధించింది.

టాస్ ఓడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలుత బ్యాటింగ్‌కు వచ్చింది. కోల్‌కత నైట్‌రైడర్స్‌తో మ్యాచ్ సమీక్ష చేసుకున్న సన్‌రైజర్స్ బ్యాటింగ్ లైనప్‌ను బలోపేతం చేసేందుకు తుది జట్టులోకి ట్రావిశ్ హెడ్‌ను తీసుకుంది. ఈ నిర్ణయమే సన్‌రైజర్స్ ఇన్నింగ్స్ గతిని మార్చేసింది. మయాంక్ అగర్వాల్ (11, 13 బంతుల్లో 1 ఫోర్) తోడుగా ఇన్నింగ్స్ ఆరంభించిన ట్రావిశ్ హెడ్ (63) విరుచుకుపడ్డాడు. నెమ్మదిగా ఆడుతున్న మయాంక్ నిష్క్రమణతో సన్‌రైజర్స్ కలిసొచ్చింది. అగ్నికి వాయువు తోడైనట్టు ట్రావిశ్ హెడ్‌కు అభిషేక్ శర్మ (63) జతకలిశాడు. దీంతో సన్‌రైజర్స్ ఇన్నింగ్స్ రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. 9 ఫోర్లు, 2 సిక్సర్లతో ట్రావిశ్ హెడ్ 18 బంతుల్లో అర్థ సెంచరీ సాధించాడు. సన్‌రైజర్స్ తరఫున వేగవంతమైన అర్థ శతకం రికార్డు సాధించాడు. కానీ ఆ రికార్డును అభిషేక్ శర్మ స్వల్ప వ్యవధిలో చెరిపేశాడు. రెండు ఫోర్లు, ఆరు సిక్సర్లు కొట్టిన అభిషేక్ శర్మ.. 16 బంతుల్లో అర్థ సెంచరీ బాదాడు. హెడ్ జోరుతో 4.4 ఓవర్లలో 50 పరుగులు చేసిన హైదరాబాద్.. అభిషేక్ దెబ్బకు 6.6 ఓవర్లలోనే వంద పరుగుల మార్క్ చేరుకుంది. ట్రావిశ్ హెడ్, అభిషేక్ శర్మ ఊచకోతకు 10.2 ఓవర్లలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ 150 పరుగుల మార్క్ చేరుకుని భారీ స్కోరుకు గట్టి పునాది వేసుకుంది. అర్థ సెంచరీల అనంతరం హెడ్, అభిషేక్ అవుటైనా.. అప్పటికే హెన్రిచ్ క్లాసెన్ దండయాత్రకు వేదిక తయారైంది. వచ్చీ రాగానే విరుచుకుపడిన హెన్రిచ్ క్లాసెన్ ఈడెన్ గార్డెన్ జోరు కొనసాగించాడు. 1 ఫోర్, ఐదు సిక్సర్లతో 23 బంతుల్లో అర్థ సెంచరీ సాధించాడు. ఎడెన్ మార్‌క్రామ్ (42) క్లాసెన్‌కు చక్కగా సహకరించాడు. 20 ఓవర్లలో 3 వికెట్లకు సన్‌రైజర్స్ హైదరాబాద్ 277 పరుగుల రికార్డు స్కోరు సాధించింది.

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్ హైలైట్స్‌ను తలపించింది. ట్రావిశ్ హెడ్, అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్ త్రయం ముంబయి ఇండియన్స్ బౌలర్లపై విరుచుకుపడింది. డెత్ ఓవర్లలో క్లాసెన్‌ను నిలువరించేందుకు తొలుత ముంబయి ఇండియన్స్ జస్‌ప్రీత్ బుమ్రాను బౌలింగ్‌కు దూరంగా ఉంచింది. కానీ ఆరంభంలోనే హెడ్, అభిషేక్ దూకుడుతో బుమ్రా అనుకున్న దానికంటే ముందుగానే బంతి అందుకోవాల్సి వచ్చింది. అయినా, సన్‌రైజర్స్ దూకుడులో ఎటువంటి మార్పు లేదు. ముంబయి ఇండియన్స్ బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా ఒక్కడే ఓవర్‌కు 9 పరుగులు ఇవ్వగా.. మిగతా అందరూ 10కిపైగా పరుగులు ఇచ్చుకున్నారు. రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ నెలకొల్పిన 263/5 పరుగుల అత్యధిక స్కోరు రికార్డును బలమైన బౌలింగ్ దళం కలిగిన ముంబయి ఇండియన్స్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ బద్దలుకొట్టింది.

స్కోరు వివరాలు :

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్ : మయాంక్ అగర్వాల్ (సి) డెవిడ్ (బి) హార్దిక్ పాండ్య 11, ట్రావిశ్ హెడ్ (సి) నమన్ దిర్ (బి) కోయేట్జి 62, అభిషేక్ శర్మ (సి) నమన్ దిర్ (బి) పియూశ్ చావ్లా 63, ఎడెన్ మార్‌క్రామ్ నాటౌట్ 42, హెన్రిచ్ క్లాసెన్ నాటౌట్ 80, ఎక్స్‌ట్రాలు : 19, మొత్తం : (20 ఓవర్లలో 3 వికెట్లకు) 277. **వికెట్ల పతనం :** 1-45, 2-113, 3-161. **బౌలింగ్ :** క్వెనా మాపాకా 4-0-66-0, హార్దిక్ పాండ్య 4-0-46-1, జస్‌ప్రీత్ బుమ్రా 4-0-36-0, గెరాల్డ్ కోయేట్జి 4-0-57-1, పియూశ్ చావ్లా 2-0-34-1, శామ్స్ ములాని 2-0-33-0.

ముంబయి ఇండియన్స్ ఇన్నింగ్స్: రోహిత్ (సి)అభిషేక్ (బి)కమిన్స్ 26, ఇషాన్ కిషన్ (సి)మార్‌క్రమ్ (బి)షాబాజ్ 34, నమన్ ధీర్ (సి)కమిన్స్ (బి)ఉనాద్కట్ 30, తిలక్ వర్మ (సి)మయాంక్ (బి)కమిన్స్ 64, హార్దిక్ (సి)క్లాసెన్ (బి)ఉనాద్కట్ 24, టిమ్ డేవిడ్ (నాటౌట్) 42, షెఫర్డ్ (నాటౌట్) 15, అదనం 11. (20ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 246పరుగులు. **వికెట్ల పతనం:** 1/56, 2/66, 3/150, 4/182, 5/224 **బౌలింగ్:** భువనేశ్వర్ 4-0-53-0, ఉనాద్కట్ 4-0-47-2, షాబాజ్ 3-0-3-1, కమిన్స్ 4-0-35-2, ఉమ్రన్ మాలిక్ 1-0-15-0, మార్కండే 4-0-52-0

సింధు శుభారంభం

స్పెయిన్ మాస్టర్స్ బ్యాడ్మింటన్

మాడ్రిడ్ (స్పెయిన్) : భారత అగ్రశ్రేణి షట్లర్ పి.వి సింధు మాడ్రిడ్ స్పెయిన్ మాస్టర్స్ టోర్నీలో శుభారంభం చేసింది. 2024 పారిస్ ఒలింపిక్స్ ముంగిట ఓ టైటిల్ విజయంపై కన్నేసిన సింధు.. స్పెయిన్ మాస్టర్స్ మహిళల సింగిల్స్‌లో ప్రీ క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకుంది. బుధవారం జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో సింధు వరుస గేముల్లో గెలుపొందింది. రెండో సీడ్ సింధు 21-16, 21-12తో కెనడా షట్లర్ వెన్ యు జాంగ్‌ను చిత్తు చేసింది. 30 నిమిషాల్లోనే ముగిసిన మ్యాచ్‌లో సింధు ఆధిపత్యం చూపించింది. తొలి గేమ్‌లో విరామ సమయానికి 10-11తో వెనుకంజ వేసిన సింధు.. విరామం తర్వాత వరుస పాయింట్లతో 14-11తో ఆధిక్యం సాధించింది. 14-14తో జాంగ్ స్కోరు సమం చేసినా.. ఆ తర్వాత జోరుందుకున్న సింధు ప్రత్యర్థికి ఎటువంటి అవకాశం లేకుండా 21-16తో తొలి గేమ్‌ను గెల్చుకుంది. రెండో గేమ్‌ను సింధు ఏకపక్షంగా నెగ్గింది. 5-5 తర్వాత జాంగ్ నుంచి ప్రతిఘటనే లేదు. 11-8తో విరామ సమయానికి ముందంజలో నిలిచిన సింధు.. 21-12తో రెండో గేమ్‌ను, ప్రీ క్వార్టర్‌ఫైనల్ బెర్త్‌ను సొంతం చేసుకుంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68